


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




7

పునాదిపాడులో బాలికల జూనియర్ కళాశాల భవనాన్ని ప్రారంభించిన మంత్రి లోకేష్

## ఎల్‌నినోపై రైతుల్లో అవగాహన

**- ప్రజల ఆలోచనలకు అనుగుణంగా ఉద్యోగుల పనితీరు మారాలి**

**- ఆర్టీజీఎస్ సమీక్షలో సీఎం చంద్రబాబు**



ఎల్‌నినో ప్రభావంపై రైతుల్లో అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. రాష్ట్ర సచివాలయంలో సోమవారం ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి వివిధ శాఖల పనితీరుపై సీఎం చర్చించారు. ఈ ఏడాది అంతటా ఎల్ నినో ప్రభావం చాలా ఎక్కువగా ఉంటుందని అంచనాలు వస్తున్న నేపథ్యంలో ఇప్పటికే తీసుకున్న చర్యలతోపాటు... రైతుల్లో మరింత అవగాహన కల్పించాలని సీఎం ఆదేశించారు.

3

## శివాని మృతి నన్ను తీవ్ర విషాదంలోకి నెట్టేసింది

**గిరిజన బాలిక బలవన్మరణంపట్ల చలించిపోయిన సీఎం చంద్రబాబు**

పోలవరం జిల్లా ఈర్లపల్లికి చెందిన పదో తరగతి విద్యార్థిని ముర్రం శివాని ఆత్మహత్య చేసుకోవడంపై ఏపీ సీఎం చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. మెగా పీటీఎంలో ఎంతో ఉత్సాహంగా మాట్లాడిన విద్యార్థిని మృతి తనను కలచివేస్తోందన్నారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు.

2



## పొగాకు రైతుకు ధరల భరోసా

- కేంద్ర రాష్ట్రాలు ఉమ్మడిగా కీలక నిర్ణయం
- రూ.188 కోట్లతో రైతుకు రక్షణ కవచం
- ఫలించిన చంద్రబాబు నిరంతర సంప్రదింపులు
- 94 మిలియన్ కిలోల పొగాకు కొనుగోలుకు మద్దతు
- టెలికాన్ఫరెన్స్‌లో చర్చించిన సీఎం చంద్రబాబు

2



# ఆరంభం అదిరిపోవాలి!

**- వైభవంగా భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవం -**

- ప్రధాని మోదీకి థింసా, కూచిపూడి నృత్యాలతో ఘనస్వాగతం
- ఉత్తరాంధ్రకు గర్వకారణంగా అల్లూరి అంతర్జాతీయ విమానాశ్రయం
- ఏఎస్ఆర్ ఎయిర్ పోర్టుపై ప్రతీ ఇంటికీ చేరేలా విస్తృత ప్రచారం
- ప్రారంభోత్సవ ఏర్పాట్లపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

2

*ప్రధాని మోదీ చేతుల మీదుగా జరిగే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ ప్రారంభోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆగస్ట్ 1న ప్రారంభమవుతున్న అల్లూరి సీతారామరాజు ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు ఉత్తరాంధ్ర ప్రగతిలో కీలక మైలురాయి అవుతుందని ముఖ్యమంత్రి అన్నారు.*

# డీఎస్సీపై బహిరంగ చర్చకు సిద్ధం

- వైసీపీ హయాంలో లిక్కర్, భూకుంభకోణాలపైనా చర్చిద్దాం
- మాజీ సీఎం జగన్‌కు సవాల్ విసిరిన మంత్రి లోకేష్
- అభివృద్ధి -సంక్షేమం మా సిద్ధాంతం
- విధ్వంసం.. బూతులు.. గొడ్డలిపార్టీ విధానం
- స్థానిక ఎన్నికల్లో నూరుశాతం విజయమే లక్ష్యంగా కేడర్ పనిచేయాలి
- కూటమి విజయాలను ఇంటింటికీ తెలియజేయండి
- పెనమలూరు కార్యకర్తల సమావేశంలో నారా లోకేష్ పిలుపు

డీఎస్సీపై గొడ్డలి పార్టీ అధినేత చేస్తున్న ఆరోపణలపై చర్చకు తాను సిద్ధమని తెలుగుదేశం పార్టీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ జగన్‌కు సవాల్ విసిరారు. కంకిపాడు ఆయాన్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన పెనమలూరు అసెంబ్లీ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో నారా లోకేష్ మాట్లాడుతూ... డీఎస్సీపై ఆరోపణలతోపాటు వైసీపీ హయాంలో లిక్కర్ భూకుంభకోణాలపై కూడా చర్చకు తాను సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. 2 లక్షల టీచర్ పోస్టులు భర్తీచేసిన చరిత్ర టీడీపీదని, ఐదేళ్ల వైసీపీ హయాంలో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేని నీచ చరిత్ర జగన్‌దని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.



4



## హంద్రీనీవాతో కుప్పానికి జలకళ

- కుప్పంలో పర్యాటకరంగ అభివృద్ధిపై సీఎం చంద్రబాబు ప్రత్యేకదృష్టి
- స్థానికంగా పరిశ్రమల రాకతో వేలాదిమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు
- మహిళలు ధైర్యంగా ముందడుగు వేసి.. ఆర్థిక శక్తిగా ఎదగాలి
- కుప్పం నియోజకవర్గంలో నారా భువనేశ్వరి పర్యటన ప్రారంభం

9

## సంస్కరణలు పూర్తయ్యాయి.. ఫలితాలపై దృష్టిపెట్టాలి

- విద్యార్థులకు మార్కులు రాకపోతే సీఎం నా మార్కులు తగ్గిస్తారు
- పునాదిపాడు జెడ్పీహెచ్ఎస్‌ను లోకేష్ ఆకస్మికంగా తనిఖీ
- పాఠశాలలో వసతులు, విద్యా ప్రమాణాలపై ఆరా

*విద్యారంగంలో సంస్కరణలు పూర్తయ్యాయని, ఫలితాలపై దృష్టిపెట్టాలని అధికారులను విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ దిశానిర్దేశం చేశారు. కృష్ణా జిల్లా కంకిపాడు మండలం పునాదిపాడులోని జెడ్పీ ఉన్నత పాఠశాలను మంత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో వసతులు, విద్యా ప్రమాణాలపై ఆరా తీశారు.*

6





**మంత్రి లోకేష్‌ను కలిసిన 'మిషన్ శక్తిశాట్'కు ఎంపికైన విద్యార్థిని**

రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారని అభినందించిన మంత్రి


అన్ని విధాలా మద్దతుగా నిలుస్తామని భరోసా

3

# వైభవంగా భోగాపురం

# విమానాశ్రయం ప్రారంభోత్సవం

- ప్రధాని మోదీకి థింసా, కూచిపూడి నృత్యాలతో ఘనస్వాగతం
- ఉత్తరాంధ్రకు గర్వకారణంగా అల్లూరి అంతర్జాతీయ విమానాశ్రయం
- ఏఎస్ఆర్ ఎయిర్ పోర్టుపై ప్రతీ ఇంటికీ చేరేలా విస్తృత ప్రచారం
- ప్రారంభోత్సవ ఏర్పాట్లపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): ప్రధాని మోదీ చేతుల మీదుగా జరిగే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ ప్రారంభోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆగస్ట్ 1న ప్రారంభమవుతున్న అల్లూరి సీతారామరాజు ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు ఉత్తరాంధ్ర ప్రగతిలో కీలక మైలురాయి అవుతుందని ముఖ్యమంత్రి అన్నారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో నిర్మించిన ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ ప్రారంభంతో రాష్ట్ర విమానయానరంగంలో నూతన శకం ప్రారంభమవుతుందని సీఎం స్పష్టం చేశారు. ఆధునిక వసతులతో రూపుదిద్దుకున్న విమానాశ్రయం ఈ ప్రాంతంలో ప్రయాణ సౌకర్యాలతోపాటు ఉపాధి, పర్యాటకం, వాణిజ్య కార్యకలాపాలకు ఊతమిస్తుందని స్పష్టం చేశారు. ఉత్తరాంధ్రతోపాటు తెలుగు జాతికి గర్వకారణంగా మారనున్న విమానాశ్రయం ప్రారంభించేందుకు వస్తున్న ప్రధాని నరేంద్ర మోదీకి ఘన స్వాగతం పలికేలా ఏర్పాట్లు చేయాలని సీఎం సూచించారు. ప్రధాని మోదీకి గిరిజన సంప్రదాయ నృత్యం థింసా, కూచిపూడి నృత్యంతో స్వాగతం పలకాలని అధికారులకు సీఎం సూచించారు. గిన్నిస్ రికార్డు సృష్టించేలా ఎక్కువ మందితో థింసా నృత్య ప్రదర్శన ఉండాలని స్పష్టం చేశారు. అలాగే అరకు కాఫీ సహా స్థానిక పర్యాటకానికి బ్రాండింగ్ జరుగుతుందన్నారు.

**ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టుకు విస్తృత ప్రచారం**

ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు థీమ్‌తో విమానాశ్రయం గురించి ప్రతీ ఇంటా చర్చ జరిగేలా విస్తృత ప్రచారం జరగాలని.. మహిళలు, యువత, పాఠశాల విద్యార్థులు ఇలా వివిధ వర్గాలకు చేరువయ్యేలా వేర్వేరు కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అవుట్ రీజ్ కార్యక్రమాలు, క్విజ్, ఉపన్యాస పోటీలు, ఫ్లాష్ మాబ్‌లు, డ్రోన్ షోలను నిర్వహించాలన్నారు. స్థానిక పారిశ్రామికవేత్తలతోనూ రౌండ్ టేబుల్ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు థీమ్‌తో 3-5కే రన్‌లాంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పోటీల్లో విజయం సాధించిన వారిని కూడా విమానాశ్రయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వీక్షించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం జరిగేలా చూడాలని సూచించారు. మరోవైపు విమానాశ్రయం టెర్మినల్ భవనం ప్రారంభించిన అనంతరం ఇంధన, ఉపరితల రవాణా మంత్రిత్వశాఖలకు చెందిన రూ.18 వేల కోట్ల విలువైన వివిధ ప్రాజెక్టులకు కూడా ప్రధాని మోదీ శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేస్తారని అధికారులు వివరించారు.

**2.30 గంటలపాటు భోగాపురంలో ప్రధాని పర్యటన**

ఆగస్టు 1 ఉదయం 10.45 గంటలకు ప్రత్యేక విమానంలో ఢిల్లీనుంచి అల్లూరి సీతారామరాజు ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టుకు ప్రధాని మోదీ చేరుకుంటారు. విమానాశ్రయంలో ఆయనకు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబులు స్వాగతం పలకనున్నారు. 10.58 గంటలకు విమానాశ్రయ టెర్మినల్ భవనాన్ని ప్రధాని ప్రారంభించనున్నారు. అనంతరం సీఎం, గవర్నర్ తదితరులతో కలిసి ప్రధాని మోదీ టెర్మినల్ భవనాన్ని పరిశీలించనున్నారు. అక్కడినుంచి బహిరంగ సభా వేదికకు ఓపెన్ టాప్ వాహనంలో ప్రయాణించనున్న ప్రధాని మోదీకి 13,500 మందికిపైగా గిరిజన మహిళలు, విద్యార్థులు సంప్రదాయ గిరిజన థింసా నృత్యంతో ఘన స్వాగతం పలకనున్నారు. 11.30 నుంచి 12.55గం॥ వరకూ బహిరంగ సభలో పాల్గొని, అనంతరం ప్రధాని 1.10 గం॥ ఢిల్లీకి తిరిగి వెళ్లనున్నారు.

## శివాని మృతి నన్ను తీవ్ర విషాదంలోకి నెట్టేసింది

**గిరిజన బాలిక బలవన్మరణంపట్ల చలించిపోయిన సీఎం చంద్రబాబు**





అమరావతి (చైతన్య రథం): పోలవరం జిల్లా ఈర్లపల్లికి చెందిన పదో తరగతి విద్యార్థిని ముర్రం శివాని ఆత్మహత్య చేసుకోవడంపై ఏపీ సీఎం చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. మెగా పీటీఎంలో ఎంతో ఉత్సాహంగా మాట్లాడిన విద్యార్థిని మృతి తనను కలచివేస్తోందన్నారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు. "పదో తరగతి విద్యార్థిని ముర్రం శివాని తనువు చాలించడం నన్ను తీవ్ర విషాదంలోకి నెట్టేసింది. రంపచోడవరంలో నిర్వహించిన మెగా పీటీఎంలో వేదికపై ఎంతో ఉత్సాహంగా మాట్లాడిన విద్యార్థిని బలవన్మరణం ఆవేదన కలిగించింది. ఆరోజు తన చదువు, ఉన్నత లక్ష్యాల గురించి శివాని నాతో చెప్పిన మాటలు గుర్తుకొస్తున్నాయి. ఎంతో భవిష్యత్ ఉన్న గిరిజన బిడ్డ ఇలా తనువు చాలించడం బాధాకరం. కారణాలు ఏవైనా తన కలలు నిజం కాకుండానే ఆ విద్యార్థిని దూరమవడం కలచివేస్తోంది. శివాని మృతిపై పూర్తి దర్యాప్తు జరపాలని అధికారులను ఆదేశించాను. సమస్యలు, కష్టాలు వచ్చినా విద్యార్థులు, యువత ధైర్యంగా నిలబడాలి. ఎవరూ ఒత్తిడి, నిరాశ, నిస్పృహలకు లోను కావొద్దు. ఎంతటి సమస్యకైనా పరిష్కారం ఉంటుంది. మీ బాధ, ఆవేదనను కుటుంబ సభ్యులు, స్నేహితులు. ఆత్మీయులతో పంచుకోండి. ఒత్తిడిని అధిగమించి మీ కలలను నిజం చేసుకునేలా ముందుకు సాగండి. ప్రభుత్వం అన్ని విధాలుగా మీకు అండగా ఉంటుంది" అని చంద్రబాబు పేర్కొన్నారు.


**ఆమె మాటలు పదేపదే గుర్తొస్తున్నాయి: మంత్రి లోకేశ్**

రంపచోడవరం మెగా పీటీఎంలో ఎంతో ఆత్మవిశ్వాసంతో మాట్లాడిన శివాని మృతి తీవ్ర విషాదాన్ని నింపిందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. "విషయం తెలిసినప్పటి నుంచి శివాని మాటలు పదేపదే గుర్తొస్తున్నాయి. సోదరి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నా. ఎంత కష్టమైనా పోరాడుదాం.. ఎంతటి సమస్యనైనా ఎదుర్కొందాం.. మీకు నేనున్నాను.. ఈ ప్రభుత్వం ఉంది" అని లోకేశ్ పేర్కొన్నారు.

## పొగాకు రైతుకు ధరల భరోసా

- కేంద్ర రాష్ట్రాలు ఉమ్మడిగా కీలక నిర్ణయం
- రూ.188 కోట్లతో రైతుకు రక్షణ కవచం
- ఫలించిన చంద్రబాబు నిరంతర సంప్రదింపులు
- 94 మిలియన్ కిలోల పొగాకు కొనుగోలుకు మద్దతు
- టెలికాన్ఫరెన్స్‌లో చర్చించిన సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): పొగాకు రైతులను ఆదుకునేలా కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. పొగాకు కొనుగోలుకు మద్దతిచ్చేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగీకారం తెలిపాయి. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. టెలికాన్ఫరెన్సులో మంత్రి అచ్చెన్నాయుడు, వ్యవసాయ, మార్కెటింగ్, టొబాకో బోర్డు అధికారులు పాల్గొన్నారు. పొగాకు ధర స్థిరీకరణ, పొగాకు రైతులను ఆదుకునే అంశంపై సీఎం చంద్రబాబు లోతుగా చర్చించారు. పొగాకు రైతులను ఆదుకునేలా కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల తీసుకున్న కీలక నిర్ణయాన్ని వివరిస్తూ.. ఉమ్మడిగా రూ.188 కోట్లు భరించేందుకు నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. ధరల లోటు భర్తీ కింద పొగాకు రైతులకు కిలో పొగాకు రూ.20 ఇవ్వాలని నిర్ణయించినట్టు వెల్లడించారు. 94 మిలియన్ కేజీల పొగాకు కొనుగోళ్లకు మద్దతిచ్చేలా చర్యలుంటాయని వివరించారు. పొగాకు బ్రైట్ రకం కిలో రూ.240, మీడియం రకం పొగాకు రూ.190, లో గ్రేడ్ పొగాకు రూ.110 మేర తగ్గకుండా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. పొగాకు రైతులను ఆదుకునేందుకు కేంద్రంతో సీఎం చంద్రబాబు, రాష్ట్ర ప్రభుత్వం అనేక దఫాలు సంప్రదింపులు జరపడం తెలిసిందే. రెండు రోజుల క్రితం కూడా తనను కలిసిన కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి, డైరెక్టర్‌తో సీఎం చంద్రబాబు చర్చలు జరిపి.. పొగాకు రైతు ఎదుర్కొంటున్న సమస్యను విశ్లేషించారు. దీంతో.. సీఎం సూచనల మేరకు పొగాకు రైతులను ఆదుకునేందుకు సహకరించాలని కోరుతూ రాష్ట్రంలోని బయ్యర్లతో కేంద్ర ప్రతినిధులు చర్చలు జరిపారు. పొగాకు రైతులను ఆదుకునేందుకు వివిధ ప్రతిపాదనలపై చర్చించి తుది నిర్ణయం తీసుకున్నారు.



## విశిష్ట లక్షణాలే ఆయనను ప్రజల రాష్ట్రపతిని చేశాయి..

*- కలాంటి వర్ధంతి సందర్భంగా సీఎం నివాళి -*

అమరావతి (చైతన్య రథం): దేశానికి శాస్త్ర సాంకేతికపరమైన ఎన్నో విజయాలను అందించి, మిస్సైల్ మ్యాన్‌గా గుర్తింపు పొందిన భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నివాళి అర్పించారు. తన నిరాడంబరత, నిజాయతీ, మానవతా దృక్పథంవంటి విశిష్ట లక్షణాలతో ప్రజల రాష్ట్రపతిగా కలాం పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. ఆ మహనీయుని వర్ధంతి సందర్భంగా సీఎం చంద్రబాబు నివాళి అర్పించారు.

చైతన్యరథం

# ఎల్ నినోపై రైతుల్లో అవగాహన

## ప్రజల ఆలోచనలకు అనుగుణంగా ఉద్యోగుల పనితీరు మారాలి : ఆర్టీజీఎస్ సమీక్షలో సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): ఎల్‌నినో ప్రభావంపై రైతుల్లో అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. రాష్ట్ర సచివాలయంలో సోమవారం ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి వివిధ శాఖల పనితీరుపై సీఎం చర్చించారు. ఈ ఏడాది అంతటా ఎల్ నినో ప్రభావం చాలా ఎక్కువగా ఉంటుందని అంచనాలు వస్తున్న నేపథ్యంలో ఇప్పటికే తీసుకున్న చర్యలతోపాటు... రైతుల్లో మరింత అవగాహన కల్పించాలని సీఎం ఆదేశించారు. ఎల్ నినో ప్రభావంవల్ల ఉత్పన్నమయ్యే పరిణామాలను రైతులకు వివరించడంతోపాటు.. ప్రత్యామ్నాయ పంటలు వేసుకునేలా రైతులను ప్రోత్సహించాలని సూచించారు. దీని నిమిత్తం క్యాంపెయిన్ మోడ్‌లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అలాగే ఏ ప్రాంతాల్లో ఏయే పంట సాగు చేయాలనేదానిపై రైతులకు వివరించాలని ముఖ్యమంత్రి చెప్పారు. పంటల బీమా యాక్షన్ ప్లాన్‌ను అమలు చేయాలని సూచించారు. రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లో ప్రభుత్వ సేవల విషయంలో కొంత గ్యాప్ ఉందని సీఎం చంద్రబాబు చెప్పారు. ఆలూరు నియోజకవర్గ పర్యటనలో ఉద్యోగుల పనితీరును చదివి వినిపించినప్పుడు క్షేత్రస్థాయిలో ప్రజలనుంచి వచ్చిన ప్రతిస్పందనను అధికారుల వద్ద సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. రంపచోడవరంలో విద్యార్థి శివాని ఆత్మహత్య చేసుకున్న ఘటనను సీఎం చంద్రబాబు అధికారుల వద్ద ప్రస్తావించారు. చదువులో టాపర్ అయిన శివాని చనిపోవడం చాలా ఆవేదన కలిగించిందని అన్నారు. విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని పరిశీలించేందుకు సైకో మెట్రిక్ టెస్టులను చేయించాలని విద్యా శాఖ ఆదేశించిందని, ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు సీఎంకు వివరించారు. మానసిన పరిస్థితిని అంచనా వేసేందుకు నిపుణుల సేవలు తీసుకోవడంతోపాటు... టీచర్లకు కూడా అవసరమైన మేరకు శిక్షణ ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సమావేశంలో మంత్రి కొలుసు పార్థసారథి, సీఎస్ సాయిప్రసాద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




# మంత్రి లోకేష్‌ను కలిసిన 'మిషన్ శక్తిశాట్'కు ఎంపికైన విద్యార్థిని









- **రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారని అభినందించిన మంత్రి**
- **అన్ని విధాలా మద్దతుగా నిలుస్తామని భరోసా**



ఉండవల్లి (చైతన్య రథం): ప్రపంచంలోనే తొలి ఆల్-గర్ల్స్ గ్లోబల్ లూనార్ క్యూబ్ శాట్ 'మిషన్ శక్తిశాట్'కు ఎంపికైన తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరానికి చెందిన కందుల జెస్సీ, మిషన్ శక్తిశాట్ డైరెక్టర్ కేశన్‌తో కలిసి ఉండవల్లి నివాసంలో విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్‌ను కలిశారు. ధవళేశ్వరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న కందుల జెస్సీ.. 'మిషన్ శక్తిశాట్' ఎంపికై రికార్డ్ సృష్టించారు. భారత్‌నుంచి ఎంపికైన 20మంది బాలికల్లో చోటు దక్కించుకుని ఈ ఘనత సాధించిన ఏకైక ఆంధ్రప్రదేశ్ విద్యార్థినిగా నిలిచారు. ఈ సందర్భంగా జెస్సీ మాట్లాడుతూ.. పాఠశాలలో అటల్ టింకరింగ్ ల్యాబ్స్ ద్వారా చేసిన ప్రయోగాలు తనలో ఆసక్తి రేకెత్తించాయని చెప్పారు. ఏడో తరగతినుంచే తనకు అంతరిక్ష విజ్ఞానంపై ఆసక్తి కలిగిందని వివరించారు. మిషన్ శక్తిశాట్‌లో మొత్తం 550 సెషన్లు, 21 మాడ్యూల్స్ నేర్చుకున్నట్టు తెలిపారు. భారత్‌నుంచి ఎంపికైన 20మందిలో ఒకరిగా నిలవడం ఆనందంగా ఉందని, భవిష్యత్‌లో ఏరోనాటికల్ ఇంజనీర్ కావాలనేది తన లక్ష్యమని తెలిపారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ఏపీలో అభివృద్ధి చేస్తున్న 22 క్లస్టర్లలో స్పేస్ సిటీ క్లస్టర్ కూడా ఒకటని, అంతరిక్ష రంగంలో అనేక అవకాశాలు ఉన్నాయని వివరించారు. మిషన్ శక్తిశాట్‌కు ఎంపికై రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారని ఈ సందర్భంగా కందుల జెస్సీని మంత్రి లోకేష్ అభినందించారు. భవిష్యత్‌లో అన్ని విధాల అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం మిషన్ శక్తిశాట్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మిషన్ శక్తిశాట్ డైరెక్టర్, స్పేస్ కిడ్స్ ఇండియా సీఈవో డా.కేశన్, సంస్కార ఫౌండేషన్ అధ్యక్షురాలు డా.జ్యోత్స్న తిరునగరి, పాఠశాల ఉపాధ్యాయురాలు కే.మణిమాల పాల్గొన్నారు.

చైతన్యరథం



# డీఎస్సీపై బహిరంగ చర్చకు సిద్ధం



- వైసీపీ హయాంలో లిక్కర్, భూకుంభకోణాలపైనా చర్చిద్దాం
- మాజీ సీఎం జగన్‌కు సవాల్ విసిరిన మంత్రి లోకేష్
- అభివృద్ధి -సంక్షేమం మా సిద్ధాంతం
- విధ్వంసం.. బూతులు.. గొడ్డలిపార్టీ విధానం
- స్థానిక ఎన్నికల్లో నూరుశాతం విజయమే లక్ష్యంగా కేడర్ పనిచేయాలి
- కూటమి విజయాలను ఇంటింటికీ తెలియజేయండి
- పెనమలూరు కార్యకర్తల సమావేశంలో నారా లోకేష్ పిలుపు

పెనమలూరు (విజయవాడ) (చైతన్య రథం): డీఎస్సీపై గొడ్డలి పార్టీ అధినేత చేస్తున్న ఆరోపణలపై చర్చకు తాను సిద్ధమని తెలుగుదేశం పార్టీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ జగన్‌కు సవాల్ విసిరారు. కంకిపాడు ఆయాన్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన పెనమలూరు అసెంబ్లీ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో నారా లోకేష్ మాట్లాడుతూ... డీఎస్సీపై ఆరోపణలతోపాటు వైసీపీ హయాంలో లిక్కర్ భూకుంభకోణాలపై కూడా చర్చకు తాను సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. 2 లక్షల టీచర్ పోస్టులు భర్తీచేసిన చరిత్ర టీడీపీదని, ఐదేళ్ల వైసీపీ హయాంలో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేని నీచ చరిత్ర జగన్‌దని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వర్టికల్, హారిజంటల్ రిజర్వేషన్లను అమలుచేసి అత్యంత పారదర్శకంగా డిఎస్సీ నిర్వహిస్తే బురద జల్లుతున్నారు. 150రోజుల్లో విజయవంతంగా డిఎస్సీ నిర్వహిస్తే 150కేసులు వేసి అడ్డుకోవాలని చూశారు. వారు వేసిన కేసులన్నీ గౌరవ న్యాయస్థానాలు కొట్టివేయడం మా చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. తెలుగుదేశం పార్టీ సిద్ధాంతం అభివృద్ధి, సంక్షేమం అయితే, గొడ్డలి పార్టీ విధానం విధ్వంసం, బూతులు, బాబాయిని గొడ్డలిపార్టీతో లేపేయడం, తల్లి,చెల్లిని ఇంటినుంచి తరిమేయడం. వీటన్నింటినీ ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత తెలుగుదేశం పార్టీ కేడర్‌పై ఉందన్నారు. పులివెందుల ఎమ్మెల్యే జగన్‌కు క్రెడిట్ చోరీ డిజార్డర్ (సీసీడీ) అనే జబ్బు ఉంది. కూటమి ప్రభుత్వం తెచ్చిన ఆర్సెలర్ మిట్టల్, గూగుల్, రాయల్ ఎన్ ఫీల్డ్ పరిశ్రమలను తానే తెచ్చానని చెప్పుకోవడం ఆయనకున్న జబ్బు లక్షణాలని ఎద్దేవా చేశారు. ఆర్థిక ఇబ్బందులున్నా అభివృద్ధి, సంక్షేమాన్ని జోడెడ్ల బండిలా ముందుకు తీసుకెళ్తున్నామని, వీటన్నింటినీ పార్టీ కేడర్ ప్రజల్లోకి తీసుకెళ్లాలని లోకేష్ కోరారు.

## పసుపుజెండానే మా బలం, బలగం

పసుపుజెండా, కార్యకర్తలు లేకపోతే వేదికపైన ఉన్న మాకు పదవులు లేవు. ప్రతిపక్షంలో ఉండగా ఎత్తిన పసుపుజెండా దించకుండా అహర్నిశలు పార్టీ కోసం కష్టపడింది తెలుగుదేశం కార్యకర్తలు. టిడిపి స్థాపించిన ముహూర్తబలం అద్భుతమైంది. ఓడిపోయిన దగ్గరే గెలవడం మనకు కొత్తకాదు. టీడీపీ లేకుండా చేస్తామని ప్రగల్భాలు పలికిన వారి పరిస్థితి ఏమైందో మీకే బాగా తెలుసు. దివంగత ఎన్టీఆర్ జన్మించిన గొప్పనేల కృష్ణాజిల్లా. మీ పట్టుదల, పౌరుషం వేరు. యువగళం పాదయాత్రలో వచ్చినపుడు తెల్లవారుజామున 4గంటలవరకు నన్ను నడిపించారు. ఇక్కడి ప్రజలు అర్ధరాత్రి కూడా నాకోసం ఎదురుచూశారు. మీ అభిమానం జీవితాంతం నా గుండెల్లో ఉంటుంది. నమ్ముకున్న సిద్ధాంతాల కోసం 226రోజులు, 3132 కి.మీ.ల మేర నేను చేపట్టిన యువగళం పాదయాత్రను ముందుండి నడిపించింది కార్యకర్తలే. యాత్రను అడ్డుకోవాలని చూసినపుడు రోడ్డుపైకి వచ్చి నిలబడి వైసిపి సైకోలకు సినిమా చూపించారు. పెనమలూరు నియోజకవర్గంలో 10కి ఆరుసార్లు గెలిచాం. కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ నిలబడి పోరాడే వ్యక్తి ఎమ్మెల్యే బోడె ప్రసాద్. సత్యనారాయణ అనే సీనియర్ కార్యకర్త ఇంటికి వెళ్లాను. తన కిడ్నీ దెబ్బతింటే ఎమ్మెల్యే ఆర్థికసాయం చేసి కాపాడారని చెప్పారు.

## కార్యకర్తే అధినేత నినాదాన్ని చేతల్లో చూపిస్తున్నాం

మారిన కాలానికి అనుగుణంగా 2025 మహానాడులో ఆరుశాసనాలు చేశాం. అందులో నా మనసుకు దగ్గరైంది కార్యకర్తే అధినేత. ఇది మాటల్లో కాదు, చేతల్లో చూపిస్తున్నాం. చంద్రబాబు, నేను నియోజకవర్గాలకు వెళినపుడు కార్యకర్తలను కలిశాకే అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నాం. పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున అధ్యక్షుడి పక్కన సామాన్య కార్యకర్తలను కూర్చోబెట్టాం. కేంద్ర, రాష్ట్ర మంత్రులు వేదిక ముందు కూర్చున్నారు. కార్యకర్తే అధినేత అనే సిద్ధాంతాన్ని చిత్తశుద్ధితో అమలు చేస్తున్నాం. ప్రతిపక్షంలో కార్యకర్తల త్యాగాలు చూశాం. తోటచంద్రయ్య మెడపై కత్తిపెట్టి వైసిపికి జైకొట్టమంటే... జై చంద్రబాబు, జై తెలుగుదేశం అని ప్రాణాలు వదిలారు. ఆయన కుమారుడికి చట్టసవరణ చేసి శాశ్వత ఉద్యోగం ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీది. ఆ కుటుంబానికి వెన్నుదన్నుగా నిలచి, భరోసా ఇచ్చాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసిపి బెదిరింపులను లెక్కచేయకుండా తొడగొట్టి నామినేషన్ వేసిన అంజిరెడ్డి తాత, రక్తమోడుతున్నా పోలింగ్ బూత్ వదలని పల్నాడు మహిళ మంజులను అందరూ ఆదర్శంగా తీసుకోవాలి. నా తెలుగుదేశం -నా బాధ్యత అనే నినాదాన్ని అందరూ కలసికట్టుగా ముందుకు తీసుకెళ్లాలి. ప్రతి ఒక్కరిలో ఆ భావన రావాలి. కార్యకర్తలంతా కూడా సొంత కాళ్లపై నిలబడి, నాయకులుగా ఎదగాలని మంత్రి లోకేష్ పిలుపునిచ్చారు,


## పనిచేసే వారిని గుర్తించేందుకే మై టిడిపి యాప్ తెచ్చాం

తెలుగుదేశం పార్టీ నాయకులంతా మైటిడిపి యాప్ డౌన్ లోడ్ చేసుకోవాలి. రాష్ట్రవ్యాప్తంగా 4లక్షలమంది నాయకులున్నారు. ఎవరు ఏం చేస్తున్నారో తెలుసుకునేందుకే టెక్నాలజీని అనుసంధానించాం. ప్రమాదంలో చనిపోయిన వారికి 5లక్షలు ఇస్తున్న ఏకైక పార్టీ తెలుగుదేశం. వారి పిల్లలను ఎన్టీఆర్ ట్రస్ట్ స్కూలులో చదివిస్తున్నాం. ఫ్యాక్షన్ దాడిలో చనిపోయిన వారి కుటుంబ సభ్యులను చదివించి ప్రయోజకులను చేశాం. కార్యకర్తల ఆరోగ్యానికి సైతం అత్యంత ప్రాతినిధ్యం ఇస్తున్నాం. కేంద్ర కార్యాలయంలో యూనిట్, బూత్ ఇన్‌చార్జిలకు రక్తపరీక్షలు చేయిస్తుంటే 75శాతంమంది షుగర్, బిపి, కొలెస్ట్రాల్ బయటపడుతున్నాయి. ప్రతినియోజకవర్గంలో 3వేలమంది నాయకులకు రక్తపరీక్షలు చేసి మందులు కూడా ఉచితంగా ఇంటికి పంపించే బాధ్యత తెలుగుదేశం తీసుకుంటుందని మంత్రి లోకేష్ వివరించారు.

## ఇంటింటికీ తెలుగుదేశంలో ప్రతిఒక్కరూ పాల్గొనాలి

నేటినుంచి ప్రారంభమైన ఇంటింటికీ తెలుగుదేశం (డోర్ టు డోర్) కార్యక్రమం ద్వారా పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను పట్టుదల, క్రమశిక్షణతో అమలుచేయాలని కోరుతున్నా. గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, గొడ్డలి పార్టీ విధ్వంసం, ఫేక్ ప్రచారాలను ప్రజలకు వివరించాలి. టిడిపి, బిజెపి, జనసేన కార్యకర్తల మధ్య ఐక్యత చాలా అవసరం. నాయకులు, కార్యకర్తలంతా రాష్ట్రంలోని ప్రతి గడప తొక్కాలి. బాగా పనిచేసిన వారిని ఉత్తమ కార్యకర్తగా గుర్తిస్తా. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో తిరిగి కూటమి గెలిచేలా కష్టపడాలి. ఆర్థిక ఇబ్బందులున్నా 4వేల పెన్షన్, స్త్రీశక్తి, తల్లికి వందనం, చేనేతలకు ఉచిత విద్యుత్, అన్నక్యాంటీన్లు, దీపం-2 పథకం కింద ఉచిత గ్యాస్ సిలెండర్లు వంటి సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలుచేస్తున్నాం. యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు పెద్దఎత్తున పరిశ్రమలను రాష్ట్రానికి రప్పిస్తున్నాం. అయితే భవిష్యత్ ఎన్నికల్లో విజయానికి సంక్షేమం, అభివృద్ధి ఒక భాగం. ప్రజలను ఆప్యాయంగా పలకరించి వారితో మమేకం కావాలి. వారితో ఎమోషనల్ కనెక్టివిటీ ముఖ్యం. ప్రజలతో అనుబంధం వల్లే మంగళగిరిలో నేను 91వేలమెజారిటీతో విజయం సాధించానని లోకేష్ వివరించారు. సమావేశంలో మచిలీపట్నం పార్లమెంటు పార్టీ అధ్యక్షుడు వీరంకి గురుమూర్తి, ఎమ్మెల్యే బోడె ప్రసాద్, శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనూరాధ పాల్గొన్నారు.





చైతన్యరథం



# టీడీపీ కార్యకర్త బిల్లను పరామర్శించిన మంత్రి లోకేష్

**- కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని హామీ -**

గోసాల (చైతన్య రథం): కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్.. కృష్ణా జిల్లా పర్యటనలో భాగంగా పెనమలూరు మండలం గోసాలలోని వేణుగోపాల స్వామి నగర్‌లో నివాసం ఉంటున్న టీడీపీ సీనియర్ కార్యకర్త బిళ్ల సత్యనారాయణను పరామర్శించారు. పార్టీ ఆవిర్భావం నుంచి తెలుగుదేశం పార్టీలో అంకితభావంతో బిళ్ల సత్యనారాయణ పనిచేస్తున్నారు. పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమానికి పసుపు రంగు చొక్కా ధరించి, తన ద్విచక్ర వాహనంపై టీడీపీ జెండాతో హాజరవుతూ గుర్తింపుపొందారు. గత మూడేళ్లుగా కిడ్నీ వైఫల్యంతో బాధపడుతున్నారు. చిన్న కిరాణషాపు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న ఆయనకు ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తె అనారోగ్య సమస్యల కారణంగా మరణించగా.. చిన్న కుమార్తె ఇటీవల భర్తను కోల్పోయి తన పిల్లలతో కలిసి తల్లిదండ్రుల వద్ద నివసిస్తున్నారు. ఈ నేపథ్యంలో వారి నివాసానికి వెళ్లిన మంత్రి నారా లోకేష్.. బిళ్ల సత్యనారాయణ, ఇతర కుటుంబ సభ్యులతో మాట్లాడారు. బిళ్ల సత్యనారాయణ ఆరోగ్య పరిస్థితిని, కుటుంబ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ బాధ్యత తాను తీసుకుంటానని, అన్ని విధాల అండగా ఉంటానని మంత్రి వారికి హామీ ఇచ్చారు.
















## సంస్కరణలు పూర్తయ్యాయి..

# ఫలితాలపై దృష్టిపెట్టాలి





- **విద్యార్థులకు మార్కులు రాకపోతే సీఎం నా మార్కులు తగ్గిస్తారు**
- **పునాదిపాడు జెడ్పీహెచ్ఎస్‌ను లోకేష్ ఆకస్మికంగా తనిఖీ**
- **పాఠశాలలో వసతులు, విద్యా ప్రమాణాలపై ఆరా**

పునాదిపాడు (చైతన్య రథం): విద్యారంగంలో సంస్కరణలు పూర్తయ్యాయని, ఫలితాలపై దృష్టిపెట్టాలని అధికారులను విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ దిశానిర్దేశం చేశారు. కృష్ణా జిల్లా కంకిపాడు మండలం పునాదిపాడులోని జెడ్పీ ఉన్నత పాఠశాలను మంత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో వసతులు, విద్యా ప్రమాణాలపై ఆరా తీశారు. ముందుగా పాఠశాలలోని పదో తరగతి 'ఏ' సెక్షన్ విద్యార్థులతో మంత్రి సంభాషించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... మీ సీనియర్స్‌కంటే మీరు బాగా చదవాలి. గతేడాది పదో తరగతిలో 67శాతం మంది విద్యార్థులు మొదటి ప్రయత్నంలో ఉత్తీర్ణులయ్యారు. రాష్ట్ర సరాసరికంటే ఇది 11 శాతం తక్కువ. మీకు మార్కులు రాకపోతే సీఎం చంద్రబాబునాయుడు నా మార్కులు తగ్గిస్తారు. కాబట్టి మీరంతా బాగా చదవాలని వారిని ఉత్సాహపరిచారు.

**మీరు చేయాల్సిందల్లా బాగా చదవడమే**


విద్యార్థులకు పదో తరగతి చాలా ముఖ్యం. టెన్త్, ఇంటర్ చదివే సమయంలో నా జీవితంలో మార్పు వచ్చిందని ఈ సందర్భంగా మంత్రి చెప్పారు. ఇప్పుడు మంచి మార్కులు వస్తేనే భవిష్యత్ బాగుంటుందన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్ అందజేత, పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యతపై విద్యార్థులను మంత్రి ఆరా తీశారు. బాగుందని విద్యార్థులు సమాధానమిచ్చారు. ప్రజాప్రభుత్వంలో మధ్యాహ్న భోజనానికి ఫైన్ రైస్‌ను వినియోగిస్తున్నామని చెప్పారు. రాగి జావ ఎంతమందికి ఇష్టం, చిక్కీ ఎంతమందికి ఇష్టం అని మంత్రి సరదాగా ప్రశ్నించగా.... అధికశాతం మంది విద్యార్థులు చిక్కీ ఇష్టమని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రజా ప్రభుత్వం కృషిచేస్తోందని, అన్ని వసతులు, సౌకర్యాలు కల్పిస్తోందని, మీరు చేయాల్సిందల్లా బాగా చదవడమేనని విద్యార్థుల్లో స్ఫూర్తి నింపారు. చదువుకున్నది జీవితంలో ఎంతవరకు ఉపయోగపడుతున్నదన్నది ముఖ్యం, లోకజ్ఞానం కూడా అవసరమేనని పేర్కొన్నారు. బాగా చదువుకోవాలని విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు.

**అభ్యసన సామర్థ్యాల్లో వెనుకబడి ఉండటంపై మంత్రి అసంతృప్తి**

గతేడాదికంటే ఈ ఏడాది 19మంది విద్యార్థులు పాఠశాలలో కొత్తగా ప్రవేశాలు పొందారు. ఇందుకు పాఠశాల సిబ్బందిని మంత్రి అభినందించారు. మౌలిక సౌకర్యాల్లో పాఠశాల 2.76 రేటింగ్ సాధించింది. అయితే పాఠశాలలోని విద్యార్థులు అభ్యసన సామర్థ్యాల్లో వెనుకబడి ఉండటంపై మంత్రి అసృతృప్తి వ్యక్తం చేశారు. అద్భుతమైన మౌలిక సౌకర్యాలు, మంచి ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ లెర్నింగ్ అవుట్ కమ్స్, సమ్మెటివ్, ఫార్మెటివ్ అసెస్‌మెంట్స్‌లో స్కూల్ వెనుకబడి ఉంది. లెర్నింగ్ అవుట్ కమ్స్‌లో 0.9శాతం రేటింగ్ సాధించింది. పట్టణ ప్రాంతానికి దగ్గరగా ఉన్న పాఠశాల అభ్యసన సామర్థ్యాల్లో వెనుకబడి ఉందని, లెర్నింగ్ అవుట్ కమ్స్‌పై ప్రత్యేక దృష్టిసారించాలని ఈ సందర్భంగా అధికారులను మంత్రి ఆదేశించారు. వెనుకబడిన విద్యార్థులపై దృష్టి పెట్టాలని సూచించారు. అనుమతి లేకుండా ఉపాధ్యాయులు గైర్హాజరు కావడాన్ని నివారించాలన్నారు. ఒకేషనల్ ల్యాబ్స్‌పైనా దృష్టి సారించాలని ఆదేశించారు. ఇంటర్‌లో ఒకేషనల్ కోర్సులపై దృష్టిసారించడం ద్వారా ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు.

**విద్యారంగంలో సంస్కరణలు పూర్తయ్యాయి.. ఫలితాలపై దృష్టిపెట్టాలి**

పాఠశాలలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల విషయంలోనూ మంత్రి ఆరా తీశారు. వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పాఠశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థులను కూడా భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఫలితాల మెరుగుదలకు విద్యార్థుల్లో స్ఫూర్తి నింపాలని, విద్యావ్యవస్థ బాగుండాలంటే సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ రెండూ ముఖ్యమేనని చెప్పారు. పదో తరగతి పరీక్షా ఫలితాల మెరుగుదలపై దృష్టి సారించాలని ఆదేశించారు. 340 మంది ఉన్న పాఠశాలలో మార్పు కనపడాలని, ఆ మార్పు ఫలితాల్లో ప్రతిబింబించాలని ఆదేశించారు. అనంతరం తొమ్మిదో తరగతి విద్యార్థులతో మంత్రి మాట్లాడారు. మధ్యాహ్న భోజనం నాణ్యతపై ప్రశ్నించారు. విద్యార్థులకు ఆటోగ్రాఫ్‌లు ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏ.వెంకటేశ్వరరావు, ఆర్జేడీఎస్ నాగమణి, డీఈవో యూవీ సుబ్బారావు, ఎంఈవో శ్రీనివాసరావు పాల్గొన్నారు.











చైతన్యరథం









## పునాదిపాడులో బాలికల జూనియర్ కళాశాల

# భవనాన్ని ప్రారంభించిన మంత్రి లోకేష్

పునాదిపాడు (చైతన్య రథం): రాష్ట్ర విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ సోమవారం కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గంలో పర్యటించారు. ముందుగా కంకిపాడు మండలం పునాదిపాడులో పోలవరపు మాధవరావు, ఇతర కుటుంబీకుల విరాళం రూ.1.20 కోట్లు వెచ్చించి కొత్తగా నిర్మించిన ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు కళాశాల ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్‌కు సిబ్బంది, దాత కుటుంబీకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం జిల్లా పరిషత్ హైస్కూల్ ప్లస్ బాలికల జూనియర్ కళాశాల భవనాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల లేబరేటరీలను పరిశీలించారు. విద్యార్థులతో సంభాషించారు. బాగా చదువుకోవాలని వారికి ఆల్ ది బెస్ట్ చెప్పారు. అనంతరం దాత కుటుంబీకులు, పూర్వ విద్యార్థులను కలిసి అభినందించారు. దాసరి ఆళ్వారస్వామి రచించిన భారతదేశ ప్రధానమంత్రులు పుస్తకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొల్లు రవీంద్ర, వాసంశెట్టి సుభాష్, పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్, మండలి చీఫ్ విప్ పంచుమర్తి అనూరాధ, ఇతర ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాస్, కాగిత కృష్ణప్రసాద్, వర్ల కుమార్ రాజా, యార్లగడ్డ వెంకట్రావు, వెనిగండ్ల రాము, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, కలెక్టర్ డీకే బాలాజీ, మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్, మచిలీపట్నం పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు వీరంకి వెంకట గురుమూర్తి, ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.















చైతన్యరథం





# ‘రెండేళ్ల నమ్మకం-అభివృద్ధి, సంక్షేమం’



### - కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి లోకేష్

గోసాల (చైతన్య రథం): ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా.. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజాప్రభుత్వం పెద్దఎత్తున అమలుచేస్తోందని విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. సోమవారం కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గంలో పర్యటించిన మంత్రి నారా లోకేష్.. గోసాల గ్రామంలోని వేణుగోపాలస్వామి నగర్‌లో నిర్వహించిన ‘రెండేళ్ల నమ్మకం- అభివృద్ధి, సంక్షేమం’ కార్యక్రమంలో పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానికంగా నివాసం ఉండే షేక్ నూర్ అహ్మద్, సిరివెళ్ల బాలాజీ, కోట లక్ష్మిల నివాసానికి వెళ్లి ప్రజాప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు కార్యక్రమం కింద ప్రతి నెలా రూ.4వేలు, రూ.6వేలు, రూ.10వేలు, రూ.15వేలు అందిస్తున్నామని, తల్లికి వందనం పథకం కింద ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం అందిస్తున్నామని చెప్పారు. దీపం-2 పథకం కింద ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం, అన్న క్యాంటీన్లు, ఆటో డ్రైవర్ల సేవలో ఏటా రూ.15వేలు, మత్స్యకారుల సేవలో పథకం కింద ఏటా రూ.20వేలు, రైతులకు అన్నదాత సుఖీభవ వంటి ఎన్నో కార్యక్రమాలను అమలుచేస్తున్నామని వివరించారు. రాష్ట్రాభివృద్ధికి అహర్నిశలు కృషిచేస్తున్నామని, మీ అందరి ఆశీస్సులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పాల్గొన్నారు.













# హంద్రీనీవాతో కుప్పానికి జలకళ

- **కుప్పంలో పర్యాటకరంగ అభివృద్ధిపై సీఎం చంద్రబాబు ప్రత్యేకదృష్టి**
- **స్థానికంగా పరిశ్రమల రాకతో వేలాదిమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు**
- **మహిళలు ధైర్యంగా ముందడుగు వేసి.. ఆర్థిక శక్తిగా ఎదగాలి**
- **కుప్పం నియెజకవర్గంలో నారా భువనేశ్వరి పర్యటన ప్రారంభం**



కుప్పం (చైతన్య రథం): రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపి, ప్రజలకు సంక్షేమం అందించడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అన్నారు. కుప్పం నియోజకవర్గానికి పెద్ద ఎత్తున పరిశ్రమల రాకతో ఉపాది, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. హంద్రీనీవాతో కుప్పం ప్రజల దశాబ్దాల కల నెరవేరిందన్నారు. మహిళలు ధైర్యంగా ముందడుగు వేసి ఆర్థిక ప్రగతి సాధించాలన్నారు. కుప్పం నియెజకవర్గంలో నాలుగు రోజుల పర్యటనలో భాగంగా తొలిరోజు రామకుప్పం మండలంలో పలు తాండల్లో పర్యటించిన నారా భువనేశ్వరి మహిళలతో సమావేశమయ్యారు.

## కుప్పంలో టూరిజం అభివృద్ధికి చర్యలు

ముందుగా రామకుప్పం మండలం నారాయణపురం తాండ, ననియాల తాండ మహిళలతో నారా భువనేశ్వరి ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నిజం గెలవాలి యాత్ర సమయంలో కుప్పం ప్రజలు నాపై చూపించిన అభిమానాన్ని జీవితంలో మర్చిపోలేను. సీఎం చంద్రబాబును 8సార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన కుప్పం ప్రజలకు మా కుటుంబం ఎప్పటికీ రుణపడి ఉంటుంది. బాధ్యత కలిగిన ఒక కార్యకర్తగా నేను ఇక్కడికి వచ్చాను. ముఖ్యమంత్రిగా చంద్రబాబు బిజీగా ఉండటంతో కుప్పం ప్రజల బాగోగులు తెలుసుకోవడానికి వచ్చాను. మన రాష్ట్రంలో పర్యాటకరంగ అభివృద్ధిపై సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి పెట్టారు. కుప్పంలో టూరిజం అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నారు. టూరిజం అభివృద్ధి ద్వారా మన స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. కుప్పంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా యువతకు నైపుణ్య శిక్షణ అందించి ఉద్యోగాలు కల్పిస్తున్నారు. కుప్పంలో ఎకో టూరిజం అభివృద్ధికి చంద్రబాబు రూ.7 కోట్లు కేటాయించారు. పర్యాటకం కోసం ప్రభుత్వం రూ.3.5 కోట్లు ఖర్చుచేసింది. స్థానికంగా పది ఎకరాల్లో జింకల పార్కు రాబోతోంది. జంగిల్ హట్ రిసార్ట్, చిన్నారులకు ప్లే గ్రౌండ్స్ ఏర్పాటు చేయబోతున్నారని నారా భువనేశ్వరి తెలిపారు.

## హంద్రీనీవాతో కుప్పానికి కృష్ణాజలాలు

"హంద్రీనీవా ద్వారా కుప్పానికి చంద్రబాబు కృష్ణా జలాలు తీసుకొచ్చారు. దీనివల్ల 6 వేల ఎకరాలకు సాగు నీరు అందుతోంది. ప్రస్తుతం 110 చెరువులు నింపారు. రానున్న రోజుల్లో అన్నీ చెరువులకూ కృష్ణా నీళ్లు చేరతాయి. ననియాల పంచాయతీ పరిధిలో రూ.20 లక్షలతో రహదారులు, రూ.40 లక్షలతో పంచాయతీ భవనం నిర్మించారు. రూ.32 లక్షల వ్యయంతో ఆస్పత్రిని ఆధునీకరించారు. పీ4 కింద పేదలను ఆదుకుంటున్నారు. ఒక్కో ఆటో డ్రైవర్‌కు రూ.లక్ష చొప్పున 10 మందికి రూ.10 లక్షల ఆర్థిక సాయం పీ4 ద్వారా అందింది. తాండలో 153 మందికి పింఛను అందుతోంది. తల్లికి వందనం పథకం కింద 144 మందికి రూ.21 లక్షలు జమ చేశారు. రామాపురం తాండ, విరియాల తాండలో వాటర్ ట్యాంకర్ల ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలలో తాగునీటి సౌకర్యం, వీధి లైట్ల ఏర్పాటు, గోకులం షెడ్ల మంజూరు, రామాపురం తాండలో చెక్ డ్యామ్ ఏర్పాటు చేయాలని కోరారని నారా భువనేశ్వరి తెలిపారు.

## మహిళలు ధైర్యంగా ముందడుగేయాలి

రామకుప్పం మండలం, పీఎంకే తాండ మహిళలతో నారా భువనేశ్వరి ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో రామకుప్పం మండలంలోని తాండాల్లో తెలుగు దేశం జెండా ఎగిరింది. చంద్రబాబు మొదటిసారి ఎమ్మెల్యే అయినప్పుడు కుప్పం ఎలా ఉందో, ఇప్పుడు ఎలా ఉందో మీకు తెలుసు. సీఎం చంద్రబాబు కుప్పానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు తెచ్చారు. నియెజకవర్గానికి ఒకేసారి 30 పరిశ్రమలు తెచ్చారు. ఈ పరిశ్రమల ద్వారా వేలాదిమందికి ఉపాధి, ఉద్యోగా అవకాశాలు లభిస్తాయి. మహిళలు ఇంటికే పరిమితం కాకూడదు. మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదు. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల ద్వారా మహిళలు శిక్షణ తీసుకుని ఉపాధి అవకాశాలు పొందాలి. ఒకప్పుడు బిజినెస్ అంటే నాకూ తెలీదు. ధైర్యంగా ముందుడుగు వేస్తేనే ఏదైనా సాధించగలం. గతంలో మన కుప్పానికి నీటి ఎద్దడి ఎక్కువగా ఉండేది. ముఖ్యమంత్రి చంద్రబాబు హంద్రీనీవా ద్వారా కుప్పానికి కృష్ణాజలాలు తీసుకొచ్చి దశాబ్ధాల కల నెరవేర్చారు. నదుల అనుసంధానంతో సాగు, తాగు నీరు అందిస్తున్నారని నారా భువనేశ్వరి చెప్పారు.

## గత పాలనలో ప్రజలకు మాట్లాడే స్వేచ్ఛ లేదు

గత ప్రభుత్వంలో రాష్ట్రంలో పాలన ఎలా ఉందో అందరూ చూశారు. స్వేచ్ఛగా మాట్లాడుకునే పరిస్థితులు కూడా లేవు. చంద్రబాబు సుపరిపాలన అందిస్తారనే నమ్మకంతో కూటమిని ప్రజలు గెలిపించారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టే ఎన్టీఆర్ భరోసా, దీపం పథకం, తల్లికి వందనం, అన్నదాతా సుఖీభవ, స్త్రీ శక్తి , అన్న క్యాంటీన్లను విజయవంతంగా అమలు చేస్తోంది. పీఎంకే తాండాలో అర్హులందరికీ సంక్షేమం అందుతోంది. పంచాయతీ పరిధిలో రూ.75 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, రూ.30 లక్షల వ్యయంతో రహదారుల నిర్మాణం చేపట్టారు. రూ.3 లక్షల వ్యయంతో 3 బోర్లు మరమ్మతులు చేశారు. కమ్యూనిటీ భవనం నిర్మించారు. ఈ తాండలో గోకులం షెడ్లు నిర్మించేందుకు రూ.25 లక్షలు మంజూరు చేశారు. రూ.25 లక్షలతో ఓం శక్తి దేవాలయాన్ని అభివృద్ధి చేశారని నారా భువనేశ్వరి తెలిపారు.

## నిత్యం ప్రజలకు మేలు చేయాలనే తపన

రామకుప్పం మండలం పంద్యాలమడుగులో మహిళలతో నారా భువనేశ్వరి సమావేశమయ్యారు. ప్రజలే తన కుటుంబంగా సీఎం చంద్రబాబు భావిస్తారు. నిత్యం ప్రజలకు మంచి చేయాలనే ఆలోచిస్తారు. ఉమ్మడి ఏపీలో చంద్రబాబు ఇచ్చిన ఐటీ పిలుపుతో ప్రపంచమంతా మన తెలుగువారు ఉన్నత స్థానాల్లో ఉన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు తెస్తోంది. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టే సూపర్ సిక్స్ అమలు చేస్తున్నారు. పేదలకు రూ.5కే కడుపు నిండా భోజనం అందిస్తున్నారు. గత ప్రభుత్వంలో మాట్లాడాలంటేనే ప్రజలు భయపడేవారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారు. కుప్పం నియోజకవర్గంలో ఎకో టూరిజం అభివృద్ధి జరుగుతోంది. టూరిజం అభివృద్ధితో ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. హంద్రీనీవాతో కుప్పం నియోజకవర్గంలో నీటి కష్టాలు తీర్చారు. ఈ గ్రామంలో 450మందికి తల్లికి వందనం, 492 మందికి పింఛన్లు, 493 మందికి అన్నదాత సుఖీభవ పథకాల లబ్ధి అందుతోంది. మహిళ ఆర్థికంగా బలంగా ఉండాలి. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా మహిళలకు నైపుణ్యంలో శిక్షణ అందిస్తున్నామని నారా భువనేశ్వరి ఈ సందర్భంగా వెల్లడించారు.







చైతన్యరథం







నాలుగు రోజుల కుప్పం నియోజకవర్గ పర్యటనలో భాగంగా మొదటిరోజు శాంతిపురంలోని తన నివాసంలో నారా భువనేశ్వరి గ్రీవెన్స్ నిర్వహించారు. ప్రజల నుండి వినతులు స్వీకరించి.. సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు.

రామకుప్పం మండలం విజిలాపురం గ్రామంలోని జడ్పీ హైస్కూల్ విద్యార్థులను భువనేశ్వరి ఆప్యాయంగా పలకరించారు. ఎలా చదువుతున్నారు? మధ్యాహ్న భోజనం ఎలా ఉంది? అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు చాక్లెట్లు పంచారు.

కుప్పం నియోజవర్గంలోని విజిలాపురం వద్ద హంద్రీనీవా కాల్వను నారా భువనేశ్వరి పరిశీలించారు. హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలు కుప్పానికి రావడంతో సాగు, తాగునీటి కష్టాలు తొలిగాయని రైతులు, స్థానికులు భువనేశ్వరికి వివరించారు.

రామకుప్పం మండలం నారాయణపురం తాండలో ఎన్టీఆర్ విగ్రహాన్ని నారా భువనేశ్వరి ఆవిష్కరించారు. అనంతరం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.















# నిరుద్యోగులను మోసగించిన జగన్‌రెడ్డి

- ఐదేళ్లు ఒక్క డీఎస్సీ వేయలేదు
- నేడు మెగా డీఎస్సీపై ఆరోపణలు
- దమ్ముంటే రుజువులు చూపించాలి
- చర్చకు రమ్మంటే పారిపోతారా
- బీసీ గర్జన పేరుతో మరో డ్రామా
- స్థానిక ఎన్నికల్లో గుణపాఠం ఖాయం
- జగన్‌రెడ్డిపై మంత్రి సవిత ధ్వజం
- గిద్దలూరులో ఇంటింటికీ తెలుగుదేశం



గిద్దలూరు/మార్కాపురం(చైతన్యరథం): మెగా డీఎస్సీపై రుజువులు చూపించమంటే జగన్ ముఖం చాటేస్తున్నాడని, దమ్ముంటే చర్చకు రావాలని సవాల్ చేస్తుంటే పారిపోతున్నాడని బీసీ సంక్షేమ మంత్రి ఎస్.సవిత ధ్వజమెత్తారు. ఐదేళ్ల పాటు ఒక్క డీఎస్సీ వేయకుండా నిరుద్యోగులను మోసం చేసిన జగన్‌కు మెగా డీఎస్సీపై మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబు తన మొదటి సంతకం డీఎస్సీ నోటిఫికేషన్‌పై సంతకం చేసి 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశారన్నారు. మెగా డీఎస్సీని అడ్డుకోడానికి జగన్ కోర్టుల్లో ఎన్నో కేసులు వేస్తే ఆ అడ్డంకులన్నీ అధిగమించి లోకేష్ మెగా డీఎస్సీని ఎటువంటి అక్రమాలకు తావులేకుండా నిర్వహించారన్నారు. కుల, మతాల మధ్య చిచ్చు పెడుతూ శవ రాజకీయాలు చేస్తున్న వైసీపీని స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని హితవుపలికారు. బీసీ గర్జన అంటూ మరో డ్రామాకు వైసీపీ తెరలేపిందని, జగన్‌ను, ఆ పార్టీ నాయకులను ప్రజలు నమ్మే స్థితిలో లేరని స్పష్టంచేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తూ అభివృద్ధి, సంక్షేమాన్ని జోడు గుర్రాల్లా పరుగులు పెట్టిస్తోందని పేర్కొన్నారు. గిద్దలూరు మున్సిపల్ పరిధిలోని రెండో వార్డు రాజానగర్‌లో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డితో కలిసి సోమవారం ప్రారంభించారు. త్వరలో నూతన పెన్షన్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. చేనేతలకు ఉచిత విద్యుత్ ఇప్పటికే అందిస్తున్నామని, వచ్చే నెల ఏడో తేదీ నుంచి నేతన్న సేవలో పథకం పేరుతో ఏటా రూ.25 వేల ఆర్థిక సాయం ఇవ్వనున్నామని తెలిపారు.

### బీసీ గర్జన పేరుతో వైసీపీ డ్రామా

అయిదేళ్ల వైసీపీ పాలనలో జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని మండిపడ్డారు. అన్ని వ్యవస్థలను భ్రష్టుపట్టించడమే కాకుండా ప్రశ్నించి వారిని తీవ్ర వేధింపులకు గురిచేశారు. బీసీలపై తప్పుడు కేసులు పెట్టి వారిని అన్ని విధాలా భయభ్రాంతులకు గురిచేశారు. అవన్నీ మర్చిపోయి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు దండుకోడానికి వైసీపీ మరోసారి బీసీ జపం చేస్తూ బీసీ గర్జన అంటూ కొత్త డ్రామాకు తెరతీసిందని మండిపడ్డారు. జగన్ ఎన్ని నాటకాలు ఆడినా బీసీలు ఆయనను నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. కూటమి ప్రభుత్వానికి బీసీలు దన్నుగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అబ్జర్వర్ దశరథ ఆచారి, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రెండేళ్ల కూటమి పాలన స్వర్ణయుగం



- ముఖ్యమంత్రి చంద్రబాబు పేద ప్రజల పక్షపాతి
- రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తూనే సంక్షేమం అందిస్తున్నాం
- మాటకు కట్టుబడి రూ.4 వేలకు పెన్షన్ పెంపు
- కుటుంబంలో చదువుకునే పిల్లలందరికీ తల్లికి వందనం
- నిరంతర విద్యుత్‌తో పాటు ట్రూ డౌన్ ఘనత కూటమిదే
- ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి రవి

అద్దంకి(చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పేదల పక్షపాతిగా నిలిచారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకే 'ఇంటింటికీ టీడీపీ' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అద్దంకి నియోజకవర్గం లోని సంతమాగులూరు మండలం ఏల్చూరు గ్రామంలో సోమవారం ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో కూటమి ప్రభుత్వం నిబద్ధత చాటుకుందని పేర్కొన్నారు. సామాజిక పింఛన్‌ను ఒకేసారి రూ.3వేల నుంచి రూ.4 వేలకు పెంచి వృద్ధులు అండగా నిలిచిందన్నారు. 'తల్లికి వందనం' పథకం ద్వారా చదువుకునే ప్రతి విద్యార్థికి రూ.13 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు తెలిపారు. 'స్త్రీ శక్తి' పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని అన్నారు. దీపం పథకం కింద ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తూ మాట నిలబెట్టుకున్నామని చెప్పారు. చేనేత కార్మికులు, నాయీ బ్రాహ్మణులకు ఉచిత విద్యుత్ అందిస్తూ వారి జీవనోపాధికి తోడ్పాటునిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని అర్హులైన వారికి కొత్త పింఛన్లు, ఇళ్ల మంజూరుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రాష్ట్ర అభివృద్ధికి కీలకమైన అమరావతి రాజధాని నిర్మాణ పనులను వేగవంతం చేశామని చెప్పారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా విద్యుత్ వినియోగదారులకు ట్రూ డౌన్ ప్రయోజనం కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని తెలిపారు. ఈ ఏడాది కూడా ట్రూడౌన్ అమలుకు అవకాశాలను అధికారులు పరిశీలిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఏల్చూరు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో రూ.1.60 కోట్ల వ్యయంతో నిర్మించిన అదనపు తరగతి గదులను ప్రారంభించారు. అలాగే ఏల్చూరు-సజ్జాపురం మధ్య రూ.2.50కోట్లతో నిర్మించిన బీటీ రహదారిని, రూ.30 లక్షలతో నిర్మించిన సీసీ రహదారులు,సైడ్ డ్రైన్లను ప్రజలకు అంకితం చేశారు. ఏల్చూరు ఎస్టీ కాలనీలో 93మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. అర్హులైన మరో 30మందికి కూడా త్వరలోనే ఇళ్ల పట్టాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# పాల్మన్‌పేటలో హోంమంత్రి అనిత పర్యటన

### రెండేళ్ల సుపరిపాలనపై ఇంటింటా ప్రచారం




పాయకరావుపేట(చైతన్యరథం): అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. పాయకరావుపేట మండలం పాల్మన్‌పేటలో నిర్వహించిన 'రెండేళ్ల నమ్మకం– అభివృద్ధి, సంక్షేమం' కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు హోంమంత్రికి ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండింటికీ సమాన ప్రాధాన్యం ఇస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కొత్త పరిశ్రమలను తీసుకొస్తున్నామని తెలిపారు. ఉత్తరాంధ్రను అభివృద్ధికి కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని వివరించారు. పాయకరావుపేట నియోజకవర్గాన్ని పరిశ్రమలు, పర్యాటక రంగాలకు కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. నియోజకవర్గంలో చేపట్టే ప్రతి ముఖ్య కార్యక్రమాన్ని పాల్మన్‌పేట గ్రామం నుంచే ప్రారంభించడం ఆనవాయితీగా కొనసాగిస్తున్నామని చెప్పారు. రానున్న రోజుల్లో పాల్మన్‌పేట పంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు.

# మంచి ప్రభుత్వానికి తోడుగా ఉందాం

- మంత్రి కొల్లు రవీంద్ర పిలుపు
- మచిలీపట్నంలో ఇంటింటికి తెలుగుదేశం

మచిలీపట్నం(చైతన్యరథం): రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంతో పాటు ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తామని ఎన్నికల్లో మాట ఇచ్చాం.. ఆ మాట ప్రకారం అమలు చేస్తున్నట్లు మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మంచి ప్రభుత్వం అన్న మాటను నూటికి నూరు శాతం నిరూపించుకున్నామన్నారు. 34వ డివిజన్ పరిధి లోని నూరుద్దీన్ పేటలో ఇంటింటికి సంక్షేమం అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్నారు. నియోజకవర్గ పరిధిలో గల 50 డివిజన్లతో పాటు 34 పంచాయతీల్లో ఈ కార్యక్రమాన్ని పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున నిర్వహించారు. ప్రజలతో మమేకమై ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా రెండేళ్లుగా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ప్రజలకు అందిస్తున్న సంక్షేమ ఫలాలను గడప గడపన వివరించారు. కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారు..ప్రజలు నమ్మి ఇచ్చిన అధికారాన్ని ప్రజలకు మేలు చేయడం కోసం సద్వినియోగం చేసుకోవడం సంతోషంగా ఉందని కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.



# కాలినడకన బడికి వెళ్లి చదువుకున్నా

- తనలాంటి కష్టాలు ఏ విద్యార్థి పడకూడదు
- అందుకే 10 వేల మందికి సైకిళ్లు పంపిణీ
- ఐఐటీ ఫౌండేషన్ శిక్షణ కూడా ప్రారంభిస్తాం
- పురపాలక మంత్రి పొంగూరు నారాయణ
- నెల్లూరులో జాతరలా జరిగిన కార్యక్రమం
- పేద విద్యార్థుల కలలకు చక్రాలు



నెల్లూరు(చైతన్యరథం): నేను పేదరికాన్ని పుస్తకాల్లో చదవలేదు.. జీవితంలో అనుభవించాను. గుడిసెలో పుట్టి కష్టాల్లో పెరిగి హరనాథపురం నుంచి వీఆర్సీ వరకు కాలినడకన వెళ్లి చదివిన రోజులు నాకు ఇప్పటికీ గుర్తున్నాయి..నా లాంటి కష్టాలు ఈ తరం పిల్లలకు ఉండకూడదనే ఉద్దేశంతోనే 10 వేల మంది ప్రభు త్వ పాఠశాల విద్యార్థులకు రూ.6 కోట్ల వ్యయంతో ఉచిత సైకిళ్లు అందిస్తున్నామని మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని వీఆర్సీ గ్రౌండ్‌లో సోమవారం నిర్వహించిన ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమం జాతరను తలపించింది. నెల్లూ రు నగర, రూరల్ నియోజకవర్గాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న 7 వేల మంది విద్యార్థులకు నారాయణ కుటుంబం సొంత నిధులతో ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేసింది. వేలాది మంది విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి కార్యక్రమానికి తరలి రావడంతో వీఆర్సీ గ్రౌండ్, ట్రంక్ రోడ్డు ప్రాంతం జనసంద్రమైంది. "థాంక్యూ నారాయణ సార్" అంటూ విద్యార్థులు నినాదాలు చేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ తన బాల్యాన్ని గుర్తు చేసుకున్నారు. తండ్రి ప్రైవేట్ బస్సు కండక్టర్‌గా పనిచేసి తెచ్చిన జీతంతో కుటుం బం గడిచేది..అప్పుడే బాగా చదివి పేదరికాన్ని జయించాలని సంకల్పించుకున్నానని చెప్పారు. వీఆర్సీలో చదివానని, పదో తరగతిలో ఒకసారి విఫలమైనా పట్టుదలతో చదివి యూనివర్సిటీ ఫస్ట్ సాధించినట్లు పేర్కొన్నారు. తిరిగి అదే కళాశాలలో లెక్చరర్ గా పనిచేసి అనంతరం ప్రైవేట్ ట్యూషన్లతో జీవితంలో ఎదిగానని వివరించారు. ఎన్నికల సమయంలో 80 వేల ఇళ్లకు వెళ్లినప్పుడు ఆర్థిక ఇబ్బందులతో చదువుకు దూరమవుతున్న పేద విద్యార్థుల పరిస్థితి తనను కలచివేసింది.. అందుకే వారికి నాణ్యమైన విద్య ను ఆస్తిగా అందిస్తానని మాటిచ్చానని తెలిపారు. ఆ సంకల్పంలో భాగంగానే వీఆర్సీని రూ.17 కోట్ల సీఎస్ఆర్ నిధులతో అంతర్జాతీయ ప్రమాణాలకు తీసుకొచ్చామని చెప్పారు. ప్రస్తుతం అక్కడ 1,100 మంది నిరుపేద విద్యార్థులకు ఉచితంగా ప్రవేశాలు కల్పించామని వెల్లడించారు. అదే స్ఫూర్తితో నగరం లోని మరో 14 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను దాతల సహకారంతో ఆధునీకరిస్తున్నామని మంత్రి తెలిపారు. వక్ఫ్ బోర్డు స్థలంలో రూ.20 కోట్ల సీఎస్ఆర్ నిధులతో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఇంటర్నేషనల్ స్కూల్‌ను స్విమ్మింగ్ పూల్‌తో నిర్మిస్తున్నా మని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నారాయణ విద్యాసంస్థల మెటీరియల్‌ను ఉచితంగా అందించి ఆగస్టు 1 నుంచి ఐఐటీ ఫౌండేషన్ శిక్షణ ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. మంత్రి నారాయణ కుమార్తె సింధుర, మరో కుమార్తె పొంగూరు షరణి మాట్లాడుతూ రెండో విడతలో మరో 3 వేల సైకిళ్లు పంపిణీ చేస్తామని తెలిపారు. ౦



ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హిమాన్ష శుక్లా, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మేయర్ పొట్లూరి సుజాత, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడి, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, నెల్లూరు మున్సిపల్ కమిషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్, మంత్రి సతీమణి పొంగూరు రమాదేవి, పునీత్, గంటా రవితేజ, నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయ భాస్కర్‌రెడ్డి, రాష్ట్ర సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనూరాధ, సంతపేట ఆంజనేయస్వామి ఆలయ చైర్‌పర్సన్ విజేతారెడ్డి, నగర టీడీపీ అధ్యక్షుడు మామిడాల మధు, టీడీపీ నాయకులు జహీర్, బాలాజీ, తిరుమల నాయుడు, కిన్నెర మాల్యా ద్రి, మొయినుద్దీన్, కర్తం ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతిగా కలాం సేవలు ఆదర్శం

## టీడీపీ కేంద్ర కార్యాలయంలో అబ్దుల్ కలాంకు ఘన నివాళులు



మంగళగిరి(చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మె ల్సీలు వేపాడ చిరంజీవి, కంచర్ల శ్రీకాంత్, భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పర్చూరి అశోక్‌బాబు, శాఫ్‌చైర్మన్ అనిమిని రవినాయుడు, వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ పాల్గొని కలాం చిత్రపటానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజ ఘటించారు. ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి మాట్లాడుతూ భారత రక్షణ రంగానికి ఆయన చేసిన అసమాన సేవల కారణంగా 'మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా'గా పిలుచుకుం టోందని కొనియాడారు. ప్రభుత్వమి చ్చిన జీతంలో కూడా కొంత మొత్తాన్ని మిగిల్చి తిరిగి ప్రభుత్వానికే అప్పగించిన ఆయన నైతిక విలువలు, నిజాయితీ, నిబద్ధత ప్రజా జీవితంలో ఉన్న ప్రతి ఒక్కరికీ ఆదర్శం.రాష్ట్రపతిగా పాటించిన అత్యున్నత విలువలు ఆ పదవిని అధి రోహించాలనుకునే ప్రతిఒక్కరికీ ఒక రోల్ మోడల్‌గా నిలిచాయని పేర్కొన్నా రు. గొప్ప సైంటిస్ట్‌గా, భారత ప్రథమ పౌరుడిగా ఉన్నా నిత్యం ఉపాధ్యాయుడి గానే ఉండాలని తపించారు.. పాఠశాల లైనా,యూనివర్సిటీలైనా పిల్లల మధ్యకు వెళితే వారితో మమేకమై కొత్త విషయాలు నేర్పేవారు. చివరికి తన జీవిత చరమాంకంలో కూడా విద్యార్థు లకు పాఠం చెబుతూనే తనువు చాలిం చారని, ఇది దేశంలోని లక్షలాది మంది ఉపాధ్యా యులకు గొప్ప ఆదర్శమని తెలిపారు. "కలలు కనండి..ఆ కలలను సాకారం చేసుకోవడానికి నిరంతరం ప్రయత్నించండి" అని ఆయన ఇచ్చిన పిలుపు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, మోటివేటర్లకు గొప్ప మార్గదర్శకంగా నిలిచిందని ప్రశంసించారు.

### కలాం వ్యక్తిత్వం అత్యంత గొప్పది

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ పర్చూరి అశోక్‌బాబు మాట్లాడు తూ భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం దేశ అత్యు న్నత రాష్ట్రపతి పదవిలో కూర్చో బెట్టడం లో తెలుగుదేశం పార్టీ, చంద్రబాబు చారిత్రాత్మక పాత్ర పోషించారని పేర్కొన్నారు. నాడు ఒక సైంటిస్ట్‌ను రాష్ట్రపతి చేయడం ఏమిటని పలువురు సందేహాలు వ్యక్తం చేశారని గుర్తు చేశారు. అయితే కలాం వ్యక్తిత్వం అత్యంత గొప్పది.. మేం తీసు కున్న నిర్ణయంసరైనదని నిరూపించి తీరుతాం అని రాష్ట్రపతి పీఠంపై కూర్చోబెట్టిన ధీశాలి నారా చంద్రబాబు అని కొనియా డారు. పదవిలో ఆయన పాటించిన విలువలు యావత్‌ప్రపంచ ప్రజాస్వామ్య వ్యవస్థకే ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు. ఆయన లోని నిజాయితీ, ప్రతిభ, అత్యున్నత నైతిక విలువల పట్ల ఉన్న కట్టుబాటుకు గౌరవమిస్తూ రాష్ట్రపతి పదవిని ఇవ్వడం ఈ దేశం చేసుకున్న అదృష్టమని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మీడియా కోఆర్డినేటర్ దారప నేని నరేంద్రబాబు, దాసరి రాజా మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# అభివృద్ధి, సంక్షేమంతో ప్రగతి పథం

- రెండేళ్లలోనే కొండపి నియోజకవర్గంలో
- రూ.500 కోట్లకు పైగా అభివృద్ధి పనులు
- సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తున్నాం
- ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం
- రాష్ట్రానికి గొడ్డలి పార్టీ ప్రమాదకరం
- అభివృద్ధి కొనసాగాలంటే కూటమిని ఆశీర్వదించాలి
- మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి
- కొండపి మండలంలో ఇంటింటి ప్రచారం



కొండపి(చైతన్యరథం): అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా కొండపి మండలం రేగులగడ్డపాలెంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల అభివృద్ధి, సంక్షేమంపై సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని మంత్రి ప్రజలకు వివరించారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన సాగిస్తున్నారు. రెండేళ్లలోనే కొండపి నియోజకవర్గంలో రూ.500 కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేశాం. చెప్పిన మాట ప్రకారం సూపర్‌సిక్స్ హామీలు అమలు చేస్తున్నాం. ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా అందరికీ తల్లికి వందనం ఇస్తున్నాం. అన్నదాత సుఖీభవతో రైతులకు ప్రతి ఏటా రూ.20 వేల ఆర్థికసాయం అందజేస్తున్నాం. దీపం, స్త్రీ శక్తి పథకాలతో అక్కచెల్లెమ్మలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాం. చెప్పిన మాట ప్రకారం పింఛన్లు పెంచాం, దేశంలోనే పెద్ద మొత్తంలో పింఛన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. మెగా డీఎస్సీతో 16 వేల టీచర్ ఉద్యోగాలు భర్తీ చేశాం. రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు తీసుకొచ్చి యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాం. రాష్ట్రానికి గొడ్డలి పార్టీ ప్రమాదకరం, రాష్ట్రంలో అభివృద్ధి నిరంతరం కొన సాగాలంటే కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు సుస్థిర కాలం ఆశీర్వదించాలని కోరారు.

# ప్రధాని పర్యటన ఏర్పాట్లపై సమీక్ష

**పాల్గొన్న బీసీ జనార్దన్‌రెడ్డి, కొండపల్లి శ్రీనివాస్**



విజయనగరం(చైతన్యరథం): ప్రధాని పర్యటన సన్నాహక ఏర్పాట్ల పర్యవేక్షణ కోసం విజయనగరం కూటమి నాయకులతో సోమ వారం మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సమీక్షించారు. జన సమీకరణ, భోజన, తాగునీటి ఏర్పాట్లు, రవాణా సౌకర్యం, వంటి అంశాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. సభకు వచ్చే వారికి ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. కూటమి నాయకులంతా సమష్టిగా పని చేసి సభను విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్, స్థానిక ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, మారిటైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## బొబ్బిలిలో ఇంటింటికీ తెలుగుదేశం

బొబ్బిలి 29వ వార్డులో నిర్వహించిన ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు. బొబ్బి లి ఎమ్మెల్యే ఆర్.వి.ఎస్.కె.కె.రంగారావు ఆయనతో ఉన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లలో సాధించిన విజయాలను ఇంటిం టికి తిరిగి కరపత్రాలను అందజేశారు. వర్షంలో సైతం ఇళ్లకు వెళ్లి రెండేళ్ల పాలనపై వివరించారు. అనంతరం బొబ్బిలి కోటను సందర్శించి బొబ్బిలి యుద్ధంలో ఉపయోగించిన యుద్ధ పరిక రాలు పరిశీలించారు. ఎమ్మెల్యే రంగారావు బొబ్బిలి రాజుల వారసత్వం, గొప్పతనాన్ని మంత్రికి వివరించారు.

# పొగాకు రైతుకు కొత్త ఊపిరి!



వ్యవసాయం జూదంలాంటిది. రైతు శ్రమించి పంట పండించినా, దాన్ని అమ్ముకునేటప్పుడు మార్కెట్ మాయాజాలం ముందు నిస్సహాయుడిగా మిగిలిపోయే దుస్థితి తరచూ ఎదురవుతుంది. ముఖ్యంగా పొగాకువంటి వాణిజ్య పంటలు అంతర్జాతీయ మార్కెట్ ఒడిదుడుకులకు అత్యంత సున్నితంగా స్పందిస్తాయి. ఎగుమతి డిమాండ్‌లో మార్పులు, అంతర్జాతీయ కొనుగోలుదారుల వైఖరిలో మార్పులు, సీజన్‌వారీ ధరల హెచ్చుతగ్గులు... ఇవన్నీ ఆంధ్రప్రదేశ్‌లోని లక్షలాది పొగాకు రైతుల జీవితాలపై ప్రత్యక్ష ప్రభావం చూపుతాయి. ఇటీవలి కాలంలో అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడం, కొనుగోళ్లలో మందగమనం కారణంగా రాష్ట్రంలోని పొగాకు రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర దక్కకపోతే వచ్చే నష్టం, అప్పులు, కుటుంబ జీవనోపాధిపై పడే ప్రభావం రైతు కుటుంబాలను కుంగదీస్తాయి. ఇలాంటి కీలక తరుణంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న చొరవ, కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం జరిపిన సంప్రదింపులు రైతన్నలకు కొత్త భరోసానిచ్చాయి. పంట పండించడం రైతు చేతిలో ఉంటుంది, కానీ పంటకు తగిన ధర లభించేలా చూడటం ప్రభుత్వ బాధ్యతనే సూత్రాన్ని ఆచరణలో చూపుతూ, రాష్ట్ర ప్రభుత్వం మరోసారి రైతు పక్షపాత వైఖరిని నిరూపించుకుంది.

రెండు రోజుల క్రితం కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి, డైరెక్టర్ ముఖ్యమంత్రిని కలిసి పొగాకు రైతుల పరిస్థితిని సమీక్షించారు. సీఎం సూచనల మేరకు కేంద్ర ప్రతినిధులు రాష్ట్రంలోని పొగాకు కొనుగోలుదారులతో సమావేశమై, రైతులకు మేలు జరిగే మార్గాలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం వివిధ ప్రతిపాదనలను క్షుణ్ణంగా పరిశీలించి, రైతు అనుకూల నిర్ణయాలను ఖరారు చేశారు. ఈ ప్రక్రియ మొత్తాన్ని ముఖ్యమంత్రి స్వయంగా టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుతో పాటు వ్యవసాయ, మార్కెటింగ్ శాఖలు, టొబాకో బోర్డు అధికారులు పాల్గొన్నారు. ఒక పంట సమస్యపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, సంబంధిత శాఖల అధికారులు ఇంత సమన్వయంతో, వేగంగా స్పందించడం ప్రశంసనీయ విషయం. రైతు సమస్యను రాజకీయ ప్రయోజనాల కోణంలో కాకుండా, జీవనోపాధి సమస్యగా చూసినప్పుడే ఇలాంటి సమష్టి కృషి సాధ్యమవుతుంది.

ఈ సంప్రదింపుల ఫలితంగా తీసుకున్న నిర్ణయాలు రైతులకు నిజమైన ఊరటనిచ్చేలా ఉన్నాయి. పొగాకు రైతులకు ధరల లోటు భర్తీ కింద కిలోకు రూ.20 చొప్పున ఆర్థిక సహాయం అందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించాయి. ఈ పథకం అమలుకు అయ్యే మొత్తం రూ.188 కోట్లను ఇరు ప్రభుత్వాలు సంయుక్తంగా భరించేందుకు అంగీకరించాయి. ఇది -వేలాది పొగాకు రైతు కుటుంబాలకు ప్రత్యక్షంగా అందే ఆర్థిక ఊరట. దీంతోపాటు 94 మిలియన్ కిలోల పొగాకు కొనుగోళ్లకు మద్దతు ఇవ్వాలని కూడా నిర్ణయించడం విశేషం. ఇంత భారీ పరిమాణంలో పంటకు మార్కెట్ మద్దతు లభించడంవల్ల, రైతులు తమ దగ్గరున్న పొగాకు నిల్వలను నష్టపోకుండా విక్రయించుకునే వీలు కలుగుతుంది. మార్కెట్‌లో కొనుగోళ్లు నిలిచిపోయినా, మందగించినా అది రైతుకు ఎంత నష్టదాయకమో అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో భారీ కొనుగోళ్లకు హామీ ఇవ్వడం ద్వారా మార్కెట్‌లో విశ్వాసాన్ని పునరుద్ధరించే ప్రయత్నం జరిగింది.

గిట్టుబాటు ధరల విషయంలో కూడా ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం గమనార్హం. బ్రైట్ రకం పొగాకు కిలోకు రూ.240, మీడియం రకం రూ.190, లో గ్రేడ్ పొగాకు రూ.110 కంటే తగ్గకుండా కొనుగోళ్లు జరగాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ ధరలకు అనుగుణంగా మార్కెట్‌లో కొనుగోళ్లు సజావుగా సాగేలా పర్యవేక్షించాలని సంబంధిత శాఖలకు స్పష్టమైన సూచనలిఇచ్చారు. కేవలం నిర్ణయాలు ప్రకటించి ఆగిపోకుండా, వాటి అమలును పర్యవేక్షించే బాధ్యతను కూడా ప్రభుత్వం స్వీకరించడం.. కార్యాచరణలో కనిపించే ప్రత్యేకత. వివిధ రకాల పొగాకుకు వేర్వేరు కనీస ధరలు నిర్దేశించడంవల్ల, నాణ్యతను బట్టి పంటకు తగిన విలువ దక్కేలా చూసే ప్రయత్నం జరిగింది. ఇది కేవలం రైతుకు తాత్కాలిక ఊరట మాత్రమే కాదు, దీర్ఘకాలంలో పొగాకు సాగుపై రైతుల విశ్వాసాన్ని నిలబెట్టే చర్య కూడా.

పంట పండించడం రైతు వంతైతే, దానికి గిట్టుబాటు ధర కల్పించడం పాలకుల బాధ్యత అనే స్పృహతో వ్యవహరించడమే సుపరిపాలనకు నిదర్శనం. అంతర్జాతీయ మార్కెట్ సంక్షోభ సమయంలో పొగాకు రైతులకు అండగా నిలిచేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి తీసుకున్న ఈ నిర్ణయం, రైతు సంక్షేమంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చూపుతున్న నిబద్ధతకు మరో నిదర్శనం. రూ.188 కోట్ల ఆర్థిక సహాయం, 94 మిలియన్ కిలోల పొగాకు కొనుగోళ్లకు మద్దతు, రకాలవారీగా కనీస ధరల నిర్దేశన... ఇవన్నీ కలిసి రైతు జీవితంలో స్థిరత్వాన్ని నింపే చర్యలు. ఇలాంటి సమయోచిత నిర్ణయాలే ప్రభుత్వం-రైతు మధ్య నమ్మకాన్ని బలపరుస్తాయి, రాబోయే సీజన్లలో కూడా పొగాకు సాగుపై రైతులకు ధైర్యాన్నిస్తాయి. పంటకు ధర, రైతుకు ఆదాయం అనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుండటం హర్షణీయం. ఇలాంటి రైతు అనుకూల విధానాలు మున్ముందు మరిన్ని పంటలకు, మరింత విస్తృత స్థాయిలో వర్తింపజేస్తే, రాష్ట్ర వ్యవసాయ రంగం మరింత పటిష్టంగా నిలబడటం ఖాయం.

**- మహాదేవ**

చైతన్యరథం

# డీఎస్సీపై గొడ్డలి పార్టీ అబద్ధాలు

- ధర్నా చేస్తే వారిని నిరుద్యోగులు ఛీకొడతారు
- గత ప్రభుత్వంలో డీఎస్సీ వేయకుండా మోసగించారు
- ఎందుకు వేయలేదో వైసీపీ నేతలు జగన్‌నే అడగాలి
- డీఎస్సీపై బొత్స కామెంట్లు వెనక్కు తీసుకోవాలి
- ఉపాధ్యాయ ఉద్యోగాల సృష్టికర్త చంద్రబాబు
- 9 డీఎస్సీలతో 1.80 లక్షల ఉద్యోగాలు భర్తీ
- భోగాపురం ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధం
- మంత్రి కొండపల్లి శ్రీనివాస్



విజయనగరం(చైతన్యరథం): గొడ్డలి పార్టీ అవాస్తవాలతో కూట మి ప్రభుత్వాన్ని బద్నాం చేస్తూ, యువతలో అపోహలు సృష్టించేందుకు ప్రయత్నిస్తోందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ విమర్శించారు. డీఎస్సీపై వైసీపీ నేతల ఆరోపణలు, మంగళవా రం తలపెట్టిన ధర్నా నేపథ్యంలో మంత్రి విజయనగరంలోని తన క్యాంప్ కార్యాలయంలో సోమవారం విలేకర్ల సమావేశం నిర్వ హించారు. సమైక్యాంధ్రలోనూ, నవ్యాంధ్రలోనూ ఉపాధ్యాయ ఉద్యోగాల సృష్టికర్త అంటే చంద్రబాబు ఒక్కరే అని.. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 9 డీఎస్సీలతో 1.80 లక్షలకు పైగా ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేశారని మంత్రి కొనియాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక మెగా డీఎస్సీపై తొలి సంతకం పెట్టి ఆరు నెలల్లోనే 16 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసిన ఘనత కూడా చంద్రబాబుకే దక్కిందన్నారు. డీఎస్సీపై వైసీపీ ప్రభుత్వం 230కి పైగా కేసులు వేసినా ప్రభుత్వం ఆన్సర్ షీట్లు, ఫలితాలు, ఎంపిక అన్ని విషయాలు ఆన్‌లైన్‌లో పొందుపరిచి తన పారదర్శకత నిరూపించుకుందన్నారు. గత ప్రభుత్వం 8 వేల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేక నిరుద్యోగులు, యువతను మోసం చేసిందని దుయ్యబట్టారు. ఐదేళ్ల పాలనలో ఒక్క డీఎస్సీ నిర్వహించని జగన్‌ను వైసీపీ నేతలు ఎందుకు ప్రశ్నించడం లేదని మంత్రి వైసీపీ నేతలకు చురకలు అంటించారు. కూటమి ప్రభుత్వం వచ్చాకే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డులు వస్తున్నాయని.. ఈ ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలల విద్య ఏ స్థాయిలో ఉందో చెప్పేందుకు నిదర్శనమని పేర్కొన్నారు.

### బొత్స కామెంట్లపై చురకలు

డీఎస్సీపై బొత్స కామెంట్లకు మంత్రి కొండపల్లి చురకలు అంటించారు. గతంలో విద్యాశాఖా మంత్రిగా పనిచేసిన బొత్స గౌరవ ప్రదంగా తన స్థాయికి తగినట్టుగా మాట్లాడాలని హితవు పలికారు. వోక్స్‌వ్యాగన్ లావాదేవీలతో బొత్స రాష్ట్రానికి పెద్ద మచ్చ తేవడంతోనే ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు మహారాష్ట్రకు వెళ్లింద ని విమర్శించారు. జిల్లాలో 583 మందికి గత డీఎస్సీలో ఉపాధ్యా య ఉద్యోగాలు వచ్చాయని.. డీఎస్సీ పరీక్ష ఎంత పారదర్శకంగా జరిగిందో బొత్స ఆ ఉపాధ్యాయులను అడిగితే చెపుతారన్నారు.

బొత్స తక్షణమే డీఎస్సీపై చేసిన కామెంట్లను వెనక్కు తీసుకో వాలని.. మంగళవారం వైసీపీ ధర్నా చేస్తే ఉపాధ్యాయులు, నిరుద్యోగులు వాళ్లనే ఛీ కొడతారని తెలిపారు. గత ప్రభుత్వంలో ఒక్క డీఎస్సీ పరీక్ష కూడా ఎందుకు నిర్వహించలేదన్న ప్రశ్నకు బొత్స ఏమని సమాధానం చెపుతారని ప్రశ్నించారు. అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ హరిత విమానాశ్రయం ప్రారంభో త్సవానికి అన్ని ఏర్పాట్లు సిద్ధమయ్యాయని తెలిపారు. ఎయిర్‌పోర్ట్ భూసేకరణ నిర్వాసితులకు సంబంధించిన 20 కేసులు వైజాగ్ ట్రైబ్యునల్ (వైజాగ్) పరిధిలో ఉండగా..ఆ సమస్యలు వేగంగా పరిష్కారమవుతాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే హైకోర్టులోని 50 కేసులను కూడా త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# కార్పొరేట్ కంటే ఎంజేపీ సీట్లకే డిమాండ్

- బీసీల విద్యకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం
- రాష్ట్రంలో కొత్తగా 10 బీసీ గురుకులాలు
- 6 బాలికల గురుకుల పాఠశాలల అప్ గ్రేడ్
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- గిద్దలూరు బీసీ బాలుర గురుకుల పాఠశాల ప్రారంభం



గిద్దలూరు(చైతన్యరథం): బీసీల విద్యకు కూటమి ప్రభుత్వం అధికప్రాధాన్యమిస్తోందని, దీనిలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేస్తు న్నామని మంత్రి ఎస్.సవిత తెలిపారు. దీనిలో భాగం గా కొత్తగా 10బీసీ గురుకులాలను ప్రారంభించామని, ఆరు బాలిక గురుకుల పాఠశాలలను జూనియర్ కళా శాలలుగా అప్ గ్రేడ్ చేశామని తెలిపారు. మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకులాల సీట్లకు కార్పొరేట్ సీట్ల కంటే డిమాండ్ అధికంగా ఉందన్నారు. బీసీలు అధికంగా ఉన్న చోట గురుకులాలు ఏర్పాటు చేస్తున్నా మన్నారు. గిద్దలూరు పట్టణంలో కొత్తగా ఏర్పాటు చేసిన ఎంజేపీ బాలుర గురుకుల పాఠశాలను స్థానిక ఎమ్మెల్యే అశోక్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీతతో కలిసి మంత్రి సవిత సోమవా రం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడు తూ విద్యతోనే సమాజాభివృద్ధి అని నమ్మినవ్యక్తి సీఎం చంద్రబాబు. ముఖ్యంగా బీసీలు విద్యలో రాణిస్తే అన్ని రంగాల్లోనూ ముందంజ వేయగలరని భావించారు. అందుకే రాష్ట్ర వ్యాప్తంగా ఎంజేపీ బీసీ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నా మన్నారు. ఈ ఏడాది కొత్తగా పది బీసీ గురుకులాలను ఏర్పాటు చేశామన్నారు. అందులో వెనుకబడిన ఉత్తరాంధ్రలో అయిదు, రాయలసీమలో మరో అయిదు గురుకులాలు ఏర్పాటు చేశామ న్నారు. దీనిలో భాగంగా గిద్దలూరులో ఎంజేపీ బాలుర గురుకుల పాఠశాలను ప్రారంభించినట్లు చెప్పారు. ప్రస్తుతం తాత్కాలిక భవనంలో అన్ని మౌలిక సదుపాయలతో ఎంజేపీ బాలుర గురు కుల పాఠశాలను ఏర్పాటు చేశాం. రూ.50 కోట్లతో శాశ్వత భవన సదుపాయాన్ని కల్పిస్తామని.. త్వరలో పనులు ప్రారంభించ నున్నట్లు తెలిపారు.

# పాలకొల్లులో ఇంటింటికి తెలుగుదేశం

- రెండేళ్ల విజయాలపై ప్రచారం
- పాల్గొన్న మంత్రి నిమ్మల రామానాయుడు



పాలకొల్లు(చైతన్యరథం): కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనపై ఇంటింటికీ ప్రచార కార్యక్రమం పాలకొల్లులో జరిగింది. మంత్రి నిమ్మల రామానాయుడు పాల్గొని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజలకి వివరించారు. గొడ్డల పార్టీ ఐదేళ్ల విధ్వంస పాలనకు, విముక్తి జరిగి రెండేళ్లు పూర్తయినందున ప్రజల సంతోషంగా ఉన్నారు. నేడు కూటమి ప్రభుత్వం వికాసం వైపు పరుగులు పెడుతుంది. అభివృద్ధి సంక్షేమ పథకాల అమలపై ప్రజలు పూర్తి సంతృప్తిని వ్యక్తం చేస్తూ బ్రహ్మరథం పడుతున్నారు. గొడ్డలి పార్టీ పాలనలో పెన్షన్ వెయ్యి రూపాయలు పెంచేందుకు ఐదేళ్లు పట్టగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెంచింది. దివ్యాంగులకు ఐదేళ్ల లో ఒక్క రూపాయి కూడా పెంచని మానవత్వం లేని వ్యక్తి జగన్.

కూటమి ప్రభుత్వం మొదటి నెలలోనే రూ.3 వేలు నుంచి రూ.6 వేలు, రూ.10 వేలు, రూ.15 వేలు చొప్పున పెంచి అందించింది. కుటుంబంలో చదువుకునే పిల్లలందరికీ అమ్మఒడి 13 వేలు చొప్పున ఇస్తామని చెప్పిన జగన్ ఒక్కరికి ఇచ్చి మిగిలిన వారిని రోడ్డున పడేశాడు. కూటమి ప్రభుత్వం కుటుంబంలో ఎంతమంది చదువుకుంటే అందరికీ రూ.13 వేలు చొప్పున అందిస్తున్నాం. ప్రతి సంవత్సరం డీఎస్సీ, మెగా డీఎస్సీ అని చెప్పిన జగన్ మాట తప్పి ఒక్క టీచర్ పోస్టును భర్తీ చేయలేకపోయాడు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి యాడాదిలోనే డీఎస్సీ నిర్వహించి 16 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసింది. ఐదేళ్ల గొడ్డలి పార్టీ పాలనకు, రెండేళ్ల కూటమి పాలనకు ప్రజలు తేడా గమనించి కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు.

# ఆత్మకూరులో ఇంటింటికి కూటమి విజయాలు

**ముస్తాపురం దళితవాడ నుంచి కార్యక్రమానికి శ్రీకారం**

**పాల్గొన్న మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి**

ఆత్మకూరు(చైతన్యరథం): రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో సాధించిన అభివృద్ధి, సంక్షేమ విజయాలను ప్రజలకు నేరుగా వివరించేందుకు చేపట్టిన 'ఇంటింటికి కూటమి ప్రభుత్వ సంక్షేమ విజయాలు' కార్యక్రమానికి ఆత్మకూరులో విశేష స్పందన లభించింది. దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారా యణరెడ్డి సోమవారం ఆత్మకూరు పట్టణంలోని ముస్తాపురం దళితవాడలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. మంత్రితో పాటు ఆయన కుమార్తె లీలా కైవల్య రెడ్డి, సీనియర్ నాయకుడు తాళ్లూరు గిరి నాయుడు, ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు. అనంతరం ముస్తాపురంలో రూ.34 లక్షల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్డు, సిమెంట్ డ్రైన్లను మంత్రి ప్రారంభించారు. రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# మెగా డీఎస్సీపై అభాండాలు వేస్తే ఊరుకోం

- యువత భవిష్యత్తుతో జగన్ ఆటలు
- గత ప్రభుత్వంలో సచివాలయ ఉద్యోగాల్లో వైసీపీ నేతలు అక్రమాలకు పాల్పడ్డారు
- గ్రూప్-1 పేపర్లు ప్రైవేటు వ్యక్తులతో దిద్దించారు
- ధైర్యముంటే వచ్చే అసెంబ్లీ సమావేశాలకు రావాలి
- నిరుద్యోగుల జీవితాలతో ఆడుకోవద్దు
- ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి

మంగళగిరి(చైతన్యరథం): పారదర్శకంగా జరిగిన మెగా డీఎస్సీపై అభాండాలు వేస్తే ఊరుకోమని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి వైసీపీ నేతలను హెచ్చరించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడు తూ.. మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో రాష్ట్ర విద్యావ్యవస్థలో మునుపెన్నడూ లేని విధంగా విప్లవాత్మక సంస్కరణలు అమలు వుతున్నాయని తెలిపారు. విద్యారంగాన్ని దేశంలోనే అత్యుత్తమం గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం పట్టుదలతో పనిచేస్తుంటే.. మంత్రి లోకేష్‌కి వస్తున్న ప్రజాదరణను తట్టుకోలేక గొడ్డలి పార్టీ నిరాధార ఆరోపణలతో అలజడులు సృష్టించేందుకు ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. పాఠశాల విద్యను బలోపేతం చేసేందుకు 16,347 ఉపాధ్యాయ పోస్టులను అత్యంత పారదర్శకంగా భర్తీ చేశామని తెలిపారు. 'తల్లికి వందనం' పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ లబ్ధి చేకూర్చామని స్పష్టం చేశారు. 16 వేల పైచిలుకు ఉద్యోగాలు పొందిన అభ్యర్థు ల వివరాలు పబ్లిక్ డొమైన్‌లో ఉంచడం కూటమి ప్రభుత్వ పారదర్శకతకు నిదర్శనమని పేర్కొన్నారు.

### వైసీపీ పాలనలో ఇవిగో మీ అక్రమాలు

గత ప్రభుత్వంలో జీవో లను సైతం రహస్యంగా ఉంచిన వైసీపీ నాయకులు, ఈ రోజు పారదర్శకంగా చేపట్టిన మెగా డీఎస్సీపై అవాకులు చెవాకులు పేల్చడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వైసీపీ నాయకులు క్రీడా కోటాపై చేస్తున్న విమర్శలను తిప్పి కొడుతూ...గత వైసీపీ పాలనలో సచివాలయ



ఉద్యోగాల నియామకాల్లో వారు చేసిన అక్రమాలను ఆధారాలతో సహా బయటపెట్టారు. 2000 నుంచి 2012 మధ్య కాలానికి సంబంధించి సరైన తేదీలు, నెలలు, బ్యాకప్ సర్టిఫికెట్లు లేకుండా వందలాది ఉద్యోగాలు ఇచ్చిన ఘనత వైసీపీ దేనని విమర్శించా రు. గ్రూప్-1 పరీక్షల నిర్వహణలో డ్రైవర్లు, ప్రైవేటు వ్యక్తులతో పేపర్లు దిద్దించి 163 మంది అధికారుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిన చరిత్ర జగన్‌దేనని ధ్వజ మెత్తారు. 2006 కడప డీఎస్సీలో ఓఎంఆర్ షీట్లు మార్చి అక్రమాలకు పాల్పడి నందుకు నిరుద్యోగులకు జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. డీఎస్సీకి సంబంధించి వచ్చిన 33,000 గ్రీవెన్సులను క్షేత్రస్థాయి అధికారుల ద్వారా పరిష్కరించి ప్రతి అభ్యర్థికి లిఖితపూర్వక సమాధానం ఇచ్చామని తెలిపారు. కోర్టుల్లో వేసిన 200కి పైగా పిటిషన్లలోనూ ప్రభుత్వానికే అనుకూలంగా తీర్పులు వచ్చాయని, సరైన ఆధారాలు లేక వైసీపీ లాయర్లు హైకోర్టు డివి జన్ బెంచ్‌కు క్షమాపణలు చెప్పి పిల్ ఉపసంహరించుకున్నారని గుర్తుచేశారు. "నిరుద్యోగులను మోసం చేసిన వైఎస్ జగన్ ఇంటి ముందే ప్రతిపక్షాలు ధర్నాలు చేయాలి. ధైర్యముంటే వచ్చే అసెంబ్లీ సమావేశాలకు వచ్చి చర్చించండి. తాడేపల్లి నివాసం, బెంజ్ సర్కిల్, పులివెందుల లేదా ఎక్కడైనా చర్చకు మేము సిద్ధమని సవాలు విసిరారు. "తప్పులెన్నువారు తమ తప్పులెరుగరు" అన్న వేమన పద్యం వైసీపీ నాయకులకు సరిగ్గా సరిపోతుందని వ్యాఖ్యా నించారు. లోకేష్ ఇమేజ్‌ను దెబ్బతీయాలని చూస్తే ప్రజలు నమ్మర ని, నిరుద్యోగ యువత జీవితాలతో రాజకీయాలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

# గొడ్డలి పార్టీలో మహిళలకు రక్షణ లేదు

- జోగి కుటుంబంలో ఘటనే ఇందుకు నిదర్శనం
- కోడలికి వేధింపులపై సమగ్ర విచారణ జరిపించాలి
- ఆ పార్టీ నేతల ఇళ్లలో కూడా భయంతో ఉన్నారు
- జగన్‌రెడ్డి ఈ వ్యవహారంపై ఎందుకు స్పందించలేదు
- టీడీపీ నాయకురాలు అచంట సునీత

మంగళగిరి(చైతన్యరథం): మాజీ మంత్రి జోగి రమేష్ కుటుం బంలో చోటుచేసుకున్న ఘటన వైసీపీ లో మహిళలకు రక్షణ లేదనే విషయాన్ని మరోసారి రుజువు చేసిందని టీడీపీ నాయకురాలు అచంట సునీత పేర్కొన్నారు.మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాల యంలో సోమవారం మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ మహిళలకు వైసీపీలోనే కాకుండా ఆ పార్టీ నాయకుల ఇళ్లలో కూడా రక్షణలేదని ఆరోపిం చారు. వైసీపీని "జేసీపీ" (జగన్ క్రిమి నల్ పార్టీ)గా అభివర్ణించారు. ఆ పార్టీలో మహిళలను వేధించే, అసభ్యంగా ప్రవర్తించే వ్యక్తులకే ప్రాధాన్యం లభిస్తోం దని విమ ర్శించారు. గతంలో పలువురు వైసీపీ నాయకులు మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించిన ఘటనలను ప్రజలు చూశారు. ప్రజా ప్రతినిధులుగా ఉన్నప్పటికీ మహిళలపై వారు వ్యవహరించిన తీరు రాష్ట్ర ప్రజలకు తెలుసు. సొంత తల్లి, చెల్లికి కూడా గౌరవం ఇవ్వలేని వ్యక్తి మహిళల గురించి మాట్లాడ టం విడ్డూరంగా ఉందన్నారు. అదే సంస్కృతి మాజీ మంత్రి జోగి రమేష్ కుటుం బంలోనూ కనిపిస్తోందని మండిపడ్డారు.

### మద్యం కుంభకోణం నుంచి మళ్లించేందుకు ప్రమాణాలు

జోగి రమేష్ కోడలు ఇబ్రహీంపట్నం పోలీసు స్టేషన్‌లో తన భర్తతో పాటు అత్త, మామ, మరిది, ఆడపడుచు సహా 11మందిపై గృహహింస, వేధింపుల ఆరోపణలతో ఫిర్యాదు చేశారని తెలిపారు. ఈ వ్యవ హారంపై జగన్‌రెడ్డి ఇప్పటివరకు ఎందుకు స్పందించ లేదని ప్రశ్నించారు. మద్యం కుంభకోణంపై వచ్చిన ఆరోపణల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే జోగి రమేష్ గతంలో కనకదుర్గమ్మ సాక్షిగాహారతి కర్పూరం వెలిగించి ప్రమాణాలు చేశారు.. ఇప్పుడు ఏడాది తిర గకముందే ఆయన కుటుంబ వ్యవహారాలు బయట పడుతున్నాయని వ్యాఖ్యానించారు. అమ్మవారి సాక్షిగా తానుఎలాంటి తప్పుచేయలేదని చెప్పిన వ్యక్తి ఇంట్లోనే కోడలు తీవ్ర ఆరోపణలతో బయటకు రావడం యాదృచ్ఛికం కాదన్నారు. జోగి రమేష్ తనపై ఉన్న మద్యం కుంభకోణం ఆరోపణల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే తన ఇంటిపై దాడి జరి గిందంటూ బాంబు డ్రామాలు సృష్టించారని పేర్కొన్నారు.

### వివాహానికి ముందే రూ.5 కోట్ల కట్నం డిమాండ్

జోగి రమేష్ కుమారుడి వివాహానికి ముందే రూ.5 కోట్ల కట్నం, 20 వేల మంది అతిథులతో అత్యంత వైభవంగా పెళ్లి నిర్వహిం చాలనే షరతులు పెట్టారని, భారీ మొత్తంలో బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారని తెలిపారు. అంతేకాకుండా పెళ్లి మాటలు ప్రారంభమైన పది రోజుల్లోపే వివాహం జరగాలని నిబంధనలు విధించారు.. ఈ షరతులపై అభ్యంతరం వ్యక్తం చేసినా జోగి రమేష్ కుమారుడు తాను బాగా చూసుకుంటానని నమ్మించి వివాహం చేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు.

### నమ్మించి పెళ్లి..మతం మారాలని వేధింపులు

ఆ వివాహానికి అప్పటి ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి కూడా హాజరయ్యారు. వివాహం తర్వాత పరిస్థితి పూర్తిగా మారిపో యింది. హిందూ సంప్రదాయాల ప్రకారం పూజలు చేసుకునే కోడలిపై క్రైస్తవ మతం లోకి మారాలని ఒత్తిడి తెచ్చారు. మతం మారేందుకు నిరాకరిస్తే చంపేస్తామని బెదిరించారని బాధితురాలు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. అలాగే బాధితురాలు తన గదిలో దేవుడి ఫొటో పెట్టుకుని పూజలు చేస్తుంటే అగర బత్తుల వాసనపై కూడా అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆమె మత విశ్వాసాలను అవమానించేలా జోగి రమేష్ కుటుంబసభ్యులు ప్రవర్తించారు. మహిళల సంక్షేమం, మహిళల గౌరవం గురించి గొప్పలు చెప్పుకునే వైసీపీ..తమ సొంత నాయకుల ఇళ్లలో మహి ళల పరిస్థితి ఏమిటో ఈ ఘటన ద్వారా రాష్ట్ర ప్రజలకు స్పష్టమైంది. "మహిళలకు మేమే ఎక్కువ గౌరవమిస్తాం అని చెప్పుకునే వైసీపీ నాయకులు ఈ ఘటనపై ఎందుకు స్పందిం చడం లేదని ప్రశ్నించారు.

### రెండేళ్లుగా చిత్రహింసలు.. చంపుతామని బెదిరింపులు

దాదాపు రెండేళ్లుగా బాధితురాలిని చిత్రహింసలకు గురిచేశారు. గదిలో బంధించి కొట్టడం, మానసికంగా వేధించడం, బయటకు వెళ్లకుండా అడ్డుకోవడం వంటి ఆరోపణలు ఫిర్యాదులో పేర్కొ న్నారు. తనపై జరుగుతున్న వేధింపులను బయటపెడితే చంపే స్తామని..బాంబులు వేసి హత్య చేసి ప్రమాదంగా చూపించి అంతమొందిస్తామని బెదిరించారు. ఆమె తల్లిదండ్రులను కూడా భయభ్రాంతులకు గురిచేశారు. ఇలాంటి తీవ్రమైన ఆరోపణలు ఉన్నప్పటికీ జగన్‌రెడ్డి ఇప్పటివరకు ఒక్క మాట కూడా మాట్లాడక పోవడం ఆశ్చర్యకరం. తమ సొంత పార్టీ మాజీ మంత్రి కుటుం బంపై ఇంతటి ఆరోపణలు వచ్చినప్పుడు ఎందుకు మౌనం పాటిస్తోందని నిలదీశారు. ఇదేనా మహిళల పట్ల మీ చిత్తశుద్ధి? అని ఆమె ప్రశ్నించారు.



వరకట్నం కోసం సొంత కోడలిని వేధించడం ఎంత దుర్మార్గమో ప్రజలు గమనిస్తున్నారు. ఇలాంటి ఘటనలు జరుగుతున్నప్పుడు మహిళల సంక్షేమం గురించి మాట్లాడే హక్కు వైసీపీకి లేదని హితవుపలికారు. ఈ పరిణా మాలన్నింటినీ పరిశీలిస్తే వైసీపీ నాయకుల ఇళ్లలో కూడా మహి ళలకు రక్షణ లేదనే విషయం స్పష్టమవుతోందని వ్యాఖ్యానించారు.

### తాడేపల్లి ప్యాలెస్ పాత్ర ఉంది

మహిళల పట్ల పార్టీకి నిజంగా గౌరవం ఉంటే జోగి కుటుంబంపై వచ్చిన ఆరోపణలకు వెంటనే సమాధానం చెప్పాలి. పార్టీ అధికారికంగా స్పందించాలని డిమాండ్ చేశారు. జోగి రమేష్ కుటుంబ వ్యవహారంలో తాడేపల్లి ప్యాలెస్ పాత్ర ఉంది. ఈ వ్యవహారంపై పోలీసులు ఎలాంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా నిష్పక్షపాతంగా, సమగ్రంగా విచారణ జరపాలని కోరారు. జోగి రమేష్‌తో పాటు ఫిర్యాదులో పేరున్న 11 మంది కుటుంబ సభ్యులపై సమోదైన కేసును అత్యంత పారదర్శకంగా విచారించాలని డిమాండ్ చేశారు. దోషులెవరో నిర్ధారించి వారికి తగిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళలపై ఎలాంటి అన్యాయం జరిగినా తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని, బాధితురాలికి న్యాయం జరిగే వరకు పార్టీ తరఫున పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలి

### వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు



అమరావతి(చైతన్యరథం): బంగాళాఖాతంలో తీవ్ర వాయు గుండంగా మారే అవకాశం ఉందని, మత్స్యకారులు అప్రమ త్తంగా ఉండాలని వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు. మత్స్యకారుల భద్రతే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం.. ఉత్తరాంధ్ర తీరంలోని మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేనప్పుడు మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని సూచించారు. మంగళవారం వరకు సముద్రంలోకి వేటకు వెళ్లకుండా మత్స్యకారులు సహ కరించాలని, అధికారుల సూచనలు తప్పక పాటించాలని కోరారు. మత్స్యకారుల ప్రాణరక్షణకు ప్రభుత్వం అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటోంది. సముద్రంలోకి వెళ్లే ముందు పడవల్లోని ట్రాన్స్ పాండర్లు, కమ్యూనికేషన్ పరికరాలు పనిచేస్తున్నాయో తనిఖీ చేసుకోవాలని సూచించారు.

# మెగా డీఎస్సీపై లోకేష్‌తో డిబేట్‌కు రావాలి

- తాడేపల్లి జగన్ నివాసం దగ్గరైనా సిద్ధం
- మెగా డీఎస్సీపై గొడ్డలి పార్టీ అబద్ధాలు నమ్మరు
- లోకేష్‌కు ఆదరణ ఓర్వలేక బురదజల్లుతున్నారు
- వైసీపీ నేతలు రాష్ట్రాన్ని దోచుకుతిన్న పందికొక్కులు
- ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ధ్వజం



మంగళగిరి(చైతన్యరథం): మెగా డీఎస్సీపై గొడ్డలి పార్టీ అబద్ధాల ప్రచారం చేస్తోందని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మండిపడ్డారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మెగా డీఎస్సీ 2025పై వైసీపీ చేస్తున్న అబద్ధాలకు కౌంటర్ ఇచ్చారు. మెగా డీఎస్సీపై ప్రతి ఒక్క నిరాధార ఆరోపణకు విద్యాశాఖ, శాప్ అధికారులు ఆధారాలతో సహా పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా మీడియాకు, ప్రజలకు ఇప్పటికే స్పష్టత ఇచ్చారని తెలిపా రు. అధికారులు నిజాలు తేల్చి చెప్పిన తర్వాత కూడా జగన్‌రెడ్డి బెంగళూరు నుంచి వచ్చి పసలేని ఆరోపణలతో ప్రెస్‌మీట్ పెట్ట డం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. వైసీపీ ఆరోపణల్లో నిజముంటే ఆధారాలతో తిరుపతి ప్రెస్‌క్లబ్‌కు రావాలని తాము సవాలు విసిరామని శ్రీకాంత్ గుర్తుచేశారు. తమ ఎమ్మెల్సీలు, శాప్ చైర్మన్ గంటల తరబడి ఎదురుచూసినా జగన్ రెడ్డి, వైసీపీ నేతలు పిల్లుల్లా జారిపోయారని విమర్శించారు.దమ్ముంటే రిపబ్లిక్ టీవీ లేదా ఏదైనా నేషనల్ కాంక్లేవ్‌లో నారా లోకేష్‌తో నేరుగా డిబేట్‌కు రావాలని, తాడేపల్లి జగన్ నివాసం వద్ద రౌండ్ టేబుల్ సమావేశానికి అయినా తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశా రు. నారా లోకేష్ నాయకత్వంలో ప్రభుత్వ పాఠశాల రూపురేఖలు మారిపోతున్నాయని చెప్పారు.

**కూటమి ప్రభుత్వంలో విద్యారంగానికి పూర్వవైభవం**

కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలను చూసి ఈ ఒక్క విద్యాసంవత్సరంలోనే 1,06,000 మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలు వదిలి ప్రభుత్వ బడుల్లో చేరారని వెల్లడించారు. 'తల్లికి వందనం' పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా సరే ప్రతిఒక్కరికీ రూ.15,000 చొప్పున 67 లక్షల మందికి లబ్ధి చేకూర్చిన ఘనత కూటమి ప్రభుత్వా నిదేనని కొనియాడారు. సన్న బియ్యం భోజనం, మిల్లెట్ చిక్కీలు, బ్యాగుల బరువు తగ్గించే సెమిస్టర్ విధానం, 2003 డీఎస్సీ టీచర్లకు ఓపీఎస్ పునరుద్ధరణ వంటి నిర్ణయాలతో విద్యాశాఖకు పూర్వ వైభవం వచ్చిందన్నారు. టీసీఎస్ ఐవోఎన్ ప్లాట్‌ఫామ్ ద్వారా అత్యంత పారదర్శకంగా 16,367 పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించామని తెలిపారు. రేయింబవళ్లు కష్టపడి ఉద్యోగాలు సాధించిన నిరుద్యోగులను, వారి తల్లిదండ్రుల త్యాగాలను వైసీపీ తన రాజకీయ లబ్ధి కోసం అవమానిస్తోందని మండిపడ్డారు. కోర్టుల్లో 240కి పైగా కేసులు వేసి, అక్కడ చివాట్లు తిని పారిపోయిన చరిత్ర వైసీపీదని దుయ్య బట్టారు. గతంలో గ్రూప్-1 పేపర్ల దిద్దించడంలో అక్రమాలకు పాల్పడ్డారు..మద్యం షాపుల ముందు టీచర్లను నిలబెట్టిన ఘనత జగన్‌దేనని మండిపడ్డారు. తమను తాము 'కాక్రోచ్'లతో పోల్చు కున్న జగన్‌రెడ్డి వ్యాఖ్యలపై స్పందిస్తూ వైసీపీ నేతలు కాక్రోచ్‌లు కాదని, రాష్ట్రాన్ని దోచుకు తిన్న పందికొక్కులని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పారదర్శకంగా జరుగుతున్న పరిపాలనను అడ్డు కోవాలని చూస్తే వైసీపీ నాశనం కాక తప్పదని స్పష్టం చేశారు.

# ప్రజా పంపిణీ ద్వారా స్టీమ్ రైస్ పంపిణీ



- రాష్ట్రంలో అమలుకు సన్నాహాలు
- 1000 మీ మార్టులకు సహకారం అందించండి
- కేంద్ర మంత్రిని కోరిన నాదెండ్ల మనోహర్

ఢిల్లీ: ప్రజాపంపిణీ వ్యవస్థలో ప్రజలకు స్టీమ్ రైస్ అందించడం ద్వారా వారికి పౌర సరఫరాల శాఖ సేవలను మరింత చేరువ చేయొచ్చని, దీనికి కేంద్ర పౌర సరఫరాల శాఖ సహకారం ఎంతో అవసరమని పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రెండు రోజుల ఢిల్లీ పర్యటనలో భాగంగా సోమ వారం ఆయన ఢిల్లీలో కేంద్ర పౌర సర ఫరాల మంత్రి ప్రహ్లాద్ జోషితోపాటు శాఖ ఉన్నతాధికారులను వరుసగా కలిశారు. నేషనల్ కోఆపరేటివ్ కన్స్యూమర్స్ ఫెడరేషన్ (ఎన్సీసీఎఫ్) ఎండీ శ్రీమతి అనీస్ జోసఫ్‌ని కలిసి రాష్ట్రంలో 1000 మీ మార్టుల ఏర్పాటుపై తగిన సహకారం కోరుతూ ఎంఓయూ చేసుకున్నారు. అనం తరం కేంద్ర వినియోగదారుల వ్యవహా రాలు,ఆహార,ప్రజాపంపిణీశాఖ జాయింట్ సెక్రటరీ రవిశంకర్, పాలసీ అండ్ ఎఫ్‌సీఐ జాయింట్ సెక్రటరీ శిఖాని కలిశారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో చేపట్టబోయే అంశాలపై చర్చించారు. సీఎంఆర్ సేకరణ, స్టీమ్ రైస్ పంపిణీ, మీ మార్టుల ప్రారంభం, రాష్ట్రం నుంచి విదేశాలకు ఎగుమతులు వంటి అనేక అంశాలను చర్చిం చారు. ఆగస్టు 1 నుంచి రాష్ట్రంలోని 130 రైతు బజార్లు, 500 ప్రత్యేక పాయింట్ల ద్వారా తక్కువ ధరకే బియ్యం విక్రయాలను చేపడుతున్న విషయాన్ని ప్రస్తావించారు. ఈ సందర్భం గా కేంద్రంనుంచి రావల్సిన అనుమతులు, సహకారం, పెండింగ్ నిధుల విషయాల ను ప్రత్యేకంగా ముందుంచారు. రాష్ట్రం లోని 41 వేల పాఠశాలలు, 4 వేల వసతిగృహాల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో స్టీమ్ రైస్ వాడకం ద్వారా అందు తున్న నాణ్యమైన భోజనం పై సానుకూలత ఉందని, దీన్ని ప్రజా పంపిణీ వ్యవస్థకు అనుసంధానం చేసి పైలెట్ ప్రాజెక్టుగా రాష్ట్రంలోని ఓ జిల్లాలో మొదలుపెట్టేలా అనుమతి ఇవ్వాలని కోరారు. దీనికి కేంద్ర మంత్రి నుంచి సానుకూల స్పందన వచ్చినట్లు మనోహర్ తెలిపారు. బియ్యం సంచులపై ఆర్ఎఫ్ఐడీ ను ముద్రించడం ద్వారా అక్రమ రవాణా అరికట్టడానికి దోహ దపడుతుందని, దీన్ని పైలెట్ ప్రాజెక్టుగా రాష్ట్రంలో అమలు చేయడానికి అనుమతి ఇవ్వాలన్నారు. రేషన్ బియ్యం లో 10 శాతం నూకల బియ్యం అందిస్తే ప్రజా పంపిణీలో మంచి ఫలితాలు ఉంటాయని, దీన్ని రాష్ట్రంలో అమలు చేస్తున్నామని తెలిపారు. అలాగే పెండింగ్ ఉన్న నిధులను విడుదల చేయాలని కోరారు. ఆయన వెంట పౌర సరఫరాల శాఖ కమిషనర్ కన్నబాబు, పౌర సరఫరాల సంస్థ ఎండీ ఢిల్లీరావు ఉన్నారు.

### కోడలికి జోగి కుటుంబం వేధింపులపై

# గొడ్డలి పార్టీ మౌనం వీడాలి

- అక్కాచెల్లి అంటున్న జగన్‌రెడ్డి ఏమయ్యారు?
- ఆ పార్టీ మహిళా నాయకులు స్పందించరా?
- విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి
- టీడీపీ మహిళ నేత రమ్య యాదవ్ డిమాండ్



మంగళగిరి(చైతన్యరథం): మాజీ మంత్రి జోగి రమేష్ కుటుంబంలో చోటు చేసుకున్న ఘటన వైసీపీకి మహిళలపై ఉన్న వైఖరికి నిదర్శనమని టీడీపీ నాయకురాలు రమ్య యాదవ్ మండి పడ్డారు. సోమవారం మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమా వేశంలో ఆమె మాట్లాడారు. వైసీపీ నాయకుల దందాలు, ఇతర వ్యవహారాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి.. ఇటీవల మాజీ మంత్రి అప్పలరాజు, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం ఘటనల తర్వాత ఇప్పుడు మాజీ మంత్రి జోగి రమేష్ కుటుంబ వ్యవహారం వెలుగులోకి రావడం ఆ పార్టీ అసలు స్వరూపాన్ని ప్రజలు తెలుసుకుంటున్నారు. బీసీల సంక్షేమం గురించి గొప్పలు చెప్పుకునే జోగి రమేష్.. తన ఇంట్లోనే మహిళలపై వరకట్న వేధింపులకు గురిచేశారని మండి పడ్డారు. సొంత కోడలు తన భర్తతోపాటు మామ జోగి రమేష్, ఆయన కుటుంబ సభ్యులపై పోలీసులకు ఫిర్యాదు చేయాల్సి న పరిస్థితి ఏర్పడటం బాధాకరమన్నారు. మహిళల ఓట్లతో గెలిచి అధికారంలోకి వచ్చిన వైసీపీ నాయకులు వారిపై వ్యవహరిస్తున్న తీరు పూర్తిగా విరుద్ధం గా ఉందని పేర్కొన్నారు. జగన్‌రెడ్డి ఎన్నికల సమయంలో మహిళ లను అక్కాచెల్లెమ్మలని ప్రేమ ఒలకబోసి ఓట్లు అడిగారు. నేడు ఇంత తీవ్రమైన ఆరోపణలు వచ్చినా ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో చంద్రబాబు నివాసంపై దాడి, పవన్‌కళ్యాణ్‌పై వ్యక్తిగత వ్యాఖ్యలు చేసిన జోగి రమేష్ ఇప్పుడు ఆయన నిజ స్వరూపం చేసి ఆ పార్టీ నేతలే ఛీకొడుతున్నారు.. కోడలిని గోవాకు తీసుకెళ్లి హత్యాయ త్నం చేయడం, మేడపై నుంచి తోసివేయడానికి ప్రయత్నించడం, దిండుతో గొంతు నులిమి చంపేందుకు యత్నించడం వంటి ఆరోపణలు అత్యంత ఆందోళనకరం. మద్యం కుంభకోణం ద్వారా కోట్లాది రూపాయలు సంపాదించారనే ఆరోపణలు ఎదు ర్కొంటున్న వ్యక్తి..వరకట్నం కోసం కోడలిని వేధించడం ఎంత దుర్మార్గమో ప్రజలే అర్థం చేసుకుంటున్నారు. బాధితురాలు మొదటి రోజు నుంచి తనపై జరిగిన ప్రతి ఘటనను వివరిస్తూ ఫిర్యాదు చేయడం వెనుక తీవ్ర మానసిక వేదన ఉందని పేర్కొ న్నారు. మహిళా హక్కుల గురించి మాట్లాడే వైసీపీ మహిళా నాయకులు ఎందుకు మౌనం పాటిస్తున్నారని ప్రశ్నించారు. మాజీ మంత్రి ఆర్కే రోజా, మహిళా నాయకురాలు శ్యామలతో పాటు వైసీపీ మహిళా నేతలంతా ఈ ఘటనపై ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. తన కుటుంబసభ్యురాలైన షర్మిల విషయంలో వైసీపీ నాయకులు చేసిన వ్యాఖ్యలను కూడా జగన్ ఖండించలేదని విమర్శించారు. తల్లి, చెల్లెలు, కుటుంబ మహిళలపై అవమానకర వ్యాఖ్యలు చేసిన వారిపై కూడా చర్యలు తీసుకోని నాయకత్వం నుంచి మహిళలకు న్యాయం ఆశించడం వ్యర్థమని వ్యాఖ్యానిం చారు. అందుకే వైసీపీ నాయకుల్లో మహిళలను గౌరవించే సంస్కృతి లేదు. హారతి కర్పూరం వెలిగించి ప్రమాణాలు చేయడం ద్వారా నిజాలు మారవు.. సత్యం ఎప్పటికైనా బయటపడుతుంది. మద్యం కుంభకోణంలో కోట్ల రూపాయలు సంపాదించారనే ఆరోపణలు ఎదుర్కొంటూనే, మరోవైపు వరకట్నం కోసం కోడలిని వేధించడం అత్యంత అమానుషం. వైసీపీ నాయకులు స్పందించి ఆరోపణలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జోగి రమేష్ కుటుంబ వ్యవహారంపై పూర్తిస్థాయి విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరా రు. బాధితురాలికి న్యాయం జరిగే వరకు తెలుగుదేశం పార్టీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

చైతన్యరథం

# పెట్టుబడులపై గొడ్డలి పార్టీ కట్టుకథలు

- ఎకోరీన్ సంస్థతో ప్రభుత్వానికి ఏం సంబంధం?
- చంద్రబాబుకి షాక్ అంటూ అబద్ధపు 'సాక్షి' సంబరాలు హాస్యాస్పదం
- ఆ సంస్థకు భూములు కేటాయించింది జగన్‌రెడ్డే
- అసత్య ప్రచారాలను ప్రజలు గమనించారు
- నీలి పత్రికి యాజమాన్యం సమాధానం చెప్పాలి
- ఏపీ బయోడైవర్సిటీ బోర్డు చైర్మన్ విజయ్‌కుమార్



మంగళగిరి(చైతన్యరథం): గత రెండు మూడు రోజులుగా 'సాక్షి' పత్రిక ఒక ప్రైవేట్ కంపెనీ వ్యవహారాన్ని పట్టుకుని ఏదో పెద్ద రహస్యాన్ని తవ్వి తీసినట్లు, రాష్ట్ర ప్రభుత్వానికి షాక్ తగిలినట్లు డొల్ల కథనాలు అల్లుతూ గందరగోళం సృష్టిస్తోందని ఏపీ బయో డైవర్సిటీ బోర్డు చైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్ మండిపడ్డారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ అసత్య ప్రచారాల వెనుక ఉన్న ప్రాథమి క వాస్తవాలను ప్రజల ముందు ఉంచడానికే ప్రెస్‌మీట్‌కి వచ్చానని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని సెంట్రల్ జీఎస్టీ అధికారులు 'ఎకోరీన్ ఎనర్జీ' అనే ప్రైవేట్ కంపెనీ వీణ లక్ష్మీ ప్రసాద్ ఎర్నేనిని సుమారు రూ.65 కోట్ల జీఎస్టీ ఎగవేత కేసులో అరెస్ట్ చేశారు. ఇది ఒక స్వతంత్ర కేంద్ర దర్యాప్తు సంస్థ ఆ కంపెనీకి చెందిన ఆర్థిక లావాదేవీలపై తీసేసుకున్న చట్టబద్ధమైన చర్య. ఆ ప్రైవేట్ కంపెనీ చేసిన పన్ను ఎగవేతకు, రాష్ట్ర ప్రభుత్వ సమగ్రతకు ఆవగింజంతైనా సంబంధం లేదు. నంద్యాలలో సోలార్ పార్క్ ఏర్పాటు కోసం సదరు ఎకోరెన్ ఎనర్జీ కంపెనీకి గత 3-4 ఏళ్ల వ్యవధిలో నాటి వైసీపీ ప్రభుత్వమే అత్యధికంగా భూమి కేటా యింపులు చేసింది. ఆ తర్వాతే కొద్దిపాటి భాగం ప్రస్తుత ప్రభుత్వం పరిధిలోకి వచ్చింది. నిజాలు ఇలా ఉంటే ఈ అరెస్టు ఏదో చంద్రబాబుకి షాక్ అంటూ 'సాక్షి' పత్రిక సంబరాలు చేసుకోవడం హాస్యాస్పద మన్నారు. వైసీపీ అనే ఆ 'గొడ్డలి పార్టీ'కి, వారి 'సాక్షి' మీడియాకి రాష్ట్ర అభివృద్ధి అంటేనే ఒక దీర్ఘకాలిక అలర్జీ. రాష్ట్రానికి కొత్త పెట్టుబడులు రాకూడదు.. వచ్చిన పెట్టుబడులను బెదిరించి తరిమేయాలి.. మన యువతకు ఉద్యోగాలు రాకూడదు.. రాష్ట్ర ప్రగతి పూర్తిగా ఆగిపోవాలి.. ఇదీ తాడేపల్లి ప్యాలెస్ ఏకైక లక్ష్యం. అరెస్ట్ అయింది ఒక ప్రైవేట్ కంపెనీ వీణ.. చర్యలు తీసుకున్నది కేంద్ర జీఎస్టీ శాఖ. మరి ఇందులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి వచ్చిన 'షాక్' ఏమిటో, సాక్షి పత్రిక చేసుకుంటున్న ఈ డొల్ల 'సంబరాలు' ఏమిటో ప్రజలందరికీ స్పష్టంగా అర్థమవు తోంది. అసత్యాలతో ప్రజలను గందరగోళానికి గురి చేయాలని చూస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.

## రూ.76,250 కోట్లు అంటూ తప్పుడు ప్రచారం

ఎకోరీన్ ఒక డొల్ల/బోగస్ కంపెనీ అని సాక్షి కథనం రాసింది. ఎకోరెన్ ఎనర్జీ అనేది కేంద్ర వాణిజ్య శాఖ గుర్తింపు పొందిన సంస్థ. దీనికి చట్టబద్ధంగా సీఐఎన్ నంబర్, ఎన్ఐసీ నంబర్లు ఉన్నాయి. రూ.21 కోట్ల ఆథరైజ్డ్ షేర్ క్యాపిటల్, రూ.15.75 కోట్ల పెయిడ్-అప్ క్యాపిటల్ కలిగి ఉంది. ఇది డొల్ల కంపెనీ కానే కాదు. కూటమి ప్రభుత్వం ఈ కంపెనీకి రూ.76,250 కోట్లు ఇచ్చేసిందని తప్పుడు ప్రచారం. వైజాగ్ సీఐఐ సమ్మిట్‌లో ఎకోరెన్ సంస్థ రూ.38,250 కోట్ల విలువైన పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టు ప్రతిపాదనలను మాత్రమే పెట్టింది. అయితే కూటమి ప్రభుత్వం ఈ సంస్థ ప్రతిపాదనలకు ఒక్క రూపాయి ఆమోదం తెలపలేదు. ఎలాంటి కొత్త సామర్థ్యాన్ని కేటాయించలేదు. గతంలో ఏమైనా కేటాయింపులు జరిగి ఉంటే అవి వైసీపీ ప్రభుత్వంలోనే జరిగాయి. ఇతర డొల్ల కంపెనీలకు కెపాసిటీలు బదిలీ చేశారని తప్పుడు రాతలు. ఏపీ ఇంటెగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ-2024 ప్రకారం సదరు కంపెనీ అభ్యర్థన మేరకే కొన్ని కెపాసిటీలను అంతర్జాతీయ ప్రసిద్ధి చెందిన ఆంపిన్, ఆంప్ ప్లస్, దేశ్‌రాజ్, వో2 పవర్, అయానా, ఎన్ఎస్ఎల్ వంటి ఆర్థికంగా ఎంతో బలం ఉన్న కంపెనీలకు బదిలీ చేయడం జరిగింది. ఇవేవీ డొల్ల కంపెనీలు కావు, ఎవరైనా గూగుల్‌లో శోధించి చూసుకోవచ్చు. రాష్ట్రంలో డీఎస్సీ నోటిఫికేషన్ వచ్చినా, గ్లోబల్ ఇన్వెస్టర్లు లేదా గ్రీన్ ఎనర్జీ సంస్థలు పెట్టుబడులతో ముందుకు వచ్చినా జగన్ అండ్ కో వెంటనే కోర్టుల్లో కేసులు వేస్తూ 'లీగల్ టెర్రరిజం' సృష్టిస్తున్నారని మండిపడ్డారు. నీతి ఆయోగ్ ఇటీవలే గత 1.5 సంవత్సరాల కాలానికి సంబంధించిన పెట్టుబడుల ఆకర్షణ ఇండెక్స్‌ను విడుదల చేస్తే దాన్ని 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' అని సాక్షి తప్పుడు ప్రచారంతో ప్రజలను పక్కదారి పట్టించేలా గందరగోళానికి గురిచేస్తోంది. పెట్టుబడులు వస్తే తామే తెచ్చా మని క్రెడిట్ చోరీకి యత్నించడం, ఏదైనా చిన్న సంఘటన జరిగితే రాష్ట్ర పారిశ్రామిక ప్రగతినే ప్రశ్నిస్తూ డొల్ల కథనాలు రాయడం నీలి పత్రికకు అలవాటుగా మారింది. ఆ ప్రైవేట్ ఎండీ అరెస్టుపై 'చంద్రబాబుకి షాక్' అంటూ పసలేని వార్తలు వండి వార్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, అసత్యాలను ప్రజలు నమ్మరని స్పష్టం చేశారు.

## అనుమతులు ఇచ్చిందే వైసీపీ..ఇవిగో ఆధారాలు

అసలు ఈ కంపెనీకి అనుమతులు ఇచ్చిందే వైసీపీ.. ఆ జీవోలను పట్టుకుని ప్రస్తుత కూటమి ప్రభుత్వంపై బురద చల్లేం దుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. జగన్‌రెడ్డి, వైసీపీ నాయ కులు, సాక్షి యజమానులను నిలదీస్తూ కొన్ని ప్రశ్నలు సంధించా రు. కూటమి ప్రభుత్వం ప్రస్తుతం ఎకోరెన్ సంస్థకు 261 ఎకరాల భూమిని కేటాయించిందని సాక్షిలో రాశారు. కానీ కూటమి ప్రభుత్వ హయాంలో ఈ ఎకోరెన్ సంస్థకు ఎలాంటి భూ కేటాయింపులు జరగలేదు. ప్రస్తుతం కేవలం పరిహారం చెల్లింపుల ప్రక్రియ మాత్రమే పరిశీలనలో ఉంది. ఏపీఎల్ఎంఏ ఆమోదం పొందిన తర్వాతే భూ కేటాయింపులు జరుగుతాయి. అలాంటప్పుడు భూములు ఇచ్చేశామని రాస్తారా? సాక్షి పత్రిక చెబుతున్నట్లు ఎకోరెన్ ఎనర్జీకి వేల ఎకరాలు, వేల మెగావాట్ల అనుమతులు ఇచ్చింది తమ ప్రభుత్వం కాదు..వైసీపీయేనని బహిర్గతం చేశారు. జీవో నెంబర్ 4 (తేదీ: 23-02-2023)న వైసీపీ ప్రభుత్వ హయాంలో 2,000 మెగావాట్ల ప్లాంట్ స్థాపనకు ఎకోరెన్ సంస్థ కు అనుమతులు ఇస్తూ కర్నూలు, నంద్యాల, సత్యసాయి జిల్లాల్లో భూ ప్రతిపాదనలను సిద్ధం చేసింది మీరు కాదా? జీవో నెంబర్ 97 (తేదీ: 01-09-2023)న తొలి జీవో ఇచ్చిన ఆరు నెలల్లోనే అనంతపురంలో 400 ఎకరాలు, కర్నూలులో 600 ఎకరాలు (మొత్తం 1,000 ఎకరాలు) 1,000 మెగావాట్ల విండ్ పవర్ ప్లాంట్ కోసం కేటాయించింది వైసీపీ కాదా? జీవో నెంబర్ 25 (తేదీ: 09-11-2023)న నంద్యాల జిల్లాలో 3,430 ఎకరాలు, కడప జిల్లాలో 1,970 ఎకరాలు (మొత్తం 5,400 ఎకరాల భూమి) 902 మెగావాట్ల సోలార్ ప్లాంట్ కోసం ఎకోరీన్ కంపెనీకి అప్పగించింది మీ ప్రభుత్వం కాదా? జీవో నెంబర్ 14 (తేదీ: 05-02-2024)న ఎన్నికలకు కేవలం 3-4 నెలల ముందు, కర్నూలు జిల్లా ఆస్పరిలో మరో 200 మెగావాట్ల అదనపు సామర్థ్యాన్ని కేటాయించేలా SIPB ఆమోదం తెలిపింది నిజం కాదా? ప్రతి మెగావాట్‌కు సంవత్సరానికి కేవలం రూ.లక్ష గ్రీన్ ఎనర్జీ డెవలప్‌మెంట్ ఫీజు ఇస్తే చాలని ఆ రోజుల్లో ఎకోరీన్ సంస్థకు రెడ్ కార్పెట్ వేసింది నాటి వైసీపీ ప్రభుత్వం కాదా? హైదరాబాద్‌లో రూ.65 కోట్ల జీఎస్టీ ఎగవేతపై సెంట్రల్ జీఎస్టీ అధికారులు ఒక ప్రైవేట్ కంపెనీ వీణని అరెస్ట్ చేస్తే... దాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రగతి కి, చంద్రబాబుకి షాక్ అంటూ కలరింగ్ ఇవ్వడం సాక్షి దిగజారు డుతనానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. మీ హయాంలో మీరే జీవో నంబర్లు 4, 97, 25, 14లను జారీ చేసి వేల ఎకరాల భూముల ను, వేల మెగావాట్ల ప్రాజెక్టులను ఎకోరీన్ సంస్థకు కట్టబెట్టి ఇవాళ బురదను కూటమి ప్రభుత్వంపైకి నెట్టాలని చూడటం సిగ్గుచేటు. నిజాలు ఇలా కళ్లముందు స్పష్టంగా కనిపిస్తుంటే సాక్షి యాజమాన్యం ఏమని సమాధానం చెబుతారు? అసత్యాలు, డొల్ల కథనాలతో పబ్బం గడుపుకోవాలని చూస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## సాక్షి యాజమాన్యం దీనికి సమాధానం చెబుతారా?

వైసీపీ హయాంలో వేల ఎకరాల భూములు, వేల మెగావాట్ల ప్రాజెక్టులు ఇస్తే బ్రహ్మాండంగా జరిగినట్లు రాసుకుని.. అదే కేటా యింపులను కొనసాగిస్తే కూటమి ప్రభుత్వానికి షాక్ అంటూ డొల్ల కథనాలు అల్లడం సాక్షి నైతిక దిగజారుడుతనానికి నిదర్శనమని మండిపడ్డారు. జగన్‌రెడ్డి, వైసీపీ నేతలు, సాక్షి ఎడిటర్ మురళిని నిలదీస్తూ నేరుగా ప్రశ్నలు సంధించారు. జీవో నంబర్లు 4 (23-02-2023), 97 (01-09-2023), 25 (09-11-2023), 14 (05-02-2024) ద్వారా కర్నూలు, నంద్యాల, కడప, అనం తపురం జిల్లాల్లో ఎకోరీన్ కంపెనీకి వేల ఎకరాల భూములను, వేల మెగావాట్ల అనుమతులను కట్టబెట్టింది నాటి వైసీపీ ప్రభుత్వం కాదా? మీ కింద అంత బురద పెట్టుకుని దాన్ని మా మీద చల్లాల ని చూస్తే సరిపోదు. మీ హయాంలో అనుమతులిస్తే సంసారం... అదే కంపెనీని ఒక పారిశ్రామికవేత్తగా పరిగణించి ముందుకు వెళితే తప్పా? క్విడ్ ప్రో కో కేసులతో సంపాదించిన సొమ్ముతో నడిచే 'సాక్షి' లాంటి సంస్థ కార్పొరేట్ రెస్పాన్సిబిలిటీ, నైతిక బాధ్య తల గురించి కూటమి ప్రభుత్వానికి నీతులు చెప్పడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు.

## నీలి పత్రికి నైతికత ఎక్కడకి పోయింది?

వైసీపీ హయాంలో లిక్కర్ సిండికేట్ ద్వారా రవాణా ఛార్జీలను రూ.13నుంచి ఏకంగా 33కి పెంచి ప్రజాధనాన్ని కొల్లగొట్టి నప్పుడు మీ సాక్షి నైతికత ఎక్కడ పోయింది? ఏపీ డిస్టిలరీస్ కార్పొరేషన్ నుంచి రాజ్ కసిరెడ్డి అనే వ్యక్తి మొదటి విడతలో రూ.270 కోట్లు, రెండో విడతలో రూ.270 కోట్లు ఐప్యాక్ ఖాతాలకు, సాక్షి ప్రకటనలకు మళ్లించినప్పుడు ఈ కార్పొరేట్ సమగ్రతలు గుర్తుకు రాలేదా? సాక్షి ఎడిటర్ వర్ధెల్లి మురళి గారూ.. 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' ముగిసి ఐదేళ్లయింది..బుర్రపెట్టి తెలుసు కోవాలని హితవుపలికారు.

## ఇంధన రంగానికి కేరాఫ్ అడ్రస్ ఏపీ

కూటమి ప్రభుత్వంలో 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' నడుస్తోంది. మన రాష్ట్రం పునరుత్పాదక (రెన్యూవబుల్) ఇంధన రంగానికి దేశంలోనే కేరాఫ్ అడ్రస్‌గా మారింది. ఈ రోజు ReNew, NTPC, SAIL, Chinta Green, Brookfield, Tata Power, Megha, Serentica, Nava yuga, JSW, Adani వంటి దిగ్గజ సంస్థలతో పాటు AMPIN, AMP+, Deshraj, O2 Power, Ayana, NSL లాంటి ఆర్థికంగా బలమైన అంతర్జాతీయ కంపెనీలు రూ.లక్షల కోట్ల పెట్టుబడులతో ఏపీకి వస్తున్నాయి. తాడేపల్లి ప్యాలెస్ సీక్రెట్ గదుల్లో ఒప్పందాలు కుదుర్చుకోవడానికి మేము వైసీపీ నాయకులను కాదు. సీఐఐ సమ్మిట్ వేదికగా పార దర్శకంగా, టెక్నికల్, ఆపరేషనల్ కెపాసిటీ ఆధారంగానే పార దర్శక ఒప్పందాలు చేసుకున్నాం. రాష్ట్రంలోకి వందల కంపెనీలు వస్తాయి. అందులో ఏదైనా ఒక కంపెనీ (ఎకోరెన్) వీణ రూ.65 కోట్ల జీఎస్టీ ఎగవేసి సెంట్రల్ అధికారులకు పట్టుబడితే అది ఆ సంస్థ లోపం. చట్టం తన పని తాను చేసుకుపోతుంది. రాష్ట్రానికి వచ్చిన వందలాది పారదర్శక కంపెనీల్లో మీలాంటి 'బ్లాక్ షీప్' ఏ ఒక్కటో ఉంటే ఉండొచ్చు. భూములు ఇచ్చింది మీరైతే, అతని పన్ను ఎగవేతకు చంద్రబాబుకి షాక్ అంటూ పిచ్చి రాతలు రాయడం సిగ్గుచేటు. మీరు ఎన్ని విషపు రాతలు రాసినా, ఎంత లీగల్ టెర్రరిజం సృష్టించినా ఏపీకి వచ్చే పెట్టుబడులను, ప్రగతి స్పీడ్‌నుఆపే దమ్ము, ధైర్యం జగన్ అండ్ కోకి లేవని హెచ్చరిం చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టమైన ఆదేశాల ప్రకారం ప్రాజెక్ట్ మైల్‌స్టోన్స్, ఆర్థిక నిబంధనలను ఎవరైనా కచ్చితంగా పాటించాల్సిందే. ఎకోరెన్ ఎనర్జీ సంస్థ చట్టపరమైన నిబంధనలను ఉల్లంఘించినట్లు కోర్టు నిర్ధారిస్తే లేదా నిబంధనలు నెరవేర్చడంలో విఫలమైతే ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు ఆ సంస్థ భూములను తక్షణమే వెనక్కి తీసుకుంటాం.

## వైఎస్ తరహా 'భూ సమర్పణ' కాదిది

"మేమేమి గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో లేపాక్షి భూములకు 9,000 ఎకరాలు ఆయాచితంగా ఇచ్చినట్లు లేదా హైదరాబాద్ ఫ్యాబ్ సిటీకి వందల ఎకరాలు ధారదత్తం చేసినట్లు భూ సమర్పణలు చేయం. అరెస్ట్ అయింది ఒక ప్రైవేట్ కంపెనీ వీణ... చర్యలు తీసుకున్నది కేంద్ర జీఎస్టీ శాఖ. మరి ఇందులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి వచ్చిన 'షాక్' ఏంటో, సాక్షి పత్రిక చేసుకుంటున్న ఈ డొల్ల 'సంబరాలు' ఏంటో ప్రజలందరికీ స్పష్టంగా అర్థమవుతోంది. ప్రతిరోజూ సాయంత్రం ఏ అబద్ధం రాద్దామా అని చూసే 'సాక్షి' పత్రిక విషప్రచారాలను ప్రజలు గమనించాలని, నిజానిజాలను గుర్తించాలని కోరారు.

# సంక్షేమం + అభివృద్ధి = సూపర్ సిక్స్

## హామీల అమలులో కూటమి ప్రభుత్వం సక్సెస్ - సమాజంలోని ప్రతి వర్గానికీ భరోసా

ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ఎన్నో హామీలు ఇస్తుంటాయి. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలోనే ప్రభుత్వ విశ్వసనీయత కొలవబడుతుంది. 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను మొదట్లో చాలా మంది రాజకీయ వాగ్దానాలుగానే చూశారు. కానీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఒక్కొక్కటిగా వాటిని అమలుచేస్తూ ఎన్నికల మేనిఫెస్టో కూడా పాలనకు మార్గదర్శక పత్రం కావచ్చని నిరూపించే ప్రయత్నం చేసింది. సూపర్ సిక్స్‌ను కేవలం సంక్షేమ పథకాల సమాహారంగా చూడడం సరైంది కాదు. విద్య, వ్యవసాయం, మహిళా సాధికారత, యువత ఉపాధి, కుటుంబ ఆర్థిక భద్రత, సామాజిక సంక్షేమం, పేదల ఆహార భద్రత వంటి విభిన్న రంగాలను ఒకే అభివృద్ధి చట్రంలోకి తీసుకువచ్చే సమగ్ర కార్యాచరణగా ప్రభుత్వం దీనిని రూపొందించింది. పేద కుటుంబం నుంచి రైతు వరకు, విద్యార్థి నుంచి నిరుద్యోగి వరకు, ఉద్యోగిని నుంచి గృహిణి వరకు ప్రతి వర్గాన్ని స్పృశించేలా కార్యక్రమాలను రూపొందించడం దీని ప్రత్యేకత.

### సంక్షేమం మాత్రమే కాదు.. సమగ్రాభివృద్ధి లక్ష్యం

గతంలో సంక్షేమం అంటే కేవలం నగదు బదిలీగా భావించే పరిస్థితి ఉండేది. అయితే సూపర్ సిక్స్‌లో ప్రతి పథకం ఒక నిర్దిష్ట సామాజిక సమస్యకు పరిష్కారంగా రూపొందించబడింది. చదువు మానేయకుండా పిల్లలను ప్రోత్సహించడం, రైతులకు పెట్టుబడి సాయం అందించడం, మహిళల ప్రయాణ ఖర్చును తగ్గించడం, వంట గ్యాస్ భారం తగ్గించడం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, మహిళలకు ప్రత్యక్ష ఆదాయ భద్రత కల్పించడం వంటి అంశాలు ఒకదానికొకటి అనుసంధానమై ఉన్నాయి. అర్హత కలిగిన కుటుంబాలను గుర్తించి లబ్ధి అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం అమలు వ్యవస్థను రూపొందించింది. డిజిటల్ ధ్రువీకరణ, పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక, బ్యాంకు ఖాతాల్లో నగదు జమ వంటి విధానాలు ఈ కార్యక్రమాల విశ్వసనీయతను పెంచాయి.

### తల్లికి వందనం... విద్యకు భరోసా

ఒక రాష్ట్ర భవిష్యత్తు తరగతి గదుల్లోనే రూపుదిద్దుకుంటుంది. పేదరికం కారణంగా ఏ ఒక్క విద్యార్థి చదువూ మధ్యలో ఆగిపోకూడదన్న ఆలోచనతో రూపొందిన పథకమే 'తల్లికి వందనం'. "పేదరికం చదువుకు అడ్డంకి కాకూడదు" అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నో సందర్భాల్లో చెప్పిన మాటలను ఈ పథకం కార్యరూపంలో చూపిస్తోంది. ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న ప్రతి అర్హత గల విద్యార్థికీ సంవత్సరానికి రూ.15వేలు చొప్పున తల్లి ఖాతాలో జమ చేయడం ద్వారా ప్రభుత్వం కుటుంబాల విద్యా వ్యయాన్ని గణనీయంగా తగ్గించింది. 2025 జూన్ 12న ప్రారంభమైన ఈ కార్యక్రమం తొలి ఏడాదిలోనే భారీ స్థాయిలో అమలైంది. 42.69 లక్షల మంది తల్లులకు, 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ.10,091 కోట్ల ఆర్థిక సహాయం అందింది. రెండో ఏడాదిలో మరింత విస్తరించి 42,70,802 మంది తల్లులకు, 67,47,190 మంది విద్యార్థులకు రూ.10,120.78 కోట్లు జమ చేయడం ఈ కార్యక్రమ స్థిరత్వాన్ని ప్రతిబింబించింది. ఈ పథకం ద్వారా ఫీజులే కాక పుస్తకాలు, యూనిఫాం, రవాణా, ఇతర విద్యా ఖర్చులను కూడా కుటుంబాలు నిర్వహించగలుగుతున్నాయి. ముఖ్యంగా ఒక కుటుంబంలో ఇద్దరు లేదా ముగ్గురు పిల్లలు చదువుతున్నప్పుడు ఈ సాయం మరింత ఉపశమనం కలిగిస్తోంది. చదువు కొనసాగింపు శాతం పెరగడం, డ్రాపౌట్లు తగ్గడం వంటి దీర్ఘకాలిక ప్రయోజనాలను ఈ కార్యక్రమం ద్వారా ఆశించవచ్చు.

### అన్నదాత సుఖీభవ.. రైతుకు పెట్టుబడి భరోసా

వ్యవసాయం లాభదాయకంగా ఉండాలంటే పంట అమ్మిన తర్వాత కాకుండా సాగు ప్రారంభించే ముందే రైతు చేతిలో పెట్టుబడి ఉండాలి. ఈ ఆలోచనతో రూపొందిన పథకమే 'అన్నదాత సుఖీభవ'. ప్రతి రైతు కుటుంబానికీ సంవత్సరానికి రూ.20వేలు ఆర్థిక సాయం అందిస్తూ వ్యవసాయ సీజనుకు అనుగుణంగా మూడు విడతల్లో నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేయడం ఈ పథకం ముఖ్యోద్దేశం. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 46.86 లక్షల రైతు కుటుంబాలకు రూ.8,985.41 కోట్లు అందించారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం రూ.6,510.18 కోట్లు ఇవ్వగా కేంద్ర ప్రభుత్వ వాటా రూ.2,425.23 కోట్లు. 2026-27 తొలి విడతలోనే రూ.3,125.47 కోట్లు రైతుల ఖాతాల్లో జమ కావడం ద్వారా రైతులు విత్తనాలు, ఎరువులు, ఇతర ఇన్‌పుట్‌లు కొనుగోలు చేయడానికి అవసరమైన పెట్టుబడిని సమయానికి పొందారు. ఈ విధానం వల్ల అధిక వడ్డీ రుణాలపై రైతుల ఆధారపడే పరిస్థితి తగ్గుతోంది. ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులకు రెండు విడతల్లో రూ.14వేలు వరకు ముందుగానే అందడం వ్యవసాయ వ్యయాన్ని నిర్వహించడంలో కీలకంగా మారింది.




**కరెంట్ అనాలిసిస్**

తెలుసుకుందాం | విశ్లేషిద్దాం | సిద్ధమవుదాం

జమ్ము సాయి కల్యాణ్, అనలిస్ట్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్

### స్త్రీ శక్తి... ప్రయాణ ఖర్చు నుంచి స్వావలంబన వరకు

ఉచిత బస్సు ప్రయాణాన్ని చాలా మంది రవాణా సౌకర్యంగా మాత్రమే చూస్తారు. కానీ దీని ప్రభావం కుటుంబ ఆర్థిక వ్యవస్థపై చాలా విస్తృతంగా ఉంటుంది. స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలు ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే అవకాశం పొందడంతో రోజూ ఉద్యోగాలకు వెళ్లే మహిళలు, విద్యార్థినులు, స్వయం ఉపాధి మహిళలు, గ్రామీణ ప్రాంతాల మహిళలకు పెద్ద ఊరటనిచ్చింది. నిత్యం సగటున 7 లక్షల మంది మహిళలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నారు. ఉద్యోగినులు నెలకు రూ.600 నుంచి రూ.2వేల వరకు ఆదా చేసుకుంటున్నారు. విద్యార్థినులు సంవత్సరానికి వేల రూపాయల ప్రయాణ ఖర్చును ఆదా చేసుకునే అవకాశం కలిగింది. 2025 ఆగస్టు నుంచి 2026 జూన్ వరకు ప్రభుత్వం ఈ పథకం కోసం రూ.2,721.53 కోట్లు వ్యయం చేసింది. ఇది మహిళల ఆర్థిక సాధికారతపై ప్రభుత్వ ప్రాధాన్యాన్ని తెలియజేస్తోంది.

### దీపం-2.. వంటగ్యాస్ భారం తగ్గింపు

ఎల్పీజీ ధరల పెరుగుదల కుటుంబాల నెలవారీ బడ్జెట్‌పై గణనీయమైన ప్రభావం చూపుతోంది. ముఖ్యంగా పేద, మధ్య తరగతి కుటుంబాలకు వంటగ్యాస్ కొనుగోలు భారంగా మారిన సమయంలో ప్రభుత్వం దీపం-2 పథకాన్ని తీసుకొచ్చింది. సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల ద్వారా కుటుంబాలపై పడుతున్న భారాన్ని తగ్గించింది. ఇప్పటివరకు 1.08 కోట్ల మంది లబ్ధిదారులు, 4.57 కోట్ల గ్యాస్ సిలిండర్ల పంపిణీ, రూ.3,700 కోట్ల రాయితీ ఈ పథకం పరిమాణాన్ని తెలియజేస్తున్నాయి. వంటగదిలోనిఖర్చు తగ్గితే ఆ కుటుంబం విద్య, ఆరోగ్యం, ఇతర అవసరాలపై మరింత ఖర్చు పెట్టగలగడం ఈ పథకం ప్రధాన సామాజిక ప్రయోజనం.

### యువగళం నిధి..
### భృతి మాత్రమే కాదు, ఉపాధి వ్యూహం

నిరుద్యోగ భృతి ఒక్కటే యువత సమస్యలకు శాశ్వత పరిష్కారం కాదు. ఉపాధి అవకాశాలే అసలైన పరిష్కారం. ఈ ఆలోచనతో యువగళం నిధిని ప్రభుత్వం రూపొందించింది. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల సృష్టి, అర్హత గల నిరుద్యోగులకు నెలకు రూ.3వేలు భృతి, పరిశ్రమల పెట్టుబడులు, ప్రభుత్వ నియామకాలు, నైపుణ్యాభివృద్ధి... ఇవన్నీ ఒకే విధానంలో భాగంగా ఉన్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో రూ.23లక్షల కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలు వాటి ద్వారా సుమారు 24 లక్షల ఉద్యోగ అవకాశాల సామర్థ్యం ఏర్పడినట్టు ప్రభుత్వం చెప్తోంది. డీఎస్సీ, ఇతర నియామకాల ద్వారా ప్రభుత్వరంగ ఉద్యోగాలకూ ప్రాధాన్యమిస్తోంది. అంటే యువగళం నిధి తాత్కాలిక భృతి కంటే, దీర్ఘకాలిక ఉపాధి నిర్మాణానికి సంబంధించిన కార్యక్రమంగా కనిపిస్తోంది.

### అడబిడ్డ నిధి.. ఆదాయం నుంచి
### ఆర్థిక స్వావలంబన వరకు

18 ఏళ్లు దాటిన మహిళలకు నెలకు రూ.1,500 అందించే అడబిడ్డ నిధి ఇంకా అధికారికంగా ప్రారంభం కాలేదు. అయితే ప్రభుత్వం ఇప్పటికే అమలు వ్యవస్థను సిద్ధం చేసింది. ఈ పథకాన్ని పీ-4 కార్యక్రమంతో అనుసంధానించడం దీని ప్రత్యేకత. కేవలం డబ్బు ఇవ్వడం కాకుండా మహిళలను నైపుణ్యాభివృద్ధి, శిక్షణ, స్వయం ఉపాధి అవకాశాలతో అనుసంధానించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం డిజిటల్ ప్లాట్‌ఫారమ్ రూపొందిస్తోంది. దీని అమలు పూర్తయితే ఇది ప్రత్యక్ష నగదు బదిలీతో పాటు మహిళల దీర్ఘకాలిక ఆర్థిక స్వావలంబనకు తోడ్పడే కార్యక్రమంగా మారే అవకాశం ఉంది.

### ఎన్టీఆర్ భరోసా..
### ఇంటికే చేరుతున్న సామాజిక భద్రత

వృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి సామాజిక భద్రత అత్యంత అవసరం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్లను పెంచి, ప్రతినెలా ఒకటో తేదీనే ఇంటికే చేరవేసే విధానాన్ని కొనసాగిస్తోంది. సామాజిక పెన్షన్ రూ.4వేలకు, దివ్యాంగుల పెన్షన్ రూ.6వేలకు, కిడ్నీ, తలసేమియా బాధితులకు రూ.10వేలకు, పూర్తిగా మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేలకు పెంచడం ఈ కార్యక్రమంలో ప్రధాన నిర్ణయాలు. రాష్ట్రవ్యాప్తంగా 62.30 లక్షల మంది లబ్ధిదారులు ప్రయోజనం పొందుతున్నారు. ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రూ.68,194.68 కోట్ల వ్యయం చేయడం ఈ కార్యక్రమానికి ఇచ్చిన ప్రాధాన్యతను తెలియజేస్తోంది.

### అన్న క్యాంటీన్లు.. ఆకలికి అండగా నిలిచిన వ్యవస్థ

సంక్షేమం అంటే కేవలం నగదు బదిలీ మాత్రమే కాదు. ఆకలితో ఉన్నవారికి తక్కువ ధరలో భోజనం అందించడం కూడా అంతే ముఖ్యమైన సామాజిక బాధ్యత. రూ.5కే టిఫిన్, భోజనం అందించే అన్న క్యాంటీన్లు పునరుద్ధరించడం ద్వారా ప్రభుత్వం పేదల ఆహార భద్రతపై దృష్టి పెట్టింది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 269 అన్న క్యాంటీన్లు నడుస్తున్నాయి. 2024 ఆగస్టు నుంచి 2026 జూలై వరకు 10.41 కోట్లకు పైగా భోజన టోకెన్లు జారీ కావడం ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి లభిస్తున్న ఆదరణను తెలియజేస్తోంది.

### సూపర్ సిక్స్...
### సంక్షేమం నుంచి అభివృద్ధి వరకు

సూపర్ సిక్స్‌లో ఒక్కో పథకాన్ని విడివిడిగా చూస్తే సంక్షేమ కార్యక్రమాలుగా కనిపిస్తాయి. కానీ మొత్తం చిత్రాన్ని పరిశీలిస్తే ఇవన్నీ పరస్పరం అనుసంధానమైన అభివృద్ధి వ్యూహంగా కనిపిస్తాయి. ప్రస్తుతం ఇవి సంక్షేమాన్ని సమగ్రాభివృద్ధితో అనుసంధానించే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన విధానంగా రూపుదిద్దుకున్నాయని చెప్పొచ్చు.

చైతన్యరథం

# పిఠాపురంలో అభివృద్ధి పనులపై సమీక్ష



## అధికారులకు పవన్‌కళ్యాణ్ దిశానిర్దేశం

పిఠాపురం(చైతన్యరథం): నియోజకవర్గంలో పురోగతిలో ఉన్న అభివృద్ధి పనులు, మౌలికవసతుల కల్పన, ప్రజాసేవల అమలు తీరుపై ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ సోమవారం వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. కార్యాలయ సిబ్బందిని నియోజక వర్గంలో క్షేత్ర స్థాయి పరిశీలనకు పంపారు. అంశాలవారీగా వారు సమర్పించిన నివేదికలను పరిశీలించారు. నియోజకవర్గ వ్యాప్తంగా నూతనంగా నిర్మించిన రోడ్ల నాణ్యత, నాగులాపల్లి సమగ్ర రక్షిత తాగునీటి పథకం విస్తరణ పనులు, భజన మందిరాల నిర్మాణ పురోగతి, దేవాదాయ శాఖ ద్వారా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు తదితర అంశాలపై శాఖలవారీగా అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధుల కాలంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పిఠాపురంలోని ప్రధాన ఆలయాల్లో దేవాదాయ శాఖ సహకారంతో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై ఆరా తీశారు. ముఖ్యంగా టీటీడీ సౌజన్యంతో నిర్మించ తలపెట్టిన భజన మందిరాల ఏర్పాటు ప్రణాళికలను సమీక్షించారు. నియోజకవర్గ వ్యాప్తంగా 100 భజన మందిరాల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని, స్థల సేకరణ, ఆలయ కమిటీల ఏర్పాటు తదితర అంశాల్లో ఉన్న ఇబ్బందులను త్వరి తగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. ఎల్‌నినో కారణంగా ఏర్పడిన వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో నియోజకవర్గంలో నెలకొన్న సాగునీటి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. నీటి లభ్యత ఆధారంగా రైతులకు నీటి విడుదల క్యాలెండర్ రూపొం దించి అందించాలని సూచించారు.

# ‘నకిలీల పరం’పర తమ్మినేని చరిత్ర!



ప్రజాస్వామ్యంలో అత్యున్నత పదవులు అనుభవించిన వ్యక్తులకు అపారమైన బాధ్యత ఉంటుంది. శాసనసభ స్పీకర్ వంటి రాజ్యాంగబద్ధ పదవి నిర్వహించిన వ్యక్తిపై నకిలీ పత్రాలు, భూ ఆక్రమణ, మోసపూరిత లావాదేవీల వంటి తీవ్రమైన ఆరోపణలు వచ్చినప్పుడు బాధ్యతగా వ్యవహరించాల్సిన వారు పారిపోవడం దారుణం. ప్రజా జీవితంలో ఉన్న నాయకుడికి వ్యక్తిగత విశ్వసనీయతే అతిపెద్ద ఆస్తి. గతంలో విద్యార్హతలకు సంబంధించిన వివాదాల నుంచి, నేటి నకిలీ ధ్రువీకరణ పత్రాల ఆధారంగా భూమి కబ్జాపై వచ్చిన ఆరోపణల వరకు ‘నకిలీల పరం’పరగా తమ్మినేని చరిత్ర కొనసాగుతూనే ఉంది. చరిత్రలో కొందరి పేర్లు వింటే వారి సేవలు, త్యాగాలు గుర్తుకు వస్తాయి. మరికొందరి పేర్లు వింటే ద్రోహం, వంచన, నకిలీల నైజం గుర్తుకొస్తుంది. గతంలో రాష్ట్రంలో అనేక మంది స్పీకర్లుగా వ్యవహరించి ఆ స్థానానికి వున్న ఔన్నత్యాన్ని, ప్రతిష్టను, గౌరవాన్ని కాపాడి ఇప్పటికీ ప్రశంసలు అందుకొంటున్న మహనీయులు వున్నారు. ఉదారణకి గతంలో చిన్నపాటి ఆరోపణల ఒత్తిడి తట్టుకోలేక బలవన్మరణానికి పాల్పడిన డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఉదంతం విషాదకరం కాగా మరోవైపు అదే స్పీకర్ పీఠాన్ని అలంకరించిన తమ్మినేని సీతారాం లాంటి వ్యక్తి నకిలీల వివాదాల వలయంలో చిక్కుకోవడం వ్యవస్థ ఎదుర్కొంటున్న నైతిక దిగజారుడుతనానికి అద్దంపడుతోంది. నైతికత ముసుగులో మోసం, సుద్దులు వల్లించడం వెనుక స్వార్థ రాజకీయ చరిత్ర తమ్మినేనిది. ప్రజా జీవితంలో నైతికత, పారదర్శకత, జవాబుదారీతనం ఎంత కీలకమో తెలుసుకోవాలి. ప్రజాస్వామ్య దేవాలయాలయంగా భావించే చట్టసభ అధ్యక్ష స్థానంలో ఉన్నవారికి నిజాయితీ, నైతికత ఆవరం. గత ఐదేళ్లు శాసన సభ స్పీకర్‌గా చెప్పిన సుద్దులు ఏమిటి? శాసనసభలో ప్రతిపక్షంపై తొక్కిన చిందులు ఏమిటి? భూమి అనేది సామాన్యుడికి జీవితకాల ఆస్తి. అలాంటి ఆస్తిని మోసపూరిత పద్ధతుల్లో కాజేయాలని చూడటం అంటే... మీకు, ఆ చీకటి జాతి దొంగలకు తేడా ఏముందో తమ్మినేని సమాధానం చెప్పాలి. ఒక వ్యక్తి బతికే ఉండగా అతను మరణించినట్లు తప్పుడు ధ్రువీకరణ పత్రాలు సృష్టించారనే ఆరోపణలు అత్యంత తీవ్రమైన నేరం. అది తీవ్రమైన నేరం అని సుద్దులు చెప్పే తమ్మినేనికి తెలియదా? అటువంటి అలాంటి పత్రాల ఆధారంగా ఆస్తుల బదిలీ జరిగితే అది కేవలం భూ వివాదం కాదు, ప్రభుత్వ రికార్డుల విశ్వసనీయతను దెబ్బతీసే చర్యగా పరిగణించబడుతుంది అని. ఇలాంటి కేసుల్లో కుట్ర, ఫోర్జరీ, మోసం, ప్రభుత్వ రికార్డుల దుర్వినియోగం వంటి అంశాలపై దర్యాప్తు చెయ్యాల్సి వుంది. ఇది సమాజాన్ని ప్రభావితం చేసే ప్రమాదం వుంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రతి ఒక్కరికీ చట్టం ముందు సమానమే అన్న హామీ ఇస్తుంది. మాజీ మంత్రి అయినా, మాజీ స్పీకర్ అయినా, సామాన్య పౌరుడైనా చట్టం ఒకే విధంగా అమలు జరగాలి. ప్రజాస్వామ్యంలో వ్యక్తులు గొప్పవారు కాదు వ్యవస్థ గొప్పది. పదవులు శాశ్వతం కావు, కానీ చట్టం శాశ్వతం. ప్రజా ప్రతినిధులపై ఇంతటి తీవ్రమైన ఆరోపణలు వచ్చినప్పుడు వాటిని నిష్పాక్షికంగా దర్యాప్తు చేసి నిజానిజాలను వెలికితీయడం ప్రభుత్వ యంత్రాంగం బాధ్యత.

స్పీకర్‌గా పనిచేసిన వైసీపీ నేత తమ్మినేని సీతారాం, ఆయన కుటుంబ సభ్యులు భూ యజమాని బతికుండగానే చనిపోయినట్టుగా నకిలీ మరణ ధ్రువీకరణ పత్రాలు సృష్టించి సృష్టించి రూ.4 కోట్లు విలువ చేసే భూమిని కబ్జా చేయడం అత్యంత హేయం. ఒడిసాకు చెందిన ఓ మహిళను యజమాని కుమార్తెగా చూపించి విలువైన భూమిని తన కుమారుడి పేరు మీద తమ్మినేని రిజిస్టర్ చేయించుకున్నారని కట్టా జయకిశోర్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా శ్రీకాకుళం గ్రామీణ పోలీసులు కేసు నమోదు చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో 2023లో ఆయన స్పీకర్‌గా ఉన్నప్పుడే భూ దోపిడీకి పాల్పడ్డారు. ఇటీవల బాధితుడి ఫిర్యాదుతో కబ్జా బాగోతం వెలుగులోకి వచ్చింది. నకిలీ వారసులను చూపి తప్పుడు పత్రాలతో తమ్మినేని కుమారుడి పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఈ వ్యవహారంలో సబ్ రిజిస్ట్రార్ వంత పాడారు. నకిలీ పత్రాలతో ప్రైవేటు భూమిని ఆక్రమించిన వ్యవహారంలో మాజీ స్పీకర్ తమ్మినేని, ఆయన కుటుంబం అంతా ప్రధాన పాత్ర పోషించారని పోలీసులు హైకోర్టుకు నివేదించారు. నకిలీ పత్రాలతో ఆస్తి రిజిస్ట్రేషన్‌కు ప్రణాళిక పిటిషనర్ల సమక్షంలోనే జరిగినట్టు వారి ఉద్యోగులే వాంగ్మూలం ఇచ్చారు. ఆస్తి రిజిస్ట్రేషన్ కోసం రూ.72 లక్షలు చెల్లించినట్లు డాక్యుమెంట్‌లో పేర్కొన్నారు. గోల్డ్ లోన్ రూపంలో పిటిషనర్లు తీసుకున్న రుణం రూ.20లక్షలు మాత్రమే. ఆ సొమ్మును కూడా ఇతర అవసరాల కోసం ఖర్చు చేసినట్టు బ్యాంకు స్టేట్‌మెంట్‌లో స్పష్టంగా ఉంది. మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాంపై భూ లావాదేవీలకు సంబంధించి, నకిలీ ధ్రువీకరణ పత్రాల వినియోగం జరిగిందనే ఆరోపణలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమయ్యాయి.

గతంలో తమ్మినేని విద్యార్హతలపై వచ్చిన నకిలీ సర్టిఫికెట్ల వివాదం ఇంకా ప్రజల మదిలో ఉండగానే, ఇప్పుడు ఒక వ్యక్తి మరణించినట్లు తప్పుడు ధృవీకరణ పత్రం సృష్టించి కోట్ల రూపాయల విలువైన భూమిని అక్రమంగా పొందేందుకు ప్రయత్నించారనే ఆరోపణలు వెలుగులోకి రావడం మరింత తీవ్రమైన అంశంగా చూడాలి. 2023లో తమ్మినేని సీతారాం విద్యార్హతలపై తెలుగుదేశం పార్టీ నిలదీసింది. ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్న విద్యార్హతలకు సంబంధించి సమాచార హక్కు చట్టం ద్వారా సేకరించిన వాస్తవాలను బయటపెట్టినా తమ్మినేని తేలుకుట్టిన దొంగలా వ్యవహరించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వారిని నాగర్‌కర్నూల్ స్టడీ సెంటర్లో 2015 సంవత్సరంలో చదివిన మొత్తం విద్యార్థుల వివరాలు (పేర్లు, హాల్ టిక్కెట్ నెంబర్, కోర్స్) సమాచార హక్కు చట్టం ద్వారా అడగడం జరిగింది. ఉస్మానియా యూనివర్సిటీ అధికారులు సమాచార హక్కు చట్టం ద్వారా ఇచ్చిన సమాచారం ప్రకారం తమ్మినేని సీతారాం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ పరిధిలోని నాగర్‌కర్నూల్ స్టడీ సెంటర్ నుంచి 2015-18 మధ్య (హాల్ టికెట్ నెం.1791548430) బీకాం పూర్తి చేసినట్టు సర్టిఫికెట్టు సమర్పించారు. కానీ నాగర్‌కర్నూల్ స్టడీ (అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ) సెంటర్లో చదివిన మొత్తం 839 మంది విద్యార్థుల పేర్ల లిస్టులో తమ్మినేని సీతారాం పేరు లేదు. తమ్మినేని సీతారాం తనదిగా చెబుతున్న హాల్ టిక్కెట్ నెం.1791548430 మాత్రం డి.భగవంత్ రెడ్డి తండ్రి బి.స్వామిరెడ్డి పేరు మీద వుంది. దీనిని బట్టి తమ్మినేను సీతారాంది నకిలీ సర్టిఫికెట్ అని స్పష్టంగా అర్థమైంది. 28.07.2021న మూడేళ్ల ఎల్‌ఎల్‌బీ కోర్సు కోసం తమ్మినేని సీతారాం సమర్పించిన అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ సర్టిఫికెట్ ప్రతులు నిజమైనావా? కావా తేల్చమని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వారికి ఇచ్చి రికార్డులు పరిశీలించి తెలపమన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా సర్టిఫికెట్ సబ్మిట్ చేసి సమాచారం అడగగా సీతారాం సర్టిఫికెట్‌ను రికార్డుల్లో పరిశీలించి తమ రికార్డుతో మాచ్ కావడం లేదని, మా రికార్డులో లేవని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధికారికంగా ధ్రువీకరించింది. ఆ విధంగా తమ్మినేని డిగ్రీ డిస్కంటిన్యూ నకిలీ సర్టిఫికెట్ల వ్యవహారాలు వెలుగులోకి వచ్చాయి. ఆనాడు తమ్మినేని సీతారాం బీకాం డిగ్రీ సర్టిఫికెట్, ప్రొవిజనల్, మైగ్రేషన్, టీసీ అన్నీ నకిలీవేనని స్పష్టమైంది. తమ్మినేని సీతారాం నకిలీ సర్టిఫికెట్ల వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరపాలని, దోషులను కఠినంగా శిక్షించాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేసినా పట్టించుకోకుండా రాజకీయ విమర్శగా తోసిపుచ్చారు.

గతంలో రాష్ట్రంలో అనేక మంది స్పీకర్లుగా వున్నారు. కానీ ఎవరూ కూడా ప్రతిపక్ష సభ్యులపై తమ్మినేని సీతారాం వలే అహంకారంతో తీవ్ర పదజాలంతో దురుసుగా ప్రవర్తించలేదు. కనీసం సభా మర్యాద పాటించకుండా ఐదేళ్లు ప్రతిపక్ష సభ్యులపై కాలకూట విషం చిమ్మారు. ఏకపక్షంగా, బాధ్యత లేకుండా అసెంబ్లీ తన జాగీరు అన్నట్టు వ్యవహరించారు. శాసనసభలో ప్రతి పక్షనేత చంద్ర బాబుపైకి వైసీపీ సభ్యులను ఉసిగొల్పి తిట్టించడం తప్ప ఏనాడూ స్పీకర్‌గా సభలో ప్రజా సమస్యలపై చర్చించి ఎరుగరు. ఏదైనా అంశంపై ప్రతిపక్షం పట్టుబడితే తీవ్ర స్వరంతో నీచంగా మాట్లాడిన సందర్భాలూ వున్నాయి. ఐదేళ్లలో ఏ అంశం పైనా ప్రతిపక్షానికి అవకాశమివ్వలేదు. ప్రతిపక్షం వాస్తవాలు చెప్పడానికి ప్రయత్నిస్తే మైక్ కట్ చేశారు. ప్రతిపక్ష సభ్యులను యూజ్‌లెస్ ఫెలోస్ అనడం, ప్రతిపక్ష సభ్యులు తనవాళ్లు కాదంటూ మాట్లాడటం అంటే స్పీకర్ స్థానానికి విలువను ఎంత దిగజార్చారో అర్థం చేసుకోవాలి. అధికార మదంతో కన్నుమిన్ను కానకుండా స్పీకర్‌గా వుండి... బ్లాక్‌క్యాట్ కమాండోస్‌ను తొలగిస్తే చంద్రబాబు ఫినిష్ అయిపోతారు అంటూ వికృతమైన వ్యాఖ్యలు చేసి రాజ్యాంగ పదవికి దహన సంస్కారం చేశారు.

ఏది ఏమైనా తప్పుడుధ్రువీకరణ పత్రం సృష్టించి కోట్ల రూపాయల విలువైన భూమిని అక్రమంగా పొందేందుకు ప్రయత్నించారనే ఆరోపణలు వెలుగులోకి రావడం మరింత తీవ్రమైన అంశంగా ప్రభుత్వం పరిగణించాలి. గతంలో తమ్మినేని విద్యార్హతలపై వచ్చిన నకిలీ సర్టిఫికెట్ల వివాదంపై కూటమి ప్రభుత్వం ఆదేశించిన విచారణను వేగవంతం చేసి వాస్తవాలు బయటపెట్టాలి.

**- నన్నూరి నర్సిరెడ్డి**

**టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి**

చైతన్యరథం

# సిటీ ఫ్లడ్ అలర్ట్

- ప్రత్యేక వ్యవస్థను రూపొందించిన ఆర్టీజీఎస్
- వరదల నియంత్రణకు డిజిటల్ ఎలివేషన్ మోడల్
- రెండు రోజులు ముందుగానే వర్షాలపై అంచనాలు
- ఆరు గంటలకు ముందే ఆకస్మిక వరద ముప్పును పసిగట్టే వ్యవస్థ
- వరద ప్రభావిత ప్రాంతాల్లో హాట్ స్పాట్‌ల గుర్తింపు
- ఆర్టీజీఎస్ సహకారంతో యంత్రాంగానికి ముందస్తు హెచ్చరికలు పంపనున్న ఏపీఎస్‌డీఎంఏ
- మొదట విజయవాడలో అమలు... త్వరలో మిగిలిన పట్టణాలు, నగరాలకు విస్తరణ




(అమరావతి-చైతన్యరథం)

బుడమేరు... విజయవాడ నగరానికి నిత్యం పొంచి ఉన్న వరద ముప్పు ఇది. ఆకస్మిక వరదలతో నగరంపై ఎప్పుడు విరుచుకుపడుతుందో తెలీని ప్రమాదకరమైన వాగు. వరద ముప్పు నుంచి విజయవాడ నగరానికి శాశ్వత అడ్డుకట్ట వేయడానికి ప్రభుత్వం పలు రకాల ప్రయత్నాలు చేస్తోంది. ఈ నగరమే కాదు ఇప్పుడు మారుతున్న వాతారవణ మార్పుల ప్రభావంతో పట్టణ ప్రాంతాల్లోనూ వరదల ముప్పు పెరుగుతోంది. ఈ నేపథ్యంలో విపత్తులు సంభవించే ముందే వాటిని అంచనా వేసి ముందస్తు చర్యలు చేపట్టేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం "సిటీ ఫ్లడ్ అలర్ట్" అనే సాంకేతిక వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చింది. రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ అభివృద్ధి చేసిన ఈ సాంకేతిక వ్యవస్థను పట్టణ వరదలను ముందుగానే గుర్తించి సంబంధిత యంత్రాంగాన్ని అధికారులను అప్రమత్తం చేస్తూ సమయానుకూల చర్యలు చేపట్టడానికి దోహదపడుతుంది. ఆర్టీజీఎస్‌లోని అవేర్ విభాగం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ (ఏపీఎస్‌డీఎంఏ)తో కలిసి ఐఐటీ గాంధీనగర్ నిపుణుల సహకారంతో ఈ సిటీ ఫ్లడ్ అలర్ట్ వ్యవస్థను రూపొందించింది. కృత్రిమ మేధస్సు, ఉపగ్రహ ఆధారిత చిత్రాల విశ్లేషణ, ప్రిడిక్టివ్ అనలటిక్స్, హైడ్రోలాజికల్ మోడలింగ్ వంటి అత్యాధునిక టెక్నాలజీ మేళవింపుతో పట్టణ ప్రాంతాలకు కచ్చితమైన వరద అంచనాలు, ముందస్తు హెచ్చరికలను జారీ చేస్తుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూచనల మేరకు ఆర్టీజీఎస్ రూపొందించిన ఈ వ్యవస్థ ముందస్తు విపత్తు నిర్వహణకు, పట్టణాల వాతావరణ అనుకూల సామర్థ్య పెంపునకు కీలకంగా పనిచేస్తుంది.

## ఇదో డిజిటల్ రక్షా కవచం

పట్టణాలకు పొంచి ఉన్న వరద విపత్తుల నుంచి భయటపడటానికి ఇది డిజిటల్ రక్షాకవచంగా పని చేస్తుంది. సిటీ ఫ్లడ్ అలర్ట్ వ్యవస్థలో ఉపగ్రహ చిత్రాల ఆధారంగా రూపొందించిన హై రెజల్యూషన్ డిజిటల్ ఎలివేషన్ మోడల్ కీలకం. విజయవాడకు సంబంధించిన ఉపగ్రహ చిత్రాలు తీసుకుని నగరంలో గత 30 సంవత్సరాల్లో వచ్చిన వరదలు, కురిసిన వర్షాలు, నగరానికి వచ్చిన నీటి పరిమాణం తదితర అంశాలతో కూడిన హిస్టారికల్ డేటాను డిజిటలీకరణ చేశారు. తద్వారా నగరంలో వరద ప్రభావిత ప్రాంతాలతో పాటు ఎక్కడ అధికంగా వర్షాలు పడొచ్చు, ఎక్కడ వరదలు రావొచ్చు, ఎక్కడ నీరు ముందుకెళ్లకుండా నిలిచిపోవచ్చు అనేదాన్ని వార్డుల వారీగా మ్యాపింగ్ చేశారు. వరద ముప్పు ఎక్కువ ఉండటానికి ఆస్కారమున్న ప్రాంతాలను హాట్



స్పాట్‌లుగా గుర్తించి మ్యాపింగ్ చేశారు.

## ఆరు గంటలు ముందుగానే అంచనా


భవిష్యత్తులో విజయవాడకు ఎప్పుడు ఆకస్మిక వరదలు (ఫ్లాష్ ఫ్లడ్స్) ఏర్పడినా సిటీ ఫ్లడ్ అలెర్ట్ వ్యవస్థ ఆరు గంటలు ముందుగానే పసిగడుతుంది. నగరంలో వర్ష సూచనలను రెండు రోజులు ముందుగానే ఆర్టీజీఎస్ పసిగడుతుంది. భవిష్యత్తులో బుడమేరు నుంచి ఆకస్మిక వరదలు వస్తే దాన్ని ఆరు గంటలు ముందుగానే కృత్రిమ మేథ ద్వారా ఈ వ్యవస్థ అంచనా వేస్తుంది. ఈ సమాచారాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్‌డీఎంఏ) ఆటోమేటిగ్గా వెళ్లేలా అనుసంధానం చేశారు. ఆ సంస్థ నుంచి ఆటోమేటిగ్గా విజయవాడ నగరపాలక సంస్థ అధికారులు, జిల్లా యంత్రాంగానికి, వార్డుల బాధ్యతలు చూస్తున్న అధికారుల మొబైల్ ఫోన్లకు ముందస్తు వరద హెచ్చరికలు వెళ్లిపోతాయి. దీంతో యంత్రాంగం ముందుగానే అప్రమత్తమై నీరు నిలిచిపోవడానికి ఆస్కారమున్న ప్రాంతాల్లో నీరు నిలవ ఉండకుండా చేయగలుగుతారు. వరద ముప్పు ఉండబోయే ప్రాంతాల్లోని ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయగలుగుతారు. అక్కడి నుంచి ప్రజలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించగలుగుతారు. తద్వారా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా కాపాడగలుగుతారు.

## త్వరలో అన్ని మున్సిపాల్టీలకు

ఈ సిటీ ఫ్లడ్ అలర్ట్ వ్యవస్థను ముందుగా విజయవాడ నగరంలో వరదల నియంత్రణ కోసం రూపొందించారు. త్వరలోనే రాష్ట్రంలోని అన్ని నగరాలు, పట్టణాలకు విస్తరించనున్నారు. ప్రతి నగరం, పట్టణాన్ని దీనికోసం ప్రత్యేకంగా డిజిటలీకరణ చేస్తారు. ఆయా పట్టణాలు, నగరాల్లో గతంలో వచ్చిన వరదల హిస్టారికల్ డేటా ఆధారంగా విశ్లేషణ చేసి అయా ప్రాంతాల్లో వరద ముప్పు హాట్ స్పాట్లు రూపొందిస్తారు.

## గుర్గావ్‌లో విజయవంతం

గాంధీనగర్ ఐఐటీ నిపుణులు ఈ సిటీ ఫ్లడ్ అలర్ట్ వ్యవస్థను గుర్గావ్ నగరంలో వరదల నివారణకు ప్రయోగాత్మకంగా అమలు చేసి విజయం సాధించారు. ఈ అప్లికేషన్‌ను వారు 'ఫ్లడ్ అస్త్ర' పేరుతో అమలు చేశారు. అదే రీతిలో విజయవాడ నగరానికి, రాష్ట్రంలోని అన్ని యూఎల్‌బీల్లోనూ సిటీ ఫ్లడ్ అలర్ట్ పేరిట ఈ అప్లికేషన్‌ను అమలు చేయనున్నారు.









"అన్ని ఇజాలు చూశాం... ఇక మిగిలింది టూరిజమే" అనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆలోచనలను కార్యరూపంలోకి తీసుకొస్తూ ... గత రెండేళ్లలో ఆంధ్రప్రదేశ్ పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖలు అపూర్వమైన పురోగతి సాధించాయి.

ఒకప్పుడు నిర్లక్ష్యానికి గురైన ఈ రంగాలు నేడు రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కీలకమైన ఇంజిన్లుగా మారుతున్నాయి. పెట్టుబడులు, ఉపాధి, అంతర్జాతీయ గుర్తింపు, సాంస్కృతిక పునరుజ్జీవనం, సినీ పరిశ్రమ అభివృద్ధి... ఇలా ప్రతి రంగంలోనూ కూటమి ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగుతోంది.

2 ఏళ్ల నమ్మకం
అభివృద్ధి, సంక్షేమం

# పర్యాటక వైభవం... కళా వికాసం

### పర్యాటకానికి పారిశ్రామిక హోదా... అభివృద్ధికి కొత్త దిశ

రాష్ట్రంలో పర్యాటక రంగానికి తొలిసారిగా పారిశ్రామిక హోదా కల్పించి 2024-29 నూతన పర్యాటక పాలసీని ప్రవేశపెట్టింది కూటమి ప్రభుత్వం. దీనిద్వారా రాష్ట్రంలో భారీ పెట్టుబడులను ఆకర్షించి లక్షలాది మందికి ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. గత రెండేళ్లలో 117 ప్రముఖ సంస్థలతో ఎంవోయూలు కుదుర్చుకుని రూ.20వేల కోట్ల పెట్టుబడులకు మార్గం సుగమం చేసింది. ఈ ప్రాజెక్టులు పూర్తిగా అమల్లోకి వస్తే 1,22,637 మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి లభిస్తుంది.

### హోటల్ రంగంలో భారీ విస్తరణ

పర్యాటకుల అవసరాలకు అనుగుణంగా రాష్ట్రంలో హోటల్ మౌలిక వసతులను విస్తరిస్తోంది ప్రభుత్వం. ప్రస్తుతం ఉన్న 4,390 గదులకు అదనంగా 9,042 కొత్త గదులు. 50 కొత్త హోటళ్లకు అనుమతులు. వాటిలో 42 హోటళ్లు నిర్మాణ దశలో వున్నాయి. వీటి ద్వారా 48,168 ఉద్యోగాలు. పీపీపీ విధానంలో హోటల్ రంగాన్ని ప్రోత్సహిస్తూ ఐదేళ్లలో 50వేల గదులు ఏర్పాటు చేయడమే ప్రభుత్వ లక్ష్యం.


### 25 టూరిజం సర్క్యూట్లు-ప్రపంచ స్థాయి గమ్యస్థానాల వైపు అడుగులు

విశాఖపట్నం, అరకు, రాజమహేంద్రవరం, అమరావతి, శ్రీశైలం, గండికోట, తిరుపతిలను యాంకర్ హబ్‌లుగా అభివృద్ధి చేస్తూ 25 ప్రత్యేక పర్యాటక సర్క్యూట్లను రూపొందిస్తోంది ప్రభుత్వం. ఇందులో భాగంగా బీచ్, టెంపుల్, క్రూయిజ్, అడ్వెంచర్, ఎకో, వెల్‌నెస్, కల్చరల్, హెరిటేజ్, బౌద్ధ, కలినరీ, బ్యాక్‌వాటర్ టూరిజం రంగాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోంది.

**ఏపీటీడీసీ ఆధునికీరణ:** రూ.125.53 కోట్లతో రాష్ట్రంలోని 17 పర్యాటక కేంద్రాల్లో ఉన్న రిసార్టులు, హోటళ్లను ఆధునీకరిస్తోంది ప్రభుత్వం.

- 600 గదుల అభివృద్ధి
- 11 రెస్టారెంట్లు
- 8 బార్లు
- ఏడు కాన్ఫరెన్స్ హాళ్లు
- ల్యాండ్‌స్కేపింగ్
- సీసీ రోడ్లు
- వాచ్ టవర్లు
- వాక్‌వేలు
- బాహ్య విద్యుదీకరణ

వంటి మౌలిక వసతులు కల్పిస్తున్నారు.




## కూటమి ప్రభుత్వ సారధ్యంలో రాష్ట్రంలో సాంస్కృతిక పునరుజ్జీవం




### దేశీయ పర్యాటకంలో ఏపీకి భారీ వృద్ధి

గత ప్రభుత్వంలో వెనుకబడిన పర్యాటక రంగాన్ని కేవలం రెండేళ్లలోనే దేశంలో గుర్తింపు పొందే స్థాయికి తీసుకొచ్చింది కూటమి ప్రభుత్వం.

- దేశీయ పర్యాటకుల రాక 17% పెరుగుదల
- 37 కోట్ల ఫుట్‌ఫాల్
- విదేశీ పర్యాటకులు 2.62 లక్షలు
- దేశంలో 16వ స్థానం నుంచి 13వ స్థానానికి ఏపీ చేరుకుంది. ఇది ప్రభుత్వ సమర్థవంతమైన ప్రణాళికలకు నిదర్శనం.

### రుషికొండకు మళ్లీ పర్యాటక వైభవం

గత ప్రభుత్వ నిర్ణయాలతో దెబ్బతిన్న రుషికొండ పర్యాటక అభివృద్ధిని పునరుద్ధరిస్తోంది కూటమి ప్రభుత్వం. కేబినెట్ సబ్ కమిటీ సిఫార్సుల మేరకు రుషికొండను ప్రజల కోసం రిసార్ట్‌గా అభివృద్ధి చేయాలని నిర్ణయించింది.

### పర్యాటకుల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం

పర్యాటక రంగంలో భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది.

- ప్రత్యేక బీచ్ ప్రొటెక్షన్ ఫోర్స్
- విశాఖ, సూర్యలంకల్లో బీచ్ షాక్ విధానం
- భద్రతతో కూడిన బీచ్ పర్యాటకం
- అసాంఘిక కార్యకలాపాల నివారణ వంటి చర్యలు చేపట్టింది.

### హోమ్‌స్టేలు-గ్రామీణ పర్యాటకానికి కొత్త ఊపు

రాష్ట్రవ్యాప్తంగా 1,855 హోమ్‌స్టేలను ఒకే వేదికపైకి తీసుకొచ్చే ప్రత్యేక పోర్టల్‌ను ప్రభుత్వం రూపొందించింది.

- కారవ్యానన పాలసీ
- బెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్ పాలసీ
- టూరిజం ల్యాండ్ అలాట్‌మెంట్ పాలసీ-2025

వంటి సంస్కరణలను తీసుకొచ్చింది.

### ఆధ్యాత్మిక పర్యాటకానికి పెద్దపీట

రాష్ట్రంలోని 21 ప్రముఖ ఆలయాల వద్ద టెంట్ సిటీల ఏర్పాటు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి.

అదే సమయంలో గోదావరి పుష్కరాలు-2027, కృష్ణా పుష్కరాలు-2028లను ప్రపంచ స్థాయిలో నిర్వహించేందుకు ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందిస్తోంది ప్రభుత్వం.

### కేంద్రం నుంచి రూ.428 కోట్ల నిధులు

కేంద్ర ప్రభుత్వ సహకారంతో 8 ప్రధాన పర్యాటక ప్రాజెక్టులకు రూ.428 కోట్ల నిధులు సాధించింది. వాటిలో...సూర్యలంక బీచ్, బొర్రా గుహలు, అఖండ గోదావరి, గండికోట, అన్నవరం, సింహాచలం, అహోబిలం, నాగార్జునసాగర్ బౌద్ధ సర్క్యూట్ అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి.

### సాంస్కృతిక రంగానికి పునర్వైభవం

తెలుగు సంస్కృతిని ప్రపంచానికి చాటిచెప్పే దిశగా ప్రభుత్వం విశేష కృషి చేస్తోంది. రెండేళ్లలో... కళారత్న పురస్కారాలు, ఉగాది పురస్కారాలు, బుద్ధ జయంతి, ఎన్టీఆర్ జయంతి, గురజాడ, అల్లూరి, ఘంటసాల, గుర్రం జాషువా, ప్రకాశం పంతులు, బళ్లారి రాఘవ వంటి మహనీయుల జయంతులు, వర్ధంతులను ఘనంగా నిర్వహించింది.

### కళాకారులకు అండగా ప్రభుత్వం

- కళాకారుల పెన్షన్ల పునరుద్ధరణ
- కూచిపూడి ఉపాధ్యాయుల పథకం పునరుద్ధరణ
- ప్రతి జిల్లాకు మ్యూజిక్ కాలేజ్
- "కృష్ణవేణి సంగీత నీరాజనం"
- తిరుపతిలో IGNCA ప్రాంతీయ కేంద్రం
- 550 మంది కళాకారులతో అమరావతి చిత్రకళా వీధి
- కొండపల్లి టాయ్స్ ఫెస్టివల్
- పిఠాపురం సంక్రాంతి సంబరాలు...

వంటి కార్యక్రమాలతో సాంస్కృతిక రంగానికి కొత్త ఊపు తీసుకొచ్చింది.

### ఆరెంజ్ ఎకానమీతో రాష్ట్ర బ్రాండింగ్

సంస్కృతి, కళలు, పర్యాటకం, సృజనాత్మక పరిశ్రమలను సమన్వయం చేస్తూ ఆరెంజ్ ఎకానమీ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోంది. రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో 2027లో ప్రత్యేక క్రియేటివ్ ఎకానమీ వర్క్‌షాప్ నిర్వహించనుంది.

### సినీ పరిశ్రమకు స్వర్ణయుగం

ఆంధ్రప్రదేశ్‌ను సినీ నిర్మాణానికి అనువైన గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. త్వరలో

- నూతన ఫిల్మ్ పాలసీ
- సింగిల్ విండో అనుమతులు
- భూముల కేటాయింపు
- స్టూడియోలు
- డబ్బింగ్ థియేటర్లు
- రీ రికార్డింగ్ సెంటర్లు,
- ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్ వంటివి అమల్లోకి రానున్నాయి.

### మళ్లీ నంది అవార్డులు

ఎన్నో ఏళ్లుగా నిలిచిపోయిన నంది అవార్డులను మళ్లీ ప్రారంభిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. గతంలో ప్రకటించి ఇవ్వని అవార్డులు, 2025 నుంచి ప్రతి ఏటా నంది అవార్డులు, నంది నాటకోత్సవాలు, టీవీ అవార్డులు, థియేటర్ అవార్డు కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నారు.

### సినీ పరిశ్రమకు ప్రోత్సాహకాలు

- రూ.100 కోట్లకు పైబడిన సినిమాలకు తొలి 10 రోజులు టికెట్ ధర పెంపు అవకాశం
- షూటింగ్ అనుమతులు ఉచితం
- లో బడ్జెట్ సినిమాలకు వేగవంతమైన అనుమతులు
- పూర్తిగా ఏపీలో షూటింగ్ చేసిన 15 చిత్రాలకు ఒక్కో చిత్రానికి రూ.10 లక్షలు సబ్సిడీ
- ఇప్పటికే 9 సినీ మౌలిక వసతుల యూనిట్లకు అనుమతులు
- 24 క్రాఫ్ట్స్ కళాకారుల డేటా బ్యాంక్ సిద్ధం

వంటి చర్యలతో సినీ పరిశ్రమకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది.



### జాతీయ స్థాయిలో గుర్తింపు

పర్యాటక రంగంలో ఆంధ్రప్రదేశ్‌కు జాతీయ స్థాయిలో అనేక గుర్తింపులు లభించాయి.

- Best Tourism Promotion State Award
- అరకు వ్యాలీకి Instagrammable Landscape Award లభించడం రాష్ట్ర ప్రతిష్టను పెంచాయి.

కూటమి ప్రభుత్వ లక్ష్యం కేవలం పర్యాటక అభివృద్ధి మాత్రమే కాదు. పర్యాటకం, సంస్కృతి, సినిమా రంగాలను సమన్వయం చేసి ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ స్థాయి బ్రాండ్‌గా నిలబెట్టడం. భారీ పెట్టుబడులు, లక్షలాది ఉద్యోగాలు, అంతర్జాతీయ గుర్తింపు, స్థానిక కళాకారులకు గౌరవం, సినీ పరిశ్రమకు ప్రోత్సాహం... ఈ సమగ్ర కార్యాచరణతో గత రెండేళ్లలో బలమైన పునాది వేసిన ప్రభుత్వం, రాబోయే సంవత్సరాల్లో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అత్యుత్తమ పర్యాటక, సాంస్కృతిక, సృజనాత్మక ఆర్థిక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా దూసుకుపోతోంది.

**శశికుమార్**
తెలుగుదేశం సైనికుడు



జోన్ - 1
(శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అరకు)
చైతన్యరథం

## కూటమి పాలనలో ఇంటింటా సంతోషాలు వెల్లువ : గిడ్డి ఈశ్వరీ



పాడేరు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో ఇంటింటా సంతోషాలు వెల్లువెత్తుతున్నాయి. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పాడేరులో సోమవారం చేపట్టిన ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో ఈ విషయం స్పష్టమైంది. తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, మాజీ శాసనసభ్యులు గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో పాడేరు పట్టణంలో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ రెండేళ్ల కాలంలో కూటమి ప్రభుత్వం అందించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, శ్రీ శక్తి, ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, మెగా డీఎస్సీ, రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు, ఎన్టీఆర్ గృహ నిర్మాణాలు, గిరిజన ప్రాంతంలో భారీ ఎత్తున రహదారుల నిర్మాణం, విద్యార్థులకు మెస్‌ఛార్జీల పెంపు, ఫీజు రియంబర్స్‌మెంట్ వంటి పథకాలను ప్రజలు వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

● శ్రేణులకు పిలుపునిచ్చిన ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి



కురుపాం (చైతన్యరథం): మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలోని కురుపాం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం నాడు నిర్వహించిన కూటమి పార్టీ శ్రేణుల సన్నాహక సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఉత్తరాంధ్ర అభివృద్ధికి గ్రోత్ ఇంజిన్‌గా నిలవనున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణం గడువులోగా పూర్తికావడం వెనుక ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌ల విశేష కృషి ఉందని పేర్కొన్నారు. ఆగస్టు 1న ప్రతిష్ఠాత్మకంగా జరగనున్న భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరుకానున్న నేపథ్యంలో కురుపాం నియోజకవర్గం నుంచి భారీగా జన సమీకరణ చేపట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రధానమంత్రికి ఘన స్వాగతం పలికేలా అన్ని ఏర్పాట్లలో భాగస్వాములు కావాలని సూచించిన ఎమ్మెల్యే, నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## పార్వతీపురంలో ఉత్సాహంగా ఇంటింటికి తెలుగుదేశం



పార్వతీపురం (చైతన్యరథం): రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల పూర్తి అవుతున్న సందర్భంగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఆధ్వర్యంలో పార్వతీపురం పట్టణం ఐదో వార్డులో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం సోమవారం ఉత్సాహంగా జరిగింది. ఎమ్మెల్యేతో పాటు పరిశీలకులు కోరాడ రాజాబాబు, నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం నుండి అందుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాల గురించి ప్రజల అభిప్రాయాలను ఆరా తీశారు. అలాగే ఇంకా ఏదైనా అవసరాలు ఉన్నాయా అని ప్రజలతో మాట్లాడారు. ఐదో వార్డుకు వచ్చిన ఎమ్మెల్యే విజయ్ చంద్రకు అక్కడి ప్రజలు తెలుగుదేశం నాయకులు ఘనస్వాగతం పలికారు. పూలమాలలు వేసి, బాణా సంచాతో తమ అభిమానాన్ని ప్రదర్శించారు. అనంతరం ఎమ్మెల్యే విజయ్ చంద్ర మీడియాతో మాట్లాడుతూ... చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తూ ప్రజల ఆదరాభిమానాలను మెండుగా సంపాదించిందనీ వెల్లడించారు. ముఖ్యంగా పెన్షన్ పెంపు, అన్నదాత సుఖీభవ, స్త్రీ శక్తిలో మూడు సిలిండర్లు, మహిళలకు, వికలాంగులకు ఉచిత బస్సు, విద్యార్థులకు తల్లికి వందనం, చేనేత కార్మికులకు, గీత కార్మికులకు, మత్స్యకారులకు, ఆటో డ్రైవర్లకు, చేయూత వంటి పథకాలతో ప్రజల హృదయాలలో ప్రభుత్వం సుస్థిర స్థానాన్ని సంపాదించుకుందని పేర్కొన్నారు. ఏ ఇంటికి వెళ్లిన ప్రజలు మనస్ఫూర్తిగా ఆదరిస్తూ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి చంద్రబాబును కొనియాడుతున్నారని తెలియజేశారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

● రంపచోడవరంలో ఇంటింటి ప్రచారం చేపట్టిన ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి



రంపచోడవరం (చైతన్యరథం): అరాచక పాలన నుండి అభివృద్ధి సంక్షేమాల పరుగులు పెట్టించే కూటమి పాలనపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. రాజవొమ్మంగి మండలం చిన్నయ్యంపాలెం గ్రామంలో సోమవారం తెలుగుదేశం పార్టీ నాయకులు సౌజన్యంలో రెండేళ్ల నమ్మకం, సంక్షేమం అభివృద్ధిపై "ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆమె ప్రతీ ఇంటికీ వెళ్ళి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. గత ప్రభుత్వం చేయకుండా రాష్ట్రాన్ని నిలువునా ముంచిన పలు విషయాలపై ప్రజలకు వివరించారు. అలాగే మాట ఇచ్చిన ప్రకారం ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్లు పెంచి అందిస్తున్నట్లు స్పష్టం చేశారు. గృహిణులకు సంవత్సరానికి అందించే గ్యాస్ సిలిండర్ లు రాయితీలుపై చైతన్యం చేశారు. గత ప్రభుత్వం అమ్మవడి పథకం ద్వారా ఒక ఇంట్లో చదువుకునే అందరికీ అమలు చేస్తామన్న జగన్ కేవలం ఒక విద్యార్థికి మాత్రమే అమలు చేయడం సిగ్గుచేటన్నారు. కానీ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో కుటుంబంలో అందరి పిల్లలకు దీనిని అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. రైతన్న కోసం ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా, వగైరా అవసరమైన ఎరువులు సరఫరాలో ఎలాంటి జాప్యం లేకుండా అంద జేస్తున్నామన్నారు. అలాగే రైతులకు వారి వ్యవసాయ పనులు పెట్టుబడులకు అందజేసే అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం ద్వారా ఎలాంటి తారతమ్యం లేకుండా నిధులు విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇవే కాకుండా అభివృద్ధిని కూడా పారదర్శకంగా అత్యంత వేగంగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## పలాసలో ఇంటింటికి కూటమి ప్రభుత్వం



పలాస (చైతన్యరథం): పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు, మొగిలిపాడులో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన 'ఇంటింటికి కూటమి ప్రభుత్వం' కార్యక్రమాన్ని, పలాస నియోజకవర్గంలో ఎమ్మెల్యే గౌతు శిరీష ఆదేశాల మేరకు సోమవారం ప్రారంభించారు. నాయకులు ప్రతి ఇంటిని సందర్శించి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. గత ప్రభుత్వ పాలనలో నెలకొన్న సమస్యలను అధిగమిస్తూ కూటమి ప్రభుత్వం పారదర్శకంగా ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తోందన్నారు. ఇలాంటి ప్రజా పాలన కొనసాగితే రాష్ట్రంలో మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఏపీ టీపీసీ చైర్మన్ వజ్జ బాబురావు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మల్లా శ్రీనివాసరావు, తదితర అధికారులు పాల్గొన్నారు.

## కూటమితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

### మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఆధ్వర్యంలో పార్టీలోకి చేరికలు



సాలూరు (చైతన్యరథం): కూటమి రెండేళ్ల పాలన పట్ల ప్రజలకు నమ్మకం కలిగిందని, వైసీపీ పాలనలో అధోగతి పాలైన రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తన అనుభవంతో ముందుకు తీసుకువెళ్తున్నారని కాబట్టే వైసీపీ శ్రేణులు సైతం పార్టీ పట్ల ఆకర్షితులౌతున్నారని రాష్ట్ర స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వ్యాఖ్యానించారు. సోమవారం నియోజకవర్గంలో గిరిజన గ్రామాల నుండి 250 కుటుంబాలు వైసీపీని వీడి ఆమె సమక్షంలో టీడీపీలో చేరారు. పాంచాలి పంచాయితీ, పెద జీలుగువలస, సీతంపేట గ్రామాల మండల పార్టీ అధ్యక్షుడు యుగంధర్ ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. పార్టీలోకి చేరిన వారికి మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం రెండేళ్ల కూటమి పాలనలో చేపట్టిన సంక్షేమాన్ని ఇంటింటి వివరించే కార్యక్రమంలో ఆమె... పలు గ్రామాల్లో పర్యటించి కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఇంటింటి ప్రచారం చేపట్టిన మంత్రి గుమ్మిడి సంధ్యారాణికి స్థానిక మహిళలు, కార్యకర్తలు, నాయకులు, గ్రామస్తులు మేళతాళాలతో, థింసానృత్యాలతో పెద్దఎత్తున స్వాగతం పలికారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, నియోజకవర్గంలో మంత్రి సంధ్యారాణి నిరంతరం ప్రజాదర్బార్ నిర్వహిస్తూ, ప్రజా సమస్యలు పరిష్కారం చేస్తూ, నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చూసి టీడీపీ పార్టీలో చేరినట్లు పలువురు తెలిపారు. పార్టీలో చేరిన వారికి ఎల్లవేళలా అండగా ఉంటామని, సంక్షేమం, అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఈ సందర్భంగా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వెల్లడించారు.

## కూటమి పాలనతో ఇంటింటా సంక్షేమ ఫలాలు

●అరకులో ఇంటింటి కార్యక్రమంలో చేపట్టిన సియ్యారి దొన్నుదొర



అరకు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ రెండేళ్ల కాలంలో ప్రతి ఇంటిలోనూ సంక్షేమ ఫలాలు అందాయని తెలుగుదేశం పార్టీ అరకు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం ప్రాంతీయ జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర పేర్కొన్నారు. తెలుగుదేశంపార్టీ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ యువ నాయకులు నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు సోమవారం పద్మాపురం గ్రామంలో ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ రెండేళ్ల కాలంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమ అభివృద్ధి ఫలాలను వివరించారు. ఏ కుటుంబానికి ఏ స్థాయిలో మేలు జరిగిందన్న విషయాలపై అవగాహన కల్పించారు. తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ పరిశీలకులు మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగ జగదీష్, శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ సత్యనారాయణ హాజరైన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఈ సందర్భంగా దొన్ను దొర మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం రెండేళ్ల కాలంలో అందించిన సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికి అందాయన్నారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, శ్రీ శక్తి, 3 గ్యాస్ సిలిండర్ల ఉచితం, మెగా డీఎస్సీ, రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు అందజేత, గృహ నిర్మాణాలు, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, అన్నా క్యాంటీన్లు వంటి పథకాలు ద్వారా ప్రతి ఇంట్లోనూ మేలు జరిగిందన్నారు.

## తీరప్రాంత మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలి

**●కేంద్రాన్ని కోరిన ఎంపీ సానా సతీష్‌బాబు**




కాకినాడ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో డీప్‌వాటర్, అల్ట్రా డీప్‌వాటర్ చమురు, సహజవాయు అన్వేషణ ప్రాజెక్టులు, వాటి ద్వారా ఉపాధి అవకాశాలు, అలాగే తీరప్రాంత నగరాల్లో వరదనీటి నిర్వహణ, కాకినాడలో చేపట్టిన పరిశోధనలు, మౌలిక వసతుల అభివృద్ధిపై రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేంద్ర పెట్రోలియం మరియు సహజవాయు మంత్రిత్వ శాఖ సమాధానమిస్తూ, ఆంధ్రప్రదేశ్ తీరంలోని కృష్ణా-గోదావరి బేసిన్‌లో తొమ్మిది డీప్‌వాటర్, అల్ట్రా డీప్‌వాటర్ అన్వేషణ, ఉత్పత్తి బ్లాక్‌లు ప్రస్తుతం కార్యకలాపాల్లో ఉన్నాయని వెల్లడించింది. ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రత్యక్ష, పరోక్షంగా ఉపాధి అవకాశాలు, స్థానిక నైపుణ్యాభివృద్ధి, తీర ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతున్నాయని తెలిపింది. అయితే, ఆంధ్రప్రదేశ్‌ను ప్రత్యేక డీప్‌వాటర్ ఎనర్జీ హబ్‌గా అభివృద్ధి చేసే ప్రత్యేక పథకానికి ఇప్పటివరకు ఆమోదం ఇవ్వలేదని స్పష్టం చేసింది. అయినప్పటికీ, ఎజ్యూరా విధానం కింద కొనసాగుతున్న అన్వేషణ కార్యకలాపాల ద్వారా సముద్ర రవాణా, లాజిస్టిక్స్, ఫ్యాబ్రికేషన్, ఆఫ్‌షోర్ ఇంజినీరింగ్ రంగాలకు అవకాశాలు విస్తరిస్తాయని పేర్కొంది.

మరో ప్రశ్నకు సమాధానంగా కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపిన వివరాల ప్రకారం, AMRUT 2.0 కింద ఆంధ్రప్రదేశ్‌లో తీరప్రాంత నగరాల్లో 14 స్టార్మ్‌వాటర్ డ్రైనేజ్ ప్రాజెక్టులు అమలులో ఉన్నాయని వెల్లడించింది. అలాగే 194 నీటి వనరుల పునరుద్ధరణ ప్రాజెక్టులు కూడా చేపట్టినట్లు తెలిపింది. కాకినాడలో వరద నీటి నిర్వహణపై జాతీయ జలవిజ్ఞాన సంస్థ (National Institute of Hydrology - NIH) భాగస్వామ్యంతో అధ్యయనాలు కొనసాగుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం, స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్, విజయవాడతో కలిసి తీరప్రాంత నగరాల సమగ్ర డ్రైనేజ్, వరద నివారణ ప్రణాళిక రూపొందించినట్లు పేర్కొంది. కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కూడా అర్బన్ స్టార్మ్ వాటర్ ఫ్లడ్ మేనేజ్‌మెంట్ మోడల్ రూపొందించినట్లు కేంద్రం వెల్లడించింది.

## రూ.67.51 లక్షలతో నిర్మించిన అదనపు తరగతి గదుల ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



కాకినాడ (చైతన్యరథం): జగ్గంపేట మండలం మల్లిసాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మనబడి-మన భవిష్యత్తు నిధుల ద్వారా 67.51 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన అదనపు తరగతి గదులను జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ ప్రారంభించారు. విద్యా కమిటీ చైర్మన్ జొన్నాడ వీరబాబు అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ విద్యారంగంలో సమూల మార్పులకు ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పెద్దపీట వేస్తున్నారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మనబడి-మన భవిష్యత్తు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలే మారిపోతున్నాయని, తరగతి గదుల కొరత లేకుండా చేయడమే కాకుండా ఆధునిక సౌకర్యాలతో విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తున్నామని చెప్పారు.

## ప్రభుత్వ అభివృద్ధిని ప్రతి ఇంటికీ చేరవేయడమే లక్ష్యం

**●రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్**



గాజువాక (చైతన్యరథం): గాజువాక నియోజకవర్గం 65వ వార్డులో మాజీ జీవీఎంసీ కార్పొరేటర్ మూర్తి ఆధ్వర్యంలో, గాజువాక శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమంలో మాజీ మంత్రి, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి, గాజువాక నియోజకవర్గ పరిశీలకులు కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిడారి శ్రావణ్ కుమార్ ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి రాష్ట్ర ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి జరుగుతోందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను ప్రజలకు అందజేస్తూ, ప్రభుత్వ పనితీరుపై అవగాహన కల్పించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

## అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమం అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**●చంద్రన్న పాలనలో రాష్ట్రం మెరుగైన పరిపాలన వైపు ముందడుగు వేస్తుంది...**

**●హుకుంపేట డి.బ్లాక్ నందు కూటమి ప్రభుత్వ సంక్షేమ విజయాలు డోర్ టు డోర్ కార్యక్రమంలో ఎమ్మెల్యే గోరంట్ల**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమం అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, చంద్రన్న పాలనలో రాష్ట్రం మెరుగైన పరిపాలన వైపు అడుగులు వేస్తుందని, రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. సోమవారం రూరల్ మండలం హుకుంపేట పంచాయితీ బ్లాక్ నందు కూటమి ప్రభుత్వ సంక్షేమ విజయాలు డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, రాష్ట్రం అభివృద్ధి వైపు దూసుకెళుతుందని తెలియజేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. అలాగే స్థానిక సమస్యలను వింటూ, సత్వర పరిష్కారం చేస్తూ వివరాలను టెలిగ్రామ్ బాట్ నందు అప్లోడ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ... గడిచిన రెండేళ్లలో అభివృద్ధి వైపు ఆంధ్రప్రదేశ్ దూసుకు వెళుతుందని, గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్ల జరిగిన నష్టాలు అన్నిటిని భర్తీ చేసుకుంటూ, ఆర్థిక లోటుపాట్లను సరి చేసుకుంటూ, ఇచ్చిన వాగ్దానాలన్నీ అమలు చేసుకుంటూ కూటమి ప్రభుత్వం ముందుకు వెళ తుందని అన్నారు. గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి ధ్యేయంగా ప్రణాళికతో వెళ తున్నామని, వాటిలో భాగంగా గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా ప్రజల అభీష్టం మేరకు రోడ్లు మరియు డ్రైనేజీలు నిర్మిస్తున్నామని తెలిపారు. రూరల్ నియోజకవర్గంలో గడిచిన రెండేళ్లలో అభివృద్ధి సంక్షేమ పథకాలు కలిపి 2000 కోట్ల రూపాయలు పైచిలుకు ప్రజల కోసం ఖర్చు చేశామని తెలిపారు హుకుంపేట గ్రామంలో 12 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేస్తున్నామని ఇప్పటికే చాలా పూర్తి చేశామని త్వరితగతిన మిగతా పనులు కూడా పూర్తి చేస్తామని తెలిపారు.

## సీఎం చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం : కిమిడి కళా వెంకటరావు



చీపురుపల్లి (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు అన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనపై చీపురుపల్లిలో ఇంటింటి ప్రచార కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తున్నట్లు గుర్తు చేశారు. గత రెండేళ్లలో అన్ని వర్గాలకు మేలు చేశారని, భవిష్యత్తులోనూ సంక్షేమానికి పెద్దపీట వేస్తారని తెలిపారు. ఆగస్టు 1న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవాన్ని అందరం కలిసి విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేతలు రౌతు కామనాయుడు, గవిడి నాగరాజు, ముల్లు రమణ, పలువురు నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి జెండా రెపరెపలాడుతుంది : ఎమ్మెల్యే బూర్ల

గుంటూరు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు "కూటమి ప్రభుత్వం సంక్షేమ విజయాలు గడప గడపకు" కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి పార్టీ నాయకులతో కార్యనిర్వాహక సమావేశంలో ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు డా. బూర్ల రామాంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు వారు మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వంలో జరిగిన మంచి, చేసిన అభివృద్ధి,అందిస్తున్న సంక్షేమాన్ని ప్రజలకు వివరించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర మంత్రినారా లోకేష్ పిలుపు మేరకు, తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రయోజనాలు ప్రతి ఇంటికి చేరేలా పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించడంతోపాటు లబ్ధిదారుల అభిప్రాయాలు, కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు, ప్రచార వివరాలను మా టిడిపి యాక్ట్ క్రమబద్ధంగా నమోదు చేయాలని ఎమ్మెల్యే తెలిపారు. గడిచిన రెండు సంవత్సరాల కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పెంపుదల, అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి రైతుకు సంవత్సరానికి 20 వేలు, తల్లికి వందనం పథకం కింద చదువుకొనే ప్రతి పిల్లవానికి సంవత్సరానికి 15 వేలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్త్రీ శక్తి పథకం ద్వారా రాష్ట్రంలోని మహిళలందరికీ ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం,దివ్యాంగులందరికీ ఉచిత బస్ సౌకర్యం, ఆటో డ్రైవర్ సేవలో పథకం కింద ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 15 వేలు, దీపం 2.0 పథకం కింద అర్హులైన కుటుంబాలకు సంవత్సరానికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ప్రతి కుటుంబానికి కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయి.

## ఇంటింటికీ అభివృద్ధి... అదే కూటమి ప్రభుత్వ పాలసీ : ఎమ్మెల్యే కూన



ఆముదాలవలస (చైతన్యరథం): నియోజకవర్గం ఆముదాలవలస మండలం కలివరం పంచాయతీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన "రెండేళ్ల నమ్మకం సంక్షేమ విజయాలు ప్రజా పాలన - ఇంటింటికీ అభివృద్ధి" కార్యక్రమంలో ఆముదాలవలస ఎమ్మెల్యే, రాష్ట్ర పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన సాగుతోందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, వృద్ధులు, కార్మికులు సహా అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే విధంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, రహదారులు, తాగునీటి సదుపాయాలు, విద్య, వైద్యం, విద్యుత్, వ్యవసాయ రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించామని తెలిపారు. గ్రామ స్థాయిలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపడుతోందన్నారు. కలివరం పంచాయతీలో కూడా వివిధ అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు ప్రజలకు ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు.

## రెండేళ్లలో 90 శాతం హామీలు అమలు చేశాం : ఎమ్మెల్యే భాష్యం



పెదకూరపాడు (చైతన్యరథం): అమరావతి మండలం లేమల్లె గ్రామంలో నిర్వహించిన రెండేళ్ల నమ్మకం ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ప్రజల ముందుకు గర్వంగా వెళ్తున్నామని అన్నారు. అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల్లోనే కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో దాదాపు 90 శాతం హామీలను అమలు చేసి చూపించామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తోందని తెలిపారు. ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను గర్వంగా వివరించగలుగుతున్నామని ప్రజల ఆశీస్సులతో మరింత అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు.

## అభివృద్ధి-సంక్షేమమే కూటమి బలం... ఇంటింటికీ కూటమి విజయాల ప్రచారం

**●రెండేళ్ల పాలన ప్రజల ముందుకు.. గొల్లపూడిలో దేవినేని ఉమ ఇంటింటి ప్రచారం**



విజయవాడ (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం రెండేళ్లలో సాధించిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా సోమవారం విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి సాయిపురం కాలనీలో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనపై కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య మనుమరాలు మునుమల్లి ఛాయాదేవిని వారి నివాసంలో కలిసిన దేవినేని ఉమ ఆమె యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాలనీలోని పలు గృహాలను సందర్శించి ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా దేవినేని ఉమ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి అనే రెండు లక్ష్యాలతో ముందుకు సాగుతోందన్నారు. గత ప్రభుత్వ పాలనలో వెనుకబడిన రాష్ట్రాన్ని రెండేళ్లలోనే గాడిన పెట్టి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని పేర్కొన్నారు. సూపర్ సిక్స్ హామీల అమలు, మౌలిక సదుపాయాల కల్పన, పెట్టుబడుల ఆకర్షణ, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలులో ఆంధ్రప్రదేశ్ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు.

## సాంకేతిక కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ : ఏపీ టీఎస్ చైర్మన్ మన్నవ



**●ఫిరంగిపురం ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం**

ఫిరంగిపురం (చైతన్యరథం) : ఫిరంగిపురం మండలం, పొనుగుపాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి పొనుగుపాడు గ్రామానికి విశేష సేవలు అందించిన ప్రవాసాంధ్రులు కొరిటాల ఇందిరా శేషగిరిరావు సన్మాన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొరిటాల శేషగిరిరావు నిర్మించిన నూతన కంప్యూటర్ ల్యాబ్‌ను మన్నవ మోహనకృష్ణ ప్రారంభించారు. అనంతరం మన్నవ మోహనకృష్ణ మాట్లాడుతూ... కంప్యూటర్ ల్యాబ్ నిర్మాణం, పాఠశాల భవనాల మరమ్మత్తులు, పెయింటింగ్, ఆర్.ఓ. తాగునీటి వ్యవస్థ, ఇంటర్‌లాకింగ్ టైల్స్ వంటి అభివృద్ధి పనులు చేపట్టి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి విశేషంగా తోడ్పడి, పొనుగుపాడు గ్రామంలో కూడా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసిన కొరిటాల ఇందిరా శేషగిరిరావు సేవలు ఆదర్శప్రాయమని మన్నవ మోహన కృష్ణ కొనియాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం విద్యను సాంకేతికతతో అనుసంధానం చేస్తూ, క్వాంటమ్ టెక్నాలజీ, ఏఐ, గూగుల్ వంటి ప్రపంచ స్థాయి పెట్టుబడులతో ఆంధ్రప్రదేశ్‌ను భవిష్యత్ సాంకేతిక కేంద్రంగా తీర్చిదిద్దుతోందన్నారు. ఈ అవకాశాలను అందిపుచ్చుకోవాలంటే విద్యార్థులు కంప్యూటర్ విద్య, ఐఏ, సైబర్ సెక్యూరిటీ వంటి ఆధునిక నైపుణ్యాలను అలవర్చుకోవాలని మన్నవ మోహనకృష్ణ సూచించారు.

## సమస్యల రహిత ప్రాంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యం : ఎమ్మెల్యే గళ్ళా

**●21వ డివిజన్‌లో రూ.7 కోట్ల పనులు పూర్తి చేశాం... రూ.3.5 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం**



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 21వ డివిజన్‌లో అభివృద్ధి పనులకు వేగం పెంచుతూ ఎమ్మెల్యే గళ్ళా మాధవి సోమవారం పలు సీసీ రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టులు, వెట్‌మిక్స్ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోదండరామయ్య నగర్ 4వ లైన్, కేవీపీ కాలనీ 3వ లైన్, శశాంక్ గోయల్ కాలనీలోని జెమిని స్కూల్ సమీపం, గడ్డిమల్లు జీరో లైన్ ప్రాంతాల్లో చేపట్టనున్న అభివృద్ధి పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... 21వ డివిజన్‌లో దాదాపు రూ.3.5 కోట్ల విలువైన సీసీ రోడ్లు, డ్రైన్లు, కల్వర్టులు, వెట్‌మిక్స్ రోడ్ల పనులను ప్రారంభించడం ఆనందంగా ఉందని, కోదండరామయ్య నగర్, కొండా వెంకటప్పయ్య కాలనీ, శశాంక్ గోయల్ కాలనీ, భానుప్రసాద్ కాలనీ, గడ్డిమల్లు తదితర ప్రాంతాల్లో ఎన్నో ఏళ్లుగా ప్రజలు రోడ్లు, డ్రైనేజీ సదుపాయాల లేమితో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో కాంట్రాక్టర్లు, నిర్మాణ సంస్థలు బ్లాక్‌లిస్ట్‌లోకి వెళ్లిపోవడంతో టెండర్లు పూర్తయినా పనులు ముందుకు సాగని పరిస్థితి నెలకొందని, ఒకే ప్రాంతంలో ఒక రోడ్డు పూర్తవగా పక్కనే మరో రోడ్డు పనులు నిలిచిపోయే పరిస్థితిని ప్రజలు ఎదుర్కొన్నారని చెప్పారు. ఆ సమస్యలను పరిష్కరించేందుకు రీ-టెండర్లు నిర్వహించి కొత్త కాంట్రాక్టర్ల ద్వారా పనులను పునఃప్రారంభించామని గళ్ళా మాధవి తెలిపారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకునే దిశగా ఎంపీ కేశినేని శివనాథ్

**● ఈఎస్ఐ ఆసుపత్రిని 300 పడకల తృతీయ స్థాయి వైద్యశాల, వైద్య కళాశాల ఏర్పాటు చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి**



విజయవాడ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లోని లక్షలాది బీమా కార్మికులు వారిపై ఆధారపడిన కుటుంబాల విస్తృత ప్రయోజనాల దృష్ట్యా, విజయవాడలోని ఉద్యోగుల రాష్ట్ర బీమా ఆసుపత్రిని ఉన్నతీకరించడం... దాని ప్రస్తుత ప్రాంగణంలోనే ఒక ఈఎస్ఐసీ వైద్య కళాశాలను స్థాపించడం అత్యవసరమని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ కేంద్ర కార్మిక ఉపాధి యువజన వ్యవహారాలు మరియు క్రీడల శాఖమంత్రి మన్సుఖ్ మండవియాని పార్లమెంట్‌లోని ఆయన కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందించారు. ఇటీవల ఈఎస్ఐ ఆసుపత్రిని సందర్శించిన ఎంపీ శివనాథ్ ఆసుపత్రి అవసరాలు సిబ్బంది సమస్యలు సిబ్బంది కొరత లాంటి అంశాలపై నేడు జరిగే పార్లమెంట్ సమావేశాల్లో చర్చించి పరిష్కారం తీసుకువస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం నేడు కేంద్ర మంత్రిని కలిసి వినతి పత్రం ఇచ్చి త్వరితగతిన చర్యలు చేపట్టాలని కోరారు. విజయవాడలోని గుణదలలో ఉన్న ఈఎస్ఐ ఆసుపత్రి, ఉద్యోగుల రాష్ట్ర బీమా పథకం కింద 1968లో స్థాపించబడింది. దాదాపు ఆరు దశాబ్దాలుగా, ఇది బీమాదారులకు మరియు వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులకు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తోంది. ఈ ఆసుపత్రి ప్రస్తుతం భారత ప్రభుత్వ ఉద్యోగుల రాష్ట్ర బీమా కార్పొరేషన్ (ఈఎస్ఐసి) పరిపాలనా మరియు ఆర్థిక వ్యవస్థ కింద, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ బీమా వైద్య సేవల (ఐఎంఎస్) విభాగం ద్వారా నిర్వహించబడుతోందని తెలియచేశారు. ప్రస్తుతం ఈ ఆసుపత్రిలో 110 పడకల సామర్థ్యం ఉంది మరియు జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్స్, ప్రసూతి మరియు గైనకాలజీ, పీడియాట్రిక్స్, ఎమర్జెన్సీ మెడిసిన్, డయాగ్నస్టిక్ సర్వీసెస్ మరియు ఇతర ప్రత్యేక విభాగాలలో ద్వితీయ ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తుంది అని అన్నారు.

## విజయవాడ తూర్పు నియోజకవర్గంలో ఘనంగా డోర్-టు-డోర్



విజయవాడ (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం, చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన డోర్-టు-డోర్ కార్యక్రమాన్ని తూర్పు నియోజకవర్గంలో అన్ని డివిజన్లలోని అన్ని బూత్‌లలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు యువనేత గద్దె క్రాంతి కుమార్ తెలిపారు. సోమవారం ఉదయం 12వ డివిజన్‌లోని 286 బూత్ పరిధిలోని పండరీపురం, రోడ్ నెం.8 మరియు 9లలో యువనేత గద్దె క్రాంతికుమార్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇంటింటికి వెళ్లి 'రెండేళ్ల అభివృద్ధి, సంక్షేమం, నమ్మకం' పాంప్లెట్లను పంచి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా గద్దె క్రాంతికుమార్ మాట్లాడుతూ... డోర్-టు-డోర్ కార్యక్రమం తూర్పు నియోజకవర్గంలో సందడిగా జరుగుతోందని తెలిపారు. కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రెండూ సమానంగా చేస్తోందని, అలాగే కూటమి ప్రభుత్వం చేసిన కార్యక్రమాలను ప్రజలకు వివరించి, వారి నుండి ప్రభుత్వంపై అభిప్రాయాన్ని తెలుసుకుంటున్నామని తెలిపారు.

**తూర్పు నియోజకవర్గ పరిశీలకురాలు మూల్పూరి సాయి కల్యాణి మాట్లాడుతూ...** రాష్ట్రం మొత్తానికి అభివృద్ధి, సంక్షేమం కల్పించడంతోపాటు అమరావతి, పోలవరాన్ని కూడ చంద్రబాబు వేగంగా ముందుకు తీసుకెళుతుండడం సంతోషకరమన్నారు. అదేవిధంగా తూర్పు నియోజకవర్గంలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాళ్లలో పెద్ద ఎత్తున చేపడుతున్నారని చెప్పారు. ఇంటింటికీ వెళ్ళినపుడు ప్రజలంతా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని ఆమె తెలిపారు.

## వినుకొండలో ఏపీ రెసిడెన్షియల్ గర్ల్స్ స్కూల్ ఏర్పాటు చేయాలని మంత్రి సవితమ్మకు వినతిపత్రం



వినుకొండ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు ఆదేశాల మేరకు వినుకొండ నియోజకవర్గంలో నూతనంగా "మహాత్మా జ్యోతిరావు పూలే ఏపీ రెసిడెన్షియల్ గర్ల్స్ స్కూల్"ను ఏర్పాటు చేయాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవితమ్మకు వినతిపత్రం అందజేశారు. చీఫ్ విప్ వారి కార్యాలయం నందు జరిగిన ఈ కార్యక్రమంలో... నియోజకవర్గంలో వెనుకబడిన తరగతుల బాలికలకు నాణ్యమైన రెసిడెన్షియల్ విద్యా సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావడానికి ఈ పాఠశాల మంజూరు ఎంతో అవసరమని నాయకులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

## డీఎస్సీపై వైసీపీ నాయకుల వ్యాఖ్యలు అర్థరహితం

**●ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేని దద్దమ్మలు కూటమి పాలనపై ఏడుపులా? : ఎమ్మెల్సీ బీద రవిచంద్ర**



నెల్లూరు (చైతన్యరథం): ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేని వైసీపీ దద్దమ్మలు కూటమి ప్రభుత్వంలో అత్యంత పారదర్శకంగా నిర్వహించిన డీఎస్సీపై ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అని టీడీపీ ఎమ్మెల్సీ బీద రవిచంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం ఒక పత్రికా ప్రకటనలో వైసీపీ తీరును ఎండగట్టారు. డీఎస్సీని, టీచర్ పోస్టుల భర్తీని ద్వేషించే జగన్‌కు, 16 వేల టీచర్ పోస్టులను ఒకేసారి భర్తీ చేసిన లోకేష్ ఎలా నచ్చుతాడు?. తాను చేయలేకపోయిన పనిని సమర్థవంతంగా పూర్తి చేసిన నారా లోకేష్‌ను రాజీనామా చేయాలని వైసీపీ నేతలు కోరడం ఆశ్చర్యంగా ఉంది. డీఎస్సీ పరీక్షలకు ముందు, ఆ తరువాత కూడా వైసీపీ ప్రోద్బలంతో కోర్టులలో పలు పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై ప్రభుత్వం కోర్టుకు సమర్పించిన వాస్తవాలు, నిబంధనలను, ఆధారాలను పరిశీలించిన తర్వాత హైకోర్టు డీఎస్సీ నిర్వహణలో ఎటువంటి అక్రమాలు జరగలేదని పిటీషన్లు అన్ని కొట్టివేయడం జరిగింది. డీఎస్సీ నిర్వహించి టీచర్ పోస్టులు భర్తీ చేసి ఏడాది గడిచిన తర్వాత మరలా డీఎస్సీలో అక్రమాలు జరిగాయని వైసీపీ ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉంది. తమ ప్రభుత్వంలో నిర్వహించలేకపోయిన డీఎస్సీలు ఇవ్వలేకపోయిన ఉద్యోగాలు కూటమి ప్రభుత్వం చేసి చూపడంతో జగన్ జీర్ణించుకోలేక పోతున్నారు. పొంతన లేని పోలికలతో, ఆధారాలు లేని ఆరోపణలతో, ఇూషా నిర్వాహణపై కనీస అవగాహన లేని నేతలు నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పెద్ద ఎత్తున జరిగిన టీచర్ పోస్టుల భర్తీని జగన్ ఓర్వలేక పోతున్నారని బీద రవిచంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రెండేళ్ల నమ్మకానికి ప్రజలే సాక్ష్యం

**●ఇంటింటికీ కూటమి అభివృద్ధి సందేశం: సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి**



నెల్లూరు (చైతన్యరథం): రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల ఫలితాలను ప్రతి ఇంటికి చేర్చే లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ చేపట్టిన "రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం" ఇంటింటి ప్రచార కార్యక్రమానికి సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. తోటపల్లిగూడూరు మండలం చిన్నచెరుకూరు గ్రామంలో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ప్రజలను నేరుగా కలుస్తూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడుతూ... రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి–-సంక్షేమానికి సమాన ప్రాధాన్యత ఇస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుందని అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో నిలిచిపోయిన అనేక అభివృద్ధి పనులను పునఃప్రారంభించి వేగంగా పూర్తి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్దిని అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రజల సమస్యలు, స్థానిక అవసరాలు, సూచనలను నేరుగా తెలుసుకుని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే ప్రజా పాలనే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని గ్రామాల వారీగా విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మండల అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, గ్రామ కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే సోమిరెడ్డి పిలుపునిచ్చారు. ప్రతి ఇంటికీ అభివృద్ధి – – ప్రతి కుటుంబానికి సంక్షేమం అనే లక్ష్యంతో ఈ ప్రచారాన్ని ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు.

## నెల్లూరు విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ

**●పేద విద్యార్థుల కలలకు చక్రాలు తొడిగిన రాష్ట్ర మంత్రి పి. నారాయణ**



నెల్లూరు (చైతన్యరథం): "నేను పేదరికాన్ని పుస్తకాల్లో చదవలేదు... జీవితంలో అనుభవించాను. గుడిసెలో పుట్టి, కష్టాల్లో పెరిగి, హరనాథపురం నుంచి వీఆర్సీ వరకు కాలినడకన వెళ్లి చదివిన రోజులు నాకు ఇప్పటికీ గుర్తున్నాయి. నా లాంటి కష్టాలు ఈ తరం పిల్లలకు ఉండకూడదనే ఉద్దేశంతోనే 10 వేల మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రూ.6 కోట్ల వ్యయంతో ఉచిత సైకిళ్లు అందిస్తున్నాం" అని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు.

**జాతరను తలపించిన సైకిళ్ల పంపిణీ**

నెల్లూరు నగరంలోని వీఆర్సీ గ్రౌండ్‌లో సోమవారం నిర్వహించిన ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమం జాతరను తలపించింది. నెల్లూరు నగర, రూరల్ నియోజకవర్గాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న 7 వేల మంది విద్యార్థులకు మంత్రి నారాయణ కుటుంబం సొంత నిధులతో ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేసింది. వేలాది మంది విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి కార్యక్రమానికి తరలిరావడంతో వీఆర్సీ గ్రౌండ్, ట్రంక్ రోడ్డు ప్రాంతం జనసంద్రమైంది. "థాంక్యూ నారాయణ సార్" అంటూ విద్యార్థులు నినాదాలు చేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ తన బాల్యాన్ని గుర్తు చేసుకున్నారు. తండ్రి ప్రైవేట్ బస్సు కండక్టర్‌గా పనిచేసి తెచ్చిన జీతంతో కుటుంబం గడిచేదని, అప్పుడే బాగా చదివి పేదరికాన్ని జయించాలని సంకల్పించుకున్నానని చెప్పారు. వీఆర్సీలో చదివానని, పదో తరగతిలో ఒకసారి విఫలమైనా పట్టుదలతో చదివి యూనివర్సిటీ ఫస్ట్ సాధించానని, అదే కళాశాలలో లెక్చరర్‌గా పనిచేసి, అనంతరం ప్రైవేట్ ట్యూషన్లతో జీవితంలో ఎదిగానని వివరించారు.

**నేను ఆస్తులు పంచడం లేదు... విద్య అనే శాశ్వత ఆస్తిని పంచుతున్నాను**

ఎన్నికల సమయంలో 80 వేల ఇళ్లకు వెళ్లినప్పుడు ఆర్థిక ఇబ్బందులతో చదువుకు దూరమవుతున్న పేద విద్యార్థుల పరిస్థితి తనను కలచివేసిందన్నారు. అందుకే వారికి నాణ్యమైన విద్యను ఆస్తిగా అందిస్తానని మాటిచ్చానని తెలిపారు. ఆ సంకల్పంలో భాగంగానే వీఆర్సీని రూ.17 కోట్ల సీఎస్ఆర్ నిధులతో అంతర్జాతీయ ప్రమాణాలకు తీసుకొచ్చామని, తన పిల్లలు స్వయంగా పర్యవేక్షించి విద్యాసంస్థను ఆధునీకరించారని చెప్పారు. ప్రస్తుతం అక్కడ 1,100 మంది నిరుపేద విద్యార్థులకు ఉచితంగా ప్రవేశాలు కల్పించామని వెల్లడించారు. అదే స్ఫూర్తితో నగరంలోని మరో 14 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను దాతల సహకారంతో ఆధునీకరిస్తున్నామని మంత్రి తెలిపారు. వక్ఫ్ బోర్డు స్థలంలో రూ.20 కోట్ల సీఎస్ఆర్ నిధులతో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఇంటర్నేషనల్ స్కూల్‌ను స్విమ్మింగ్ పూల్‌తో నిర్మిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నారాయణ విద్యాసంస్థల మెటీరియల్‌ను ఉచితంగా అందించి, ఆగస్టు 1 నుంచి ఐఐటీ ఫౌండేషన్ శిక్షణ ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు తనలాగా కాలినడకన పాఠశాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఉండాలనే ఉద్దేశంతో కుటుంబ సభ్యులతో చర్చించి 10 వేల మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రూ.6 కోట్లతో ఉచిత సైకిళ్లు పంపిణీ చేయాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. తొలి విడతగా 7 వేల సైకిళ్లు పంపిణీ చేస్తున్నామని, మిగిలిన 3 వేల సైకిళ్లను జనవరిలో అందజేస్తామని చెప్పారు. "ఈ సైకిల్ కేవలం ఒక వాహనం కాదు... మీ కలలకు చక్రాలు. మీ భవిష్యత్తుకు దారి. మీ తల్లిదండ్రుల ఆశలకు బలం. ఒక కుటుంబానికి డబ్బు ఇస్తే కొంతకాలమే ఉపయోగపడుతుంది. కానీ విద్య ఇస్తే తరతరాల భవిష్యత్తు మారుతుంది. నేను ఆస్తులు పంచడం లేదు... విద్య అనే శాశ్వత ఆస్తిని పంచుతున్నాను" అని మంత్రి భావోద్వేగంగా అన్నారు.

## విద్యార్థులలో క్రీడా స్ఫూర్తి అవసరం గొట్టిపాటి లక్ష్మీ



దర్శి (చైతన్యరథం): నియోజకవర్గస్థాయి అమరావతి ఛాంపియన్ ట్రోఫీ 2026ని సోమవారం దర్శి గవర్నమెంట్ హై స్కూల్ నందు 27, 28 తేదీల్లో గేమ్స్ అండ్ స్పోర్ట్స్ ప్రారంభించిన దర్శి టీడీపీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మీ, రాజేశ్వరి, మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, దర్శి నియోజకవర్గంలోని ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు ఉన్నారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ... క్రీడల ద్వారా ఉద్యోగ అవకాశాలు కూడా ఉంటాయని విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థులలో ఉన్న క్రీడా స్ఫూర్తి ఇలాంటి ఛాంపియన్ పోటీల ద్వారా వెలుగులోకి వస్తాయన్నారు. దర్శి ప్రాంతాన్ని క్రీడా ప్రాంతంగా పేరుగాంచేందుకు విద్యార్థుల్లో ఉన్న అపారమైన క్రీడా స్ఫూర్తి ఈ సందర్భంగా తెలుస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా విద్యార్థులు కూడా క్రీడల పట్ల ఆసక్తితో ముందుకు రావాలన్నారు. ఆరోగ్య వికాసానికి కూడా క్రీడలు ఎంతో మేలు చేస్తాయన్నారు. ఉన్నత చదువులలో ఉద్యోగాలలో క్రీడల యొక్క మెడల్స్ సర్టిఫికెట్లు అదనపు స్కోరుగా భావించి ఉన్నత స్థానాలలో ఉన్నవారు మనం చూస్తున్నామన్నారు. మన రాష్ట్రం నుండి సింధు వంటి క్రీడాకారులు డిప్యూటీ కలెక్టర్లుగా ఉన్న విషయాన్ని సందర్భంగా ఆమె గుర్తు చేశారు. క్రీడల ద్వారా ఖ్యాతి గడించి వారి కుటుంబానికి, వారి గ్రామానికి, వారి ప్రాంతానికి మంచి పేరు తేవాల్సిన అవసరం ప్రతి విద్యార్థి గుర్తుంచుకోవాలన్నారు.

## ఇంటింటికీ టీడీపీ కార్యక్రమం చేపట్టిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు



ఒంగోలు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించడం జరిగింది. ఒంగోలు నగరంలోని 36వ డివిజన్‌లోని 100వ బూత్ నందు జనార్దన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జనార్దన్ మాట్లాడుతూ... కూటమి రెండేళ్ల ప్రగతిని ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా కార్యక్రమం కొనసాగుతోందన్నారు. సూపర్-6 హామీలు, పొందిన లబ్దిని ప్రజలకు వివరించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమన్నారు. కూటమి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమం పథకాలను వివరిస్తూ ప్రజలను చైతన్య పరచడమే లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజాసమస్యల పరిష్కార వేదికగా 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం ఎంతో దోహదపడుతుందన్నారు. రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వం మరిన్ని అభివృద్ధి మరియు సంక్షేమం కార్యక్రమాలు నిర్వహిస్తుందని తద్వారా రాష్ట్ర ప్రజలకు లబ్ధి చేకూరుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు బండారు మదన్, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ పాటిబండ్ల వెంకటేశ్వర్లు, డివిజన్ అధ్యక్షులు నల్లూరి ప్రదీప్, పార్టీ నాయకులు, ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ఆశయాలే తెలుగుదేశం పార్టీకి మార్గదర్శకం

కొండాపురం (చైతన్యరథం): మండలం, సాయిపేట పంచాయతీ పరిధిలోని ఇస్కపాలెం గ్రామంలో కూటమి ప్రభుత్వం విజయవంతంగా రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్, మాజీ శాసనసభ్యులు కంభం విజయరామిరెడ్డి, మాజీ జడ్పీ ఛైర్మన్ చెంచల్ బాబు యాదవ్, ఎనిమిది మండలాల కన్వీనర్లు, కూటమి నాయకులు, పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతంగా ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా సాయిపేట గ్రామంలో నందమూరి తారక రామారావు విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం "జోహార్ ఎన్టీఆర్... జోహార్ ఎన్టీఆర్..." అనే నినాదాలతో గ్రామమంతా మారుమ్రోగింది. ఎన్టీఆర్ ఆశయాలను, ప్రజాసేవా సిద్ధాంతాలను స్మరించుకుంటూ నాయకులు ఆయన చూపిన బాటలో ప్రజలకు సేవ చేయడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సుమారు రూ.3 కోట్ల 85 లక్షల వ్యయంతో నిర్మించనున్న సాయిపేట నుండి కొమ్మిపాలెం గ్రామం వరకు తారురోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

## అనంతపురానికి ఎయిర్‌పోర్టు అవసరం.. పునఃసర్వేతో మార్గం చూపండి

**•కేంద్ర మంత్రి రామ్మోహ్మనాయుడిని కోరిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్**



న్యూఢిల్లీ (చైతన్యరథం): అనంతపురం జిల్లాలో ఎయిర్‌పోర్టు ఏర్పాటు ప్రతిపాదనను పరిశీలించాలని కోరుతూ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో కలిసి ఢిల్లీలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో సమావేశమై కోరారు. ఈ మేరకు అవసరమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. గతంలో కూడేరు పరిసర ప్రాంతాల్లో నిర్వహించిన సర్వేలో చుట్టుపక్కల కొండలు ఉండడం వల్ల రెండు వైపులా విమానాలు ల్యాండ్ అయ్యే అవకాశం లేదని ఏవియేషన్ అధికారులు నివేదిక ఇచ్చిన విషయాన్ని సమావేశంలో ప్రస్తావించారు. అయితే విశాఖపట్నం పాత విమానాశ్రయంలో అమలు చేసినట్లుగా వన్‌సైడ్ ల్యాండింగ్ విధానంలో రన్‌వే ఏర్పాటు చేసిన తరహాలో కూడేరు ప్రాంతంలో కూడా అమలు చేసే అవకాశాలను పరిశీలించాలని మంత్రి పయ్యావుల కేశవ్ కోరారు. మరోసారి సమగ్ర సర్వే నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రాంతీయ విమానయానాన్ని మరింత విస్తరించేందుకు చేపట్టిన చర్యలను కూడా మంత్రి పయ్యావుల ప్రస్తావించారు. రాబోయే పదేళ్లలో దేశవ్యాప్తంగా మరో 100 ఎయిర్‌పోర్టులను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఉడాన్ పథకాన్ని అనంతపురానికి వర్తింప చేయాలని పయ్యావుల కోరారు. అనంతపురం జిల్లా దేశంలోనే ఉద్యాన పంటల సాగులో అగ్రగామి జిల్లాల్లో ఒకటని, పెద్దఎత్తున ఇక్కడి నుంచి వివిధ మార్కెట్లకు తరలుతున్నాయని మంత్రి పయ్యావుల కేశవ్ రామ్మోహ్నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. ఎయిర్‌పోర్టు ఏర్పాటుతో హార్టికల్చర్ కార్గోకు విస్తృత అవకాశాలు ఏర్పడి, రైతులు తమ ఉత్పత్తులను దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లకు వేగంగా ఎగుమతి చేసే అవకాశం లభిస్తుందని, తద్వారా మెరుగైన గిట్టుబాటు ధరలు లభించి రైతుల ఆదాయం పెరుగుతుందని వివరించారు. కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించి సర్వే నిర్వహించి 30 రోజుల్లో నివేదిక అందజేయాలని అధికారులను ఆదేశించారు.

## పారదర్శక పాలనతో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం : ఎమ్మెల్యే కాలువ

రాయదుర్గం (చైతన్యరథం): రెండేళ్ల నమ్మకం -- అభివృద్ధి -- సంక్షేమం" కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని గుమ్మఘట్ట మండలం తాళ్లకేర గ్రామంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించిన ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. ప్రభుత్వం పారదర్శక పాలనతో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తూ, అభివృద్ధి ఫలాలు ప్రతి ఇంటికీ చేరేలా కృషి చేస్తోందన్నారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై



ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని పార్టీ శ్రేణులకు సూచించారు.

## ఎన్నికల హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చుతోంది



బద్వేలు (చైతన్యరథం): నియోజకవర్గం, బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని 17వ మరియు 5వ వార్డుల్లో రెండేళ్ల కూటమి పాలనపై అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాల భాగంగా నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో బద్వేలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ మంచూరు సూర్యనారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచి, ప్రజలతో నేరుగా మాట్లాడి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. అలాగే స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చుతోందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ దేశవ్యాప్తంగా పెట్టుబడులు ఆకర్షిస్తున్నారని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేనటువంటి సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని, సూపర్ సిక్స్ హామీలను దశలవారీగా అమలు చేస్తున్నామని తెలిపారు. తల్లికి వందనం పథకం ద్వారా ఒక కుటుంబంలో పిల్లలు ఎంతమంది ఉన్నా ఒక్కొక్కరికి రూ.15,000 చొప్పున అందజేస్తున్నామని, గత ప్రభుత్వంలో అమ్మఒడి పథకాన్ని పరిమితం చేశారని విమర్శించారు.

## ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించిన మంత్రి ఫరూక్

**•నంద్యాల నియోజకవర్గం అబాండం తాండాలో ఇంటింటికీ తిరిగి సంక్షేమ, అభివృద్ధి కరపత్రాలు పంపిణీ**



నంద్యాల (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం విజయవంతంగా రెండు సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా నంద్యాల నియోజకవర్గ పరిధిలోని అబాండం తాండా నందు సోమవారం భారీ ఎత్తున 'డోర్ టు డోర్' (ఇంటింటికీ) ప్రచార కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖామాత్యులు ఎన్ఎండి ఫరూక్ నేతృత్వంలో ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ తాండాలోని ప్రతి ఇంటికీ స్వయంగా వెళ్ళి, అక్కడి ప్రజల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో సాధించిన అపూర్వ సంక్షేమ విజయాలు, మౌలిక వసతుల కల్పన మరియు అభివృద్ధి పనులకు సంబంధించిన కరపత్రాలను ఆయన ప్రజలకు పంపిణీ చేశారు. కరపత్రంలో పొందుపరిచిన విధంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సూపర్ సిక్స్ హామీలు మరియు రాయలసీమ ప్రగతి ప్రాజెక్టులను మంత్రి ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు అర్హులకు నెలనెలా రూ.4,000 నుండి రూ. 15,000 వరకు పంపిణీ చేస్తున్నామన్నారు. తల్లికి వందనం మరియు దీపం-2 పథకాలు ఇంట్లో ప్రతి విద్యార్థికి రూ.15,000 మరియు ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ చేస్తున్నామన్నారు. ఉపాధి మరియు నియామకాలు మెగా డీఎస్సీ ద్వారా 16,000 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశామని అలాగే 6,000 పోలీస్ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. రాయలసీమ ప్రగతి సీమ సాగునీటి ప్రాజెక్టుల కొరకు రూ.12,484 కోట్లు, కర్నూలులో డ్రోన్ సిటీ, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్, కడపలో స్టీల్ ప్లాంట్ మరియు నంద్యాల-కర్నూలు జిల్లాల్లో సోలార్, విండ్ పరిశ్రమల స్థాపన జరిగిందని తెలిపారు.

## రెండేళ్లలో ఏం చేశామో ప్రజలే చెబుతున్నారు

**•మీరు ఐదేళ్లలో ఏం చేశారో చెప్పగలిగే ధైర్యం ఉందా**

**•ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో పరిటాల సునీత**



రాప్తాడు (చైతన్యరథం): రెండేళ్ల కూటమి ప్రభుత్వం హయాంలో మేము ఏం చేశామన్నది ప్రజలే వివరిస్తున్నారని.. మరి ఐదేళ్లలో మీరు ఏం చేశారో చెప్పుకునే ధైర్యం ఉందా అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత వైసీపీకి సవాల్ విసిరారు. ఆత్మకూరు మండలం, ముట్టాల పంచాయతీ, పాపంపల్లి గ్రామంలో ఆమె రెండేళ్ల పాలనపై ఇంటింటికీ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. పూలవర్షం కురిపిస్తూ గ్రామంలోకి స్వాగతం పలికారు. ముందుగా ఆత్మకూరు - పేరూరు ప్రధాన రహదారి నుంచి పాపంపల్లి వరకు 50లక్షల డీఎంఎఫ్ నిధులతో నిర్మించిన బీ.టీ రోడ్డును ప్రారంభించారు. అనంతరం పాపంపల్లి గ్రామంలో 50లక్షల ఎం.జి ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ నిధులతో నిర్మించిన అంతర్గత సి.సి రోడ్లను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. అనంతపురం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 91అంగన్వాడీ సెంటర్లకు ఇండక్షన్ స్టవ్ లు, వంట పాత్రలు ఎమ్మెల్యే సునీత పంపిణీ చేశారు. అలాగే చిన్నారులకు అన్నప్రాసన, గర్భిణీ స్త్రీలకు సీమంతాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్టీఆర్ సుజల ప్రవంతి కార్యక్రమంలో భాగంగా రూ.4.50 లక్షల మండల పరిషత్ నిధులతో ఏర్పాటుచేసిన వాటర్ ప్లాంట్ను ప్రారంభించారు. ఆ తర్వాత ఆమె గ్రామంలో ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి ఇంటికీ వెళ్తూ రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ రెండేళ్లలో ఎలాంటి పథకాలు వచ్చాయి.. అలాగే గ్రామం, మండలం, నియోజకవర్గం, రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు మీకు తెలుసా అంటూ ఆరా తీశారు. సంక్షేమ పథకాల విషయంలో ప్రజలు పూర్తి స్థాయిలో ఆనందం వ్యక్తం చేశారు. అభివృద్ధి గురించిన కరపత్రాలు అందజేస్తూ ఎమ్మెల్యే సునీత ముందుకు సాగారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ...** ఈ రెండేళ్లలో ఎలాంటి పథకాలు అందించామన్నది ప్రజలే వివరిస్తున్నారన్నారు. పింఛన్లు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి పథకాల విషయంలో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇవే కాకుండా మెగా డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టుల భర్తీ చేశామన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా పల్లె పండుగ పేరుతో 8వేల కిలోమీటర్ల మేరకు గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణాలు చేపట్టామన్నారు. ఈ రెండేళ్లలోనే రాప్తాడు నియోజకవర్గంలో 275కోట్లతో వివిధ పథకాల కింద రోడ్ల నిర్మాణాలు చేపట్టామన్నారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని.. రాయలసీమ ప్రాంతానికి లక్ష కోట్ల వరకు పెట్టుబడులు వచ్చాయన్నారు. మరోవైపు హంద్రీనీవా కాలువను 3800క్యూసెక్కుల వెడల్పు చేసి అన్ని ప్రాంతాలకు నీరు ఇస్తున్నట్లు చెప్పారు. హంద్రీనీవా గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదన్నారు. పేరూరు జలాశయానికి నీరు ఇచ్చే పనులు గత టీడీపీ హయాంలో ఇదే పంచాయతీలో చేపడితే.. గత ఐదేళ్లలో ఒక గంపెడు మట్టి కూడా తీయలేదన్నారు. ఇప్పుడు కూటమి వచ్చాకే మళ్లీ పనులు మొదలవుతున్నాయన్నారు. వాస్తవాలు ఇలా ఉంటే హంద్రీనీవా గురించి వైసీపీ నాయకులు అసత్యప్రచారాలు చేస్తున్నారని.. ఇలాంటి వాటిని నమ్మవద్దని ఎమ్మెల్యే సునీత సూచించారు.

## డోన్‌లో ఇంటింటి ప్రచారం చేపట్టిన ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి



డోన్ (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రెండేళ్ల నమ్మకం - సంక్షేమం, అభివృద్ధి - ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా డోన్ పట్టణంలో డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. తొలిరోజు డోన్ పట్టణంలోని 1వ వార్డులో డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్‌రెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా కలుసుకున్నారు. గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి, ప్రభుత్వ విజయాలను తెలియజేసే కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజలతో నేరుగా మమేకమవుతూ వారి అభిప్రాయాలను తెలుసుకోవడం ద్వారా పాలనను మరింత ప్రజలకు చేరువ చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. డోన్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి ఇంటికీ ప్రభుత్వ ఫలాలు అందే వరకు నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డోన్ నియోజకవర్గ అబ్జర్వర్ గోవర్ధన్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, బూత్, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, కార్యకర్తలు, నాయకులు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మహర్షి శుశ్రూతుడి వైద్య పద్ధతులను
# లోతుగా అధ్యయనం చేయాలి

'తానా' సాహితీ సమావేశంలో వైద్య నిపుణులు, సాహితీవేత్తలు

**డాలస్/టెక్సాస్:** ప్రపంచంలోనే వైద్య శాస్త్రానికి ఆది పురుషుడు, శస్త్ర చికిత్స పితామహుడు మహర్షి శుశ్రూతుడు... ఆయన అందించిన ప్రాచీన వైద్య పద్ధతులు, ఆవిష్కరణలను నేటి తరం లోతుగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు వైద్య నిపుణులు, ప్రముఖులు ఆకాంక్షించారు. ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) సాహిత్య విభాగం 'తానా ప్రపంచ సాహితీ వేదిక' ఆధ్వర్యంలో 'నెల నెలా తెలుగు వెలుగు' పేరిట అంతర్జాతీయ అంతర్జాల దృశ్య సమావేశం నిర్వహిస్తున్నారు. 'ప్రపంచంలోనే వైద్య శాస్త్రానికి ఆద్యుడు- మహర్షి శుశ్రూత' అంశంపై 94వ అంతర్జాతీయ వర్చువల్ సమావేశం ఎంతో విజ్ఞానదాయకంగా జరిగింది.

యునైటెడ్ కింగ్‌డమ్‌లో శస్త్ర చికిత్స వైద్య నిపుణుడిగా ప్రసిద్ధి చెందిన డాక్టర్ చంద్ర చెరువు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాయల్ కాలేజ్ ఆఫ్ సర్జన్స్ ఆఫ్ ఎడిన్‌బర్గ్‌లో తమ కుటుంబం తరపున శస్త్ర చికిత్స పితామహుడైన ఆచార్య శుశ్రూతుని 90 కిలోల కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నట్టు తెలిపారు.
ఈ ప్రయత్నంలో సహకరించిన అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. 'మహర్షి శుశ్రూత ఏ కంపెండియం-ఫాదర్ ఆఫ్ సర్జరీ' గ్రంథంలో విలువైన వ్యాసాలు రాసి ప్రోత్సహించిన సహచర వైద్య మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. వేల సంవత్సరాల నాడే శుశ్రూతుడు ఉదాహరణలతో వివరించిన వైద్య పద్ధతులు, శస్త్ర పరికరాల జాబితా




నేటికీ ఆశ్చర్యపరిచేలా ఉన్నాయని పేర్కొన్నారు. 'శుశ్రూత సంహిత' గ్రంథంలోని విషయాలు ఇతర భారతీయ, ప్రపంచ భాషల్లోకి అనువాదం కావాల్సిన అవసరం ఉందన్నారు.

తానా ప్రపంచ సాహితీ వేదిక నిర్వహకులు డాక్టర్ ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ... ప్రపంచం ఇంకా పూర్తిగా కళ్ళు తెరవకముందే శుశ్రూతుడు సంస్కృతంలో 184 అధ్యాయాలతో 'శుశ్రూత సంహిత' అనే ఆయుర్వేద గ్రంథాన్ని రచించారని, ఇది వైద్యులకు మొట్టమొదటి ప్రామాణిక గ్రంథమని కొనియాడారు. పరిపూర్ణ వైద్య విజ్ఞానాన్ని అందించిన శుశ్రూతుని పరిశోధనా విశేషాలను ప్రాథమిక దశ నుంచే విద్యార్థులకు పాఠ్యాంశంగా చేర్చాలని కోరారు.

విశిష్ట అతిథిగా హాజరైన డాక్టర్ బుచ్చిబాబు పైడిపాటి... శుశ్రూతుడు వివరించిన మెడికల్ ఎథిక్స్ గురించి, డాక్టర్ వీకే రాజు శుశ్రూతుడు చేసిన కంటి వైద్య పద్ధతుల గురించి వివరించారు. డాక్టర్ శేషు శర్మ శుశ్రూత సంహితలోని వాత, పిత్త, కఫ దోష పరిస్థితులను ఎదుర్కొనడానికి సరైన ఆహారం, వ్యాయామం, నిద్ర అలవాట్లు ఎంత ముఖ్యమో తెలియజేశారు. డాక్టర్ పందరి గంటి ... ఆయుర్వేద చికిత్సా విధానం పనిచేసే తీరును, నేటికీ దానికి ఉన్న ఫలవంతమైన ఫలితాలను వెల్లడించారు.

అతిథులకు, కార్యక్రమ విజయవంతానికి సహకరించిన వారందరికీ తానా ప్రపంచ సాహితీ వేదిక సమన్వయకర్త చిగురుమళ్ల శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# శ్రేయా... భళా!

## అమెరికాలో అసాధారణ ప్రతిభ చాటిన 18 ఏళ్ల భారతీయ బాలిక

## రూ.3 కోట్ల లింకన్ స్కాలర్‌షిప్‌నకు ఎంపికైన శ్రేయా కౌశిక్

**న్యూఢిల్లీ:** పట్టుదల, సమాజ శ్రేయస్సు పట్ల అంకితభావం ఉంటే ఏదీ అసాధ్యం కాదని నిరూపించింది 18 ఏళ్ల శ్రేయా కౌశిక్. బిహార్‌లోని సివాన్‌కు చెందిన ఈమె దాదాపు రూ.3 కోట్ల విలువైన ప్రతిష్టాత్మక 'లింకన్ స్కాలర్‌షిప్' సాధించి వార్తల్లో నిలిచింది. అమెరికా 16వ అధ్యక్షుడు అబ్రహం లింకన్ గౌరవార్థం ప్రవేశపెట్టిన ఈ గ్లోబల్ స్కాలర్‌షిప్‌నకు ఈ ఏడాది ఎంపికైన ఏకైక భారతీయ విద్యార్థిని శ్రేయ కావడం గమనార్హం. ప్రపంచవ్యాప్తంగా చదువులో అసాధారణ ప్రతిభ, నాయకత్వ లక్షణాలు, సామాజిక స్పృహ కలిగిన 10 మంది విద్యార్థులను మాత్రమే ప్రతిఏటా ఈ స్కాలర్‌షిప్ కోసం ఎంపిక చేస్తారు.



**ఉచితంగా నాలుగేళ్ల బ్యాచిలర్ డిగ్రీ:** ఈ స్కాలర్‌షిప్ ద్వారా అమెరికాలోని కెంటకీలో ఉన్న 'సెంటర్ కాలేజ్'లో నాలుగేళ్ల బ్యాచిలర్ డిగ్రీ చదువుకునేందుకు శ్రేయకు పూర్తి ఆర్థిక సాయం లభిస్తుంది. ఇందులో భాగంగా ట్యూషన్ ఫీజులు, వసతి, భోజనం, పుస్తకాలు, స్టడీ మెటీరియల్స్, ఆరోగ్య బీమా, ప్రయాణ ఖర్చులన్నీ పూర్తిగా లభిస్తాయి.




**పాఠశాల విద్య & వ్యాపార నైపుణ్యాలు:** బిహార్‌లో జన్మించిన శ్రేయ ఢిల్లీలోని సర్వోదయ కన్యా విద్యాలయంలో పాఠశాల విద్యను పూర్తి చేసింది. 13 ఏళ్ల వయస్సులోనే 'డెక్సిరైట్' అనే గ్లోబల్ సంస్థలో చేరి నాయకత్వ, వ్యాపార నైపుణ్యాలను పెంపొందించుకుంది.

**నీటి శుద్ధి ప్రాజెక్టు (రివైవ్):** చదువులోనే కాకుండా పర్యావరణ పరిరక్షణలోనూ చురుకైన పాత్ర పోషించింది. జల కాలుష్య నివారణ కోసం శిలీంధ్రాలు, బ్యాక్టీరియాలను ఉపయోగిస్తూ నానో టెక్నాలజీ సాయంతో 'రివైవ్' అనే నీటి వడపోత ప్రాజెక్టును అభివృద్ధి చేసింది.

**అంతర్జాతీయ గుర్తింపు:** ఈ ప్రాజెక్ట్ ద్వారా జర్మనీలోని 'మెర్సిడెస్-బెంజ్ ఫెలోషిప్' సహా సుమారు రూ.3.3 లక్షల క్యాటలిస్ట్ గ్రాంటును అందుకున్న అతిచిన్న వయస్కురాలైన ఆసియా విద్యార్థిగా రికార్డు సృష్టించింది.

**సామాజిక సేవ:** పేద పిల్లలకు రీయూజ్డ్ స్కూల్ కిట్లను అందించే కార్యక్రమాల్లోనూ చురుగ్గా పాల్గొంది.

**ఆశయం:**

"కలలు కనడానికి, ప్రపంచ వేదికపై అవకాశాలను అందిపుచ్చుకోవడానికి నాకు గొప్ప మార్గదర్శకత్వం లభించింది. కాలేజీ విద్య, అనుభవాల ద్వారా భవిష్యత్తులో సమాజానికి అర్థవంతంగా సేవ చేయాలనుకుంటున్నాను" అని శ్రేయ తన ఆశయాన్ని వ్యక్తపరిచింది.

చిన్న వయస్సులోనే ప్రతిభ, పర్యావరణ స్పృహ, సామాజిక కృషి కలగలిపిన శ్రేయా కౌశిక్ విజయం నేటి యువతకు ఎంతో స్ఫూర్తిదాయకం.




# కాలిఫోర్నియాలో 'సిలికానాంధ్ర' రజతోత్సవాలు

## ఈ నెల 31, ఆగస్టు 1 తేదీల్లో నిర్వహణకు ఏర్పాట్లు

**కాలిఫోర్నియా:** అమెరికాలోని కాలిఫోర్నియా ఓక్‌లాండ్ ఎరీనాలో ఈ నెల 31, ఆగస్టు 1 తేదీల్లో 'సిలికానాంధ్ర' రజతోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించనున్నారు. రెండు రోజుల పాటు జరిగే సంబరాల్లో 'శతక శంఖారావం', 'జానపద జాతర', 'వందేభారతం', నాటకం, 'కళా కదంబం' పేరిట పలు విభిన్న రకాల సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. వేడుకల్లో భాగంగా అన్నమయ్య, రామదాసు, త్యాగయ్య కీర్తనల ఆలాపనతో 'సంగీతామృత వర్షిణి', 300 మంది మృదంగ కళాకారుల విన్యాసాలతో 'లయామృత వర్షిణి'తో పాటు 'కూచిపూడి నాట్యామృత వర్షిణి', 'లలిత గీతామృత వర్షిణి' పేరుతో పలు ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించనున్నారు. అమెరికాలో స్థిరపడిన తెలుగువారు పెద్ద ఎత్తున పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.



నిక్కర్‌లో మూత్రం పోశాడని..

## బాలుడి మర్మాంగంపై వాతలు

**- నర్సరీ విద్యార్థిపై టీచర్ దారుణం**

ఉత్తర్‌ప్రదేశ్‌లో దారుణ సంఘటన చోటుచేసుకుంది. నర్సరీ విద్యార్థిపై ఓ టీచర్ దారుణంగా ప్రవర్తించింది. నిక్కర్‌లో మూత్రం పోశాడన్న కోపంతో.. చాకు వేడి చేసి బాలుడి మర్మాంగంపై వాతలు పెట్టింది. గత శుక్రవారం జరిగిన ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాలుడి తండ్రి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తెలిపిన వివరాల మేరకు.. వారణాసికి చెందిన కేసరీ జైస్వాల్ దంపతుల ఐదేళ్ల కుమారుడు పాండేపూర్‌లోని సరీన్ సోనీ ప్లే స్కూల్‌లో చదువుతున్నాడు. జులై 24వ తేదీన బాలుడు ఇంటికి రాగానే మర్మాంగం వద్ద నొప్పిగా ఉందని తల్లికి చెప్పాడు. బాలుడి మర్మాంగంపై వాత ఉండటం చూసి తల్లి షాక్ అయ్యింది. ఏం జరిగిందని కుమారుడిని అడిగింది. బాలుడు తన తల్లితో.. 'మూత్రం వస్తోందని టీచర్‌కు చెప్పాను. ఆమె నన్ను బాత్‌రూముకు వెళ్లనివ్వలేదు. నేను నిక్కర్‌లోనే మూత్రం పోసుకున్నాను. టీచర్ నన్ను వేరే గదిలోకి తీసుకెళ్లింది. స్టవ్‌పై చాకును కాల్చి నాకు వాత పెట్టింది' అని చెప్పాడు. ఆగ్రహానికి గురైన బాలుడి తల్లిదండ్రులు మరుసటి రోజు స్కూలు దగ్గరకు వెళ్లారు. బాలుడికి వాత పెట్టిన ఉపాధ్యాయినిపై చర్యలు తీసుకోవాలని స్కూలు యాజమాన్యానికి ఫిర్యాదు చేశారు.

వారినుంచి సరైన స్పందన రాకపోవటంతో పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. పిల్లాడికి వాత పెట్టిన ఉపాధ్యాయిని ప్రీతీ కుశ్వాహతో పాటు ప్రిన్సిపల్, స్కూలు యాజమాన్యంపై ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇక, ఈ సంఘటనపై సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ స్పందించారు. 'ఇది చాలా దారుణమైన సంఘటన. బాలుడు బతికున్నంత కాలం ఇది అతడిపై ప్రభావం చూపుతుంది' అని పేర్కొన్నారు.

విజయ్ ప్రభుత్వానికి

## హైకోర్టులో ఎదురుదెబ్బ

తమిళనాడులోని విజయ్ ప్రభుత్వానికి మద్రాస్ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. కరూర్ తొక్కిసలాటలో మృతి చెందిన వారి కుటుంబాలకు ఇచ్చిన ఉద్యోగాలు చెల్లవని ఉన్నత న్యాయస్థానం తేల్చి చెప్పింది. రాజ్యాంగ పరిమితులకు లోబడి ప్రభుత్వం వ్యవహరించాలని సూచించింది. ప్రభుత్వ చర్యలపై నియంత్రణ లేకపోతే.. అరాచకం, అశాంతి రాజ్యమేలుతాయని పేర్కొంది. "ప్రభుత్వ ఉద్యోగం అనేది ఉచితంగా పంచిపెట్టేది కాదు. దాన్ని కష్టపడి సాధించాలి. ప్రభుత్వ ఉద్యోగం కోసం ఎంతోమంది ఎదురుచూస్తున్నారు" అని వ్యాఖ్యానించింది.



గతేడాది సెప్టెంబర్లో జరిగిన విజయ్ పార్టీ టీవీకే ర్యాలీలో చోటుచేసుకున్న తొక్కిసలాటలో 41 మంది మరణించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బాధితుల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని విజయ్ హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మరోసారి కరూర్ వెళ్లి అర్హతలున్న 32 మందికి వివిధ ప్రభుత్వ శాఖల్లో తాత్కాలిక నియామక పత్రాలను అందజేశారు.

దీనిపై అన్నాడీఎంకే నేత ఆర్.బి. ఉదయ్ కుమార్‌తో పాటు కొందరు సామాజిక కార్యకర్తలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. చట్టపరమైన విధానాలను పక్కన పెట్టి తాత్కాలిక ప్రాతిపదికన ఉద్యోగాలు ఇచ్చారంటూ హైకోర్టును ఆశ్రయించారు.

# పేపర్ లీక్‌లపై ఉక్కుపాదం

**- లోక్‌సభ ముందుకు సవరణ బిల్లు**

**- నేడు చర్చ, ఓటింగ్**

నీట్-యూజీ సహా పలు పోటీ పరీక్షల్లో ప్రశ్నపత్రాల లీకేజీలు, అక్రమాలపై దేశవ్యాప్తంగా తీవ్ర విమర్శలు వ్యక్తమైన వేళ పరీక్షల భద్రతను మరింత పటిష్టం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగేసింది. ఇప్పటికే అమల్లో ఉన్న 2024 చట్టాన్ని మరింత కఠినతరం చేస్తూ యాంటీ పేపర్ లీక్(సవరణ) బిల్లును సోమవారం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. దీనిని ప్రధానమంత్రి కార్యాలయ సహాయ మంత్రి జితేంద్ర సింగ్ సభ ముందుంచారు. ఈ సవరణల ద్వారా నిందితులకు కఠిన శిక్ష విధించడం సహా వేగవంతమైన దర్యాప్తు, నిర్దిష్ట కాలవ్యవధిలో విచారణ పూర్తయ్యేలా నిబంధనలను రూపొందించారు. ఇకపై ప్రతి రాష్ట్రంలో ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసి, రోజువారీ విచారణలతో కేసులను 90 రోజుల్లో పూర్తిచేయాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టం ప్రకారం మూడు నుంచి ఐదేళ్ల వరకు జైలు శిక్ష విధిస్తారు. కొత్త బిల్లులో దానిని గరిష్ఠంగా పదేళ్లకు పెంచారు. దీంతో పాటు ఇప్పటివరకు గరిష్ఠంగా రూ.10 లక్షలుగా ఉన్న జరిమానా.. నూతన చట్టంలో రూ.10 కోట్లకు పెరగనుంది. కొత్త బిల్లు ప్రకారం.. కేసు నమోదయ్యాక మూడు నెలల్లో తీర్పును వెలువరించాలి. హైకోర్టుల్లో అప్పీల్ దాఖలు చేసుకునేందుకు 30 రోజుల గడువు




నిర్ణయించారు. అప్పీల్‌పై కూడా 90 రోజుల్లోనే తీర్పు ఇవ్వాల్సి ఉంటుంది.

**లోక్‌సభ వాయిదా**

విపక్షాల ఆందోళనల నడుమ లోక్‌సభ మంగళవారానికి వాయిదా పడింది. పేపర్ లీకులకు పాల్పడే వారికి కఠిన శిక్షలు విధించేలా 2024 నాటి ప్రవేశ పరీక్షల (అక్రమ పద్ధతుల నివారణ) చట్ట సవరణ బిల్లు లోక్‌సభ ముందుకు వచ్చినా.. బిల్లుపై చర్చించడం సాధ్యం కాలేదు. ఓ వైపు విపక్షాల ఆందోళనలు కొనసాగుతుండగానే.. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ సోమవారం ఉదయం ఈ బిల్లును లోక్సభలో ప్రవేశపెట్టారు. అనంతరం లోక్‌సభ మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా పడింది. తిరిగి సభ ప్రారంభమైన వెంటనే.. ప్రతిపక్ష సభ్యులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సభను అడ్డుకున్నారు. దీంతో మరోసారి స్పీకర్ ఓం బిర్లా సభను మధ్యాహ్నం 5 గంటలకు వాయిదా వేశారు. ఆ తర్వాత కూడా చర్చ చేపట్టకుండా విపక్షాలు అడ్డుకున్నాయి. ఈ క్రమంలో సభను మంగళవారానికి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. పేపర్ లీక్ బిల్లు (సవరణ) చర్చకు రాకుండా విపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు విమర్శించారు. ఈ బిల్లుపై సభలో మంగళవారం చర్చించి.. అనంతరం ఓటింగ్ నిర్వహించనున్నారు.

# శాంతియుత నిరసన.. ప్రాథమిక హక్కు!

శాంతియుతంగా నిరసన తెలపడం ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. భారీ నిరసనల సందర్భంగా పోలీసులు అనుసరించాల్సిన విధివిధానాలపై దేశవ్యాప్తంగా ఒకే రకమైన మార్గదర్శకాలను రూపొందించే అంశాన్ని పరిశీలిస్తామని ఈ సందర్భంగా తెలిపింది. ఈ మేరకు సీజేఐ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం.. సోమవారం పలు పిటిషన్లను విచారిస్తూ ఈ వ్యాఖ్యలు చేసింది. శాంతియుత ఆందోళన జరుగుతున్నంత మాత్రాన లాఠీఛార్జ్ వంటి బలప్రయోగానికి పాల్పడకూడదని, పోలీసుల నుంచి అధిక బలప్రయోగం జరిగితే స్వతంత్రంగా విచారణ జరగాలని వ్యాఖ్యానించింది.

నిరసనల్లో గాయపడిన ఆందోళనకారులు ఎంతముఖ్యమో విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బంది భద్రత కూడా అంతే ప్రధానమని ధర్మాసనం పేర్కొంది. ప్రజలు, పోలీసులు ఇద్దరూ స్వీయ క్రమశిక్షణ పాటించినప్పుడే ప్రజాస్వామ్యం బలపడుతుందని అభిప్రాయపడింది. నిరసనలను నియంత్రించేందుకు విధుల్లో ఉన్న పోలీసులకు తగిన రక్షణ పరికరాలు, హెల్మెట్లు, భద్రతా సామగ్రి అందించారా లేదా అనే విషయంపైనా



రాష్ట్ర ప్రభుత్వాలను వివరణ కోరే అంశాన్నీ పరిశీలిస్తామని తెలిపింది. ఆందోళనల సమయంలో పోలీసుల చర్యలపై దేశవ్యాప్తంగా ఒకే విధమైన ప్రామాణిక విధానాలు(స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రోటోకాల్) అవసరమని పలువురు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. అనుమతి పొందిన ప్రదేశాల్లో శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందంది. అయితే హింసకు పాల్పడిన సంఘ విద్రోహులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవచ్చని స్పష్టం చేసింది.

కాగా.. నీట్ ప్రశ్నపత్రం లీకేజీ ఘటనలపై దేశవ్యాప్తంగా జరిగిన నిరసనల్లో ఢిల్లీలోని పార్లమెంట్ మార్చ్ సందర్భంగా పోలీసులు బలప్రయోగానికి పాల్పడ్డారనే ఆరోపణలు, బీహార్‌లోని సివాన్‌లో పోలీసుల కాల్పుల ఆరోపణలపై దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు విచారించింది. వీటితోపాటు పోలీసులపైనా నిరసనకారులు దాడులకు పాల్పడ్డారని, వారి కుటుంబాల తరఫునకూడా పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ అంశాలను సమగ్రంగా పరిశీలిస్తామని ధర్మాసనం తెలిపింది. ఈ అంశాలు ఒకే రాష్ట్రానికి పరిమితం కాకుండా దేశవ్యాప్తంగా ప్రాధాన్యం సంతరించుకున్న అంశాలన్న న్యాయస్థానం..పెండింగ్‌లో ఉన్న అన్ని పిటిషన్లను ఈనెల 28న సమగ్రంగా విచారించాలని ఆదేశించింది. నిరసనకారులపై పోలీసుల అధిక బలప్రయోగం జరిగిందా? ఈ ఆందోళనల్లో హింసకు కారకులెవరు? అనే అంశాలపై నిష్పాక్షికంగా పరిశీలన చేపడతామని స్పష్టం చేసింది.

# రెండు వారాల్లో నివేదిక ఇవ్వండి

**- అయోధ్య విరాళాల చోరీపై సుప్రీం ఆదేశాలు**

అయోధ్య రామాలయంలో విరాళాల చోరీ వ్యవహారానికి సంబంధించిన కేసు విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ ఘటనపై రెండు వారాల్లోగా సమగ్ర నివేదిక ఇవ్వాలని కేసును దర్యాప్తు చేస్తున్న 'సిట్' అధికారులను ఆదేశించింది. కేసు దర్యాప్తు పారదర్శకంగా, సమగ్రంగా చేపట్టేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్)లో ఫోరెన్సిక్ ఆడిటర్‌ను తప్పనిసరిగా చేర్చాలని ఉత్తర్వులిచ్చింది. విరాళాల నిధుల మళ్లింపు, రికార్డుల తనిఖీకి ఫోరెన్సిక్ నిపుణుడి అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తం చేసింది. ఆలయ విరాళాల వివరాలను వెబ్‌సైట్‌లో పెట్టాలన్న పిటిషనర్ విజ్ఞప్తిపై స్పందిస్తూ.. ప్రస్తుతం తమ దృష్టి అంతా దర్యాప్తుపైనే ఉందని వ్యాఖ్యానించింది. సిట్ నివేదికల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది.

ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ, జస్టిస్ వి. మోహనలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఈ కేసుపై సోమవారం విచారణ చేపట్టింది. యూపీ ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. ఈ కేసు విచారణ కోసం ఐజీ కిరణ్ నేతృత్వంలో సిట్‌ను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. సిట్ అధికారులు, యూపీ పోలీసులు ఈ ఘటనపై క్షుణ్ణంగా దర్యాప్తు చేస్తున్నారని.. దర్యాప్తులో తేలిన విషయాలను త్వరలో ధర్మాసనం దృష్టికి తీసుకువస్తామని కోర్టుకు వివరించారు.



# ఇరాన్‌ను నాశనం చేస్తాం..

## - ఏఐ ఫొటోలతో ట్రంప్ సంచలన పోస్ట్




ఇరాన్‌ను నాశనం చేస్తాం అని చెప్పేలా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి వివాదాస్పద పోస్టు పెట్టారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతోన్న వేళ తన సొంత 'ట్రూత్ సోషల్' ఖాతాలో పంచుకున్న ఏఐ జనరేటెడ్ ఫొటోలు చర్చనీయాంశంగా మారాయి. "గార్డియన్స్ ఆఫ్ ద వరల్డ్" పేరుతో షేర్ చేసిన తొలి ఫొటోలో ట్రంప్ ప్రపంచాన్ని పరిశీలిస్తున్నట్లుగా కనిపించారు. ముందు భాగంలో అమెరికా యుద్ధవిమానాలు ఎగురుతుండగా, రెండు వైపులా ఇరాన్‌లో భారీ పేలుళ్లు, మంటలు ఎగిసిపడుతున్న దృశ్యాలు ఉన్నాయి. సముద్రంలో అమెరికా యుద్ధనౌకలు మోహరించినట్లు కూడా ఈ ఫొటోలో చూపించారు. "స్ట్రైక్ ఆన్ ఖర్గ్" పేరుతో ఉన్న మరో చిత్రంలో ఖర్గ్ ద్వీపంలోని ప్రధాన చమురు ఎగుమతి టెర్మినల్‌పై అమెరికా యుద్ధ విమానాలు దాడి చేస్తున్నట్లుగా చూపించారు. చమురు నిల్వ ట్యాంకులు పేలిపోవడం, సముద్రంలో నౌకల మధ్య భారీ అగ్నికీలలు ఎగిసిపడడం వంటి దృశ్యాలతో ఈ ఫొటోను రూపొందించారు. ఇరాన్ చమురు ఎగుమతికి కీలకమైన ఖర్గ్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకుంటామని ట్రంప్ ఎప్పటినుంచో హెచ్చరిస్తున్న విషయం తెలిసిందే.

ఇట్స్ అవర్ ఆయిల్ ట్యాంకర్ నౌ.. అనే పేరుతో ఉన్న మరో చిత్రంలో అమెరికా జెండా పట్టుకున్న ట్రంప్ ఇరాన్ చమురు ట్యాంకర్‌పై నిలబడి ఉండగా.. పక్కనే అమెరికా సైనికులు ఆయుధాలతో ఉంటారు. కొందరు వ్యక్తులు సముద్రంలోకి దూకుతున్నట్లు ఆ ఫొటోలో ఉంది. దీంతో ఇరాన్ ఓడను అమెరికా స్వాధీనం చేసుకుందనే భావన కల్పించే ప్రయత్నం చేశారు. అలాగే, ట్రంప్ 2028, అమెరికా ఫస్ట్, ప్లాన్ ట్రస్టెడ్ వంటి నినాదాలతో పోస్టర్లను షేర్ చేశారు. ట్రంప్ పంచుకున్న ఈ ఏఐ చిత్రాలు వాస్తవాల కంటే రాజకీయ ప్రచారానికే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చే విధంగా ఉన్నాయని పలువురు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. తాజా పోస్టులతో ఇరాన్‌పై అమెరికా సైనిక చర్య కొనసాగుతుందని ట్రంప్ సంకేతాలిచ్చారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే, దీనిపై వైట్ హౌస్ గానీ, అమెరికా విదేశాంగ శాఖ గానీ ఇప్పటివరకు స్పందించలేదు.

# ఉక్రెయిన్ దాడికి ప్రతీకారం తప్పదు

కాస్పియన్ సముద్రంలో తమ నౌకపై ఉక్రెయిన్ జరిపిన దాడికి ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ హెచ్చరించింది. ఇరాన్‌కు చెందిన వాణిజ్య నౌకపై ఉక్రెయిన్ చేసిన దాడిలో ఒక నావికుడు మరణించగా, మరకొంరు గాయపడ్డారు. ఈ ఘటనను ఐక్యరాజ్యసమితి చార్టర్‌కు విరుద్ధమైన చర్యగా అభివర్ణించిన ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి, దీనికి తగిన ప్రతీకారం తప్పదని స్పష్టం చేశారు. కాస్పియన్ సముద్రంలో ప్రయాణిస్తున్న ఇరాన్ వాణిజ్య నౌకపై ఉక్రెయిన్ దాడి చేసింది. ఈ దాడి కారణంగా భారీ పేలుడు సంభవించి ఒక నావికుడు మరణించగా, మరో వ్యక్తి గాయపడ్డారు. ఈ ఘటనపై తీవ్ర నిరసన వ్యక్తం చేసిన టెహ్రాన్, ఉక్రెయిన్ దౌత్య ప్రతినిధిని పిలిపించి వివరణ కోరింది. ఈ దాడికి తగిన సమాధానం చెబుతామని అరాఘ్చి అన్నారు. తమ దేశ ప్రయోజనాలు, ఆస్తులను కాపాడుకునేందుకు



ఎలాంటి చర్యకైనా వెనకాడబోమన్నారు. ఈ దాడికి కారణమైన ఉక్రెయిన్ తగిన పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించింది. యుద్ధం మరింత విస్తరించకుండా ఉండాలంటే.. ఉక్రెయిన్‌ను కట్టడి చేయాలని ఐరోపా దేశాలను డిమాండ్ చేశారు.

ఇజ్రాయెల్ ప్రోద్బలంతోనే ఉక్రెయిన్‌ఈ చర్యకు పాల్పడిందని, యూరప్‌ను విస్తృత యుద్ధంలోకి లాగడమే ఈ దాడి వెనుక ఉద్దేశమని అరాఘ్చి వ్యాఖ్యానించారు. కాగా, రష్యాకు సైనిక సామగ్రి తరలిస్తున్న నౌకలపై తమ బలగాలు దాడులు చేసినట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తెలిపారు. కాస్పియన్ సముద్ర మార్గాన్ని రష్యా–ఇరాన్ సైనిక సహకారం కోసం ఉపయోగిస్తున్నా రని, అందుకే ఈ దాడులు చేపట్టామని పేర్కొన్నారు.

కాస్పియన్ సముద్ర మార్గం ప్రస్తుతం ఇరాన్‌కు అత్యంత కీలకమైంది. అమెరికా ఆంక్షల నేపథ్యంలో ఉత్తర దిశలోని ఈ మార్గం ద్వారా చైనా సహా పలు దేశాల నుంచి వస్తువులు ఇరాన్‌కు చేరుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇరాన్ వాణిజ్య నౌకపై ఉక్రెయిన్ దాడి చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# భీకర కార్చిచ్చు.. 3 లక్షల మంది తరలింపు

తీవ్రమైన కార్చిచ్చుతో ఐరోపాలోని ఫ్రాన్స్, స్పెయిన్ దేశాలు అతలాకుతలం అవుతున్నాయి. ఫ్రాన్స్‌లోని ప్రసిద్ధ ద్రాక్షతోటలు, వైన్ తయారీ కేంద్రాలకు పేరుగాంచిన బోర్డో నగరం వైపునకు దట్టమైన మంటలు వేగంగా దూసుకొస్తున్నాయి. దాంతో పాటు పక్కనే ఉన్న స్పెయిన్‌ను కూడా ఈ మంటలు తీవ్రంగా దహించివేస్తున్నాయి. పరిస్థితులు చేజారిపోవడంతో ఇరు దేశాల్లో కలిపి దాదాపు 3,00,000 మంది నివాసితులు తమ ఇళ్లను వదిలి సురక్షిత ప్రాంతాలకు పరుగులు తీశారు.

### నగర సరిహద్దుల వరకూ..

ఫ్రాన్స్ 24 వార్తా సంస్థ కథనం ప్రకారం, దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 2,20,000 మందిని అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. పర్యాటక ప్రాంతమైన క్యాప్ ఫెర్రెట్ పెనిన్సులాను దహించి వేసిన ఈ మంటలు ప్రస్తుతం ప్రపంచ వైన్ రాజధానిగా పేరొందిన బోర్డో నగరానికి కేవలం 15 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయని మేయర్ థామస్ కాజెనేవ్ తెలిపారు. దాదాపు 8.5 లక్షల జనాభా ఉన్న బోర్డో నగరాన్ని ప్రస్తుతానికి ఖాళీ చేసే ప్రణాళికలు ఏవీ లేవని చెప్పినప్పటికీ, ముప్పు చాలా దగ్గరగా ఉందనే విషయాన్ని ఆయన అంగీకరించారు.

ఫ్రాన్స్ హోంమంత్రి లోరెంట్ నూనెజ్ ఈ పరిస్థితిపై స్పందిస్తూ 'మంటలు ఏమాత్రం అదుపులో లేవు, మంటలు నగరం వైపు వేగంగా విస్తరిస్తున్నాయి. ముందెన్నడూ లేనంత అత్యంత ప్రతికూల పరిస్థితులను మనం ఎదుర్కొంటున్నాం' అని చెప్పారు. మరోవైపు, అర్ధరాత్రి వేళ మార్చేప్రిమ్, సెస్టాస్ వంటి ప్రాంతాల్లో పోలీసులు తలుపులు తట్టి ప్రజలను వెంటనే ఇళ్లు ఖాళీ చేయాలని అభ్యర్థిస్తున్న దృశ్యాలను అధికారులు విడుదల చేశారు.

### స్పెయిన్ చరిత్రలోనే అతిపెద్ద కార్చిచ్చు

స్పెయిన్‌లోనూ పరిస్థితి అత్యంత భయానకంగా ఉంది. ఇప్పటివరకు 75,000 మందికి పైగా ఇళ్లను ఖాళీ చేయగా, మరో 30,000 మందిని ఉన్న చోటే సురక్షితంగా ఉండాలని అధికారులు ఆదేశించారు. ఆధునిక స్పెయిన్ చరిత్రలోనే ఇది అతిపెద్ద కార్చిచ్చుగా నమోదైంది. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకు స్పెయిన్‌లో మొత్తం 1,50,000 హెక్టార్ల భూభాగం మంటలకు ఆహుతైంది. ఇది గత ఏడాది ఇదే సమయంతో పోలిస్తే 6 రెట్లు ఎక్కువ అని స్పెయిన్ ప్రధాని పెడ్రో సాంచెజ్ ఆందోళన వ్యక్తం చేశారు.

### రంగంలోకి ఐరోపా సమాఖ్య

పరిస్థితి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఐరోపా సమాఖ్య (ఈయూ) అంతర్జాతీయ రక్షణ యంత్రాంగాన్ని రంగంలోకి దించింది. గ్రీస్, ఇటలీ దేశాలు చెరో రెండు కెనడైర్ ఫైర్‌ఫైటింగ్ విమానాలను స్పెయిన్‌కు పంపాయి. పోర్చుగల్ 100 మందికి పైగా సైనికుల్ని, ప్రత్యేక పరికరాలను పంపించింది. టర్కీ.. స్పెయిన్‌కు సహాయంగా మరో రెండు విమానాలను పంపుతున్నట్లు ప్రకటించింది.





# సియాటెల్‌లో కాల్పులు:

## ఇద్దరు మృతి

అమెరికాలోని ప్రసిద్ధ నగరమైన సియాటెల్‌లో తుపాకీ సంస్కృతి పడగ విప్పింది. ప్రముఖ పర్యాటక ప్రాంతమైన స్పేస్ నీడిల్ సమీపంలో జరుగుతున్న వార్షిక ఫుడ్ ఫెస్టివల్ దగ్గర కొందరు దుండగులు విచక్షణా రహితంగా కాల్పులకు తెగబడటంతో ఇద్దరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు.

స్థానిక కాలమానం ప్రకారం ఆదివారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో ఈ సామూహిక కాల్పుల ఘటన జరిగింది. వందలాదిగా ఉన్న ఫుడ్ స్టాల్స్, లైవ్ మ్యూజిక్ కాన్సర్ట్‌తో కళకళలాడుతున్న సియాటెల్ సెంటర్‌లో అకస్మాత్తుగా తుపాకీ మోతలు వినిపించాయి. ప్రత్యక్షసాక్షుల కథనం ప్రకారం.. ప్రాంగణం లోపల దాదాపు 7 నుంచి 8 రౌండ్ల వరకు కాల్పుల శబ్దాలు వినిపించాయి. తుపాకుల మోత వినగానే అక్కడున్న వేలాది మంది జనం భయంతో పరుగులు తీశారు. ఈ క్రమంలో తొక్కిసలాట జరిగి అనేకమంది కిందపడిపోయారని 25 ఏళ్ల ఎస్టాన్ వాకోనాబో అనే ప్రత్యక్షసాక్షి తెలిపారు. ఆ సమయంలో పరిస్థితి పూర్తి అల్లకల్లోలంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఘటనా స్థలంలో పడి ఉన్న మృతదేహాల దృశ్యాలు, భయంతో జనం పరుగులు తీస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

### సహాయక చర్యలు, పోలీస్ హెచ్చరికలు

ఘటన జరిగిన వెంటనే సియాటెల్ పోలీస్ డిపార్ట్‌మెంట్ రంగంలోకి దిగింది. గాయపడిన బాధితులను వెంటనే సమీపంలోని మెడికల్ సెంటర్‌కు తరలించారు. ఈ దాడికి పాల్పడిన కొందరు నిందితుల్ని పోలీసులు అదుపులోకి తీసుకుని దర్యాప్తు ప్రారంభించారు. సియాటెల్ సెంటర్ వైపు ఎవరూ రాకుండా సురక్షితంగా ఉండాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# న్యూయార్క్ వస్తా

## - మమ్దానీకి నెతన్యాహూ కౌంటర్



అమెరికాలోని న్యూయార్క్ నగర మేయర్ జోహ్రాన్ మమ్దానీ చేసిన వ్యాఖ్యలకు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఘాటైన కౌంటర్ ఇచ్చారు. నెతన్యాహు ఓ యుద్ధ నేరస్థుడని, అతడు న్యూయార్క్‌కు వస్తే కచ్చితంగా అరెస్ట్ చేయడానికి ప్రయత్నిస్తామని మమ్దానీ ఇటీవల వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ఆ వ్యాఖ్యలను తాజాగా నెతన్యాహు తీవ్రంగా తప్పుపట్టారు. సెప్టెంబర్‌లో జరిగే ఐక్యరాజ్యసమితి సాధారణ సభకు హాజరయ్యేందుకు న్యూయార్క్‌కు తప్పకుండా వస్తానని నెతన్యాహు స్పష్టం చేశారు. గాజా యుద్ధానికి సంబంధించి అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు (ఐసీసీ) జారీ చేసిన అరెస్టు వారెంట్‌ను ప్రస్తావిస్తూ, మేయర్ మమ్దానీ ఇటీవల నెతన్యాహును యుద్ధ నేరస్థుడిగా పేర్కొన్నారు. ఆయన న్యూయార్క్‌కు వస్తే అరెస్టు చేసే మార్గాలను పరిశీలిస్తామని చెప్పారు. అయితే, ఆ తర్వాత అలాంటి అరెస్టు చేయడానికి నగర పాలక సంస్థకు నేరుగా చట్టబద్ధ అధికారం లేదని కూడా ఆయన అంగీకరించారు.

మమ్దానీ వ్యాఖ్యలపై స్పందించిన నెతన్యాహు, ఆయనది ద్వేషాన్ని రెచ్చగొట్టే ప్రయత్నమని ఆరోపించారు. తనపై ఉన్న ఐసీసీ ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని పేర్కొంటూ, వాటిని రాజకీయ ప్రేరేపిత చర్యలుగా అభివర్ణించారు. ఐక్యరాజ్యసమితి సాధారణ సభలో పాల్గొనేందుకు తాను న్యూయార్క్‌కు వస్తానని, ఎలాంటి బెదిరింపులకు వెనక్కి తగ్గబోనని స్పష్టం చేశారు.

# ఈ విజయం కార్గిల్ వీరులకు అంకితం



కామన్వెల్త్ గేమ్స్-2026)లో భారత బాక్సర్ జాదుమణి సింగ్ సంచలన విజయం సాధించాడు. పురుషుల 55 కేజీల విభాగంలో ఈ 22 ఏళ్ల బాక్సర్.. పాకిస్థాన్ బాక్సర్ సుమామ రెహమాన్‌ను చిత్తు చేసి క్వార్టర్ ఫైనల్‌కు ప్రవేశించాడు. ఆదివారం రాత్రి జరిగిన రౌండ్ 16లో తన ప్రత్యర్థిపై 5-0 తేడాతో జాదుమణి అద్భుత విజయాన్ని అందుకున్నాడు. దీంతో బాక్సింగ్ విభాగంలో భారతకు పతక ఆశలు సజీవంగా ఉన్నాయి. అయితే ఈ పోటీ కార్గిల్ విజయ్ దివస్ (జులై 26) నాడు జరగడంతో..ఈ మణిపూర్ బాక్సర్ గెలుపు ప్రత్యేకంగా మారింది. ఆట ముగిసిన అనంతరం అభిమానులను ఉద్దేశించి మాట్లాడిన సింగ్.. తన విజయాన్ని కార్గిల్ యుద్ధ వీరులకు అంకితం ఇస్తున్నట్లు ప్రకటించాడు. నా విజయం మన కార్గిల్ హీరోలకు అంకితం. పాకిస్థాన్ బాక్సర్‌పై గెలవడం చాలా సంతోషంగా ఉంది. క్వార్టర్ ఫైనల్స్‌లోనూ మెరుగైన ప్రదర్శన చేసి ముందుకు సాగుతాను. భారత్‌కు స్వర్ణ పతకం సాధించేందుకు ప్రయత్నిస్తా అని జాదుమణి వెల్లడించాడు. 1999 కార్గిల్ యుద్ధంలో పాకిస్థాన్‌పై భారత్ సాధించిన విజయానికి గుర్తుగా ఏటా జులై 26న 'కార్గిల్ విజయ్ దివస్'ను నిర్వహిస్తారు. ఇలాంటి రోజునే పాక్ బాక్సర్‌పై జాదుమణి విజయం సాధించడం విశేషం.

తొలి రౌండ్‌లో బై దక్కడంతో పాక్ బాక్సర్ సుమామ రెహమాన్ ప్రిక్వార్టర్స్‌లోకి అడుగు పెట్టాడు. అయితే ప్రి క్వార్టర్స్‌లో జాదుమణి దెబ్బకు పాక్ బాక్సర్ దగ్గర సమాధానం లేకుండా పోయింది. జాదుమణి జులై 28న క్వార్టర్ ఫైనల్‌లో సెమీ ఫైనల్ బెర్తు కోసం పోరాడుతాడు. క్వార్టర్ ఫైనల్‌లో గెలిస్తే జాదుమణికి కనీసం కాంస్య పతకం ఖాయమవుతుంది. ఎందుకంటే కామన్వెల్త్ గేమ్స్ బాక్సింగ్‌లో సెమీఫైనల్‌లో ఓడిపోయిన ఇద్దరికీ కాంస్య పతకాలు లభిస్తాయి.

# కామన్వెల్త్ గేమ్స్‌లో.. జ్ఞానేశ్వరి యాదవ్‌కు రజత పతకం




కామన్వెల్త్ గేమ్స్ వెయిట్ లిఫ్టింగ్‌లో భారత్ మరో పతకం సాధించింది. మహిళల వెయిట్ లిఫ్టింగ్ 53 కేజీల విభాగంలో జ్ఞానేశ్వరి యాదవ్ రజత పతకం దక్కించుకుంది. స్నాచ్‌లో 88 కేజీలు ఎత్తిన జ్ఞానేశ్వరి.. క్లీన్ అండ్ జెర్క్‌లో 111 కేజీలు మోసి, మొత్తంగా 199 కేజీలతో రెండో స్థానంలో నిలిచింది. ఒనోమే ఒమోలోలా (నైజీరియా) స్వర్ణ పతకాన్ని గెలుచుకుంది. ఆమె మొత్తం 206 కిలోల (స్నాచ్‌లో 93, క్లీన్ అండ్ జర్క్ 113 కిలోలు) బరువును ఎత్తి కామన్వెల్త్ క్రీడల రికార్డును నెలకొల్పింది. కాగా, రెబెకా గ్రౌల్స్ (కెనడా, 178 కేజీలు) కాంస్య పతకాన్ని దక్కించుకుంది.

ఈ ఫైనల్లో జ్ఞానేశ్వరి.. స్నాచ్, క్లీన్ అండ్ జర్క్ రెండింటిలోనూ ఒక్క ప్రయత్నం కూడా విఫలం కాకపోవడం విశేషం. ఛత్తీస్ గఢ్ లోని భోండియా గ్రామానికి చెందిన 23 ఏళ్ల జ్ఞానేశ్వరి యాదవ్ రాష్ట్ర పోలీస్ శాఖలో అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్‌గా పనిచేస్తోంది. ఆమె తండ్రి ఒకప్పుడు బాడీబిల్డర్. కానీ ఆర్థిక ఇబ్బందుల కారణంగా తన కలలను నెరవేర్చుకోలేకపోయారు. ఆయన ఇప్పుడు ఎలక్ట్రిషియన్‌గా పనిచేస్తున్నారు. జ్ఞానేశ్వరి పతకం సాధించడంతో ఈ కామన్వెల్త్ గేమ్స్ వెయిట్ లిఫ్టింగ్‌లో భారత్ పతకాల సంఖ్య నాలుగుకు చేరింది. ఇప్పటికే మహిళల విభాగంలో మీరాబాయి చాను స్వర్ణం గెలవగా.. పురుషుల విభాగంలో రిషికాంత సింగ్, ముత్తుపాండి రాజా రజత పతకాలు సాధించారు. మొత్తం మీద భారత్ ఇప్పటివరకు ఐదు పతకాలు సాధించింది.

# షూటింగ్‌లో ఇషా సింగ్‌కు స్వర్ణం




చైనాలోని హాంగ్‌ఝౌలో జరిగిన ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచ కప్ పోటీల్లో భారత షూటర్లు సత్తా చాటారు. 25 మీటర్ల పిస్టల్ విభాగంలో ఈషా సింగ్ పసిడి పతకం సాధించింది. మరోవైపు ఒలింపిక్ పతక విజేత మను బాకర్ కాంస్య పతకం నెగ్గింది. దీంతో ఈ విభాగంలో భారత్‌కు డబుల్ పోడియం లభించింది. 21 ఏళ్ల హైదరాబాద్ షూటర్ ఈషా ఫైనల్లో అసాధారణ ప్రదర్శన కనబర్చింది. 40 హిట్స్‌తో అగ్రస్థానంలో నిలిచింది. కఠినమైన షూట్-ఆఫ్‌ను దాటుకుని పోటీలో నిలిచిన మను బాకర్ చివరకు 28 హిట్స్‌తో కాంస్య పతకాన్ని అందుకుంది.

క్వాలిఫికేషన్‌లో మను బాకర్ 586-20 స్కోరుతో అగ్రస్థానంలో నిలవగా, ఈషా సింగ్ 585-18తో రెండో స్థానంలో నిలిచి ఫైనల్‌కు అర్హత సాధించింది. అయితే ఫైనల్‌లో మాత్రం మను బాకర్‌ను వెనక్కి నెట్టి ఈషా సింగ్ స్వర్ణం సాధించింది.

స్వర్ణ పతకం సాధించిన అనంతరం ఈషా తన గెలుపుపై మాట్లాడింది. గత ప్రపంచకప్‌లో రికార్డు స్థాయి ప్రదర్శన చేసిన తర్వాత ఈసారి తనపై అంచనాలు పెరిగాయని, వాటిని అధిగమించడమే పెద్ద సవాల్‌గా మారిందని చెప్పింది. 'మునిచ్‌లో పతకం సాధించిన తర్వాత ఈ పోటీలో ఒత్తిడి మరింత ఎక్కువగా అనిపించింది. విజయాలు పెరిగే కొద్దీ బాధ్యత కూడా పెరుగుతుంది. ఆ ఒత్తిడిని అధిగమించి మరోసారి గెలవడం చాలా ఆనందంగా ఉంది. హాంగ్‌ఝౌ వేదిక నాకు ఎంతో ప్రత్యేకం. 2023 ఆసియా క్రీడల్లో ఇక్కడే నాలుగు పతకాలు గెలిచాను. ఈ రేంజ్, లైటింగ్, వాతావరణం నాకు బాగా తెలుసు. అదే ఫైనల్లో నాకు కలిసొచ్చిందని పేర్కొంది.

**కాంస్యం కూడా విలువైనదే: మను**

స్వర్ణం చేజారినా కాంస్య పతకాన్ని మను బాకర్ సానుకూలంగానే స్వీకరించింది. ఈ పతకం నాకు ఎంతో కీలకం. నా ఆటలో నేను ఏం మార్చుకోవాలి.. ఎందులో మెరుగుపడాలి వంటి విషయాల్లో నాకు స్పష్టత వచ్చింది. ప్రపంచ ఛాంపియన్‌షిప్, ఆసియా క్రీడల వంటి పెద్ద టోర్నీలకు ఈ అనుభవం ఎంతో ఉపయోగపడుతుంది. పతకం ఆత్మవిశ్వాసాన్ని పెంచినా, ఈ పోటీలో పొందిన అనుభవమే నాకు మరింత విలువైనదని మను పేర్కొంది.

# నా కల నెరవేరింది..



తన కల నెరవేరిందని టీమిండియా క్రికెట్ టీనేజ్ సంచలనం వైభవ్ సూర్యవంశీ సంతోషం వ్యక్తం చేశాడు. జింబాబ్వేతో టీ20 సిరీస్‌లో అద్భుత ప్రదర్శన కనబర్చిన భారత యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ బీసీసీఐకి ఇంటర్వ్యూ ఇచ్చాడు. తన బ్యాటింగ్ గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. ఈ సిరీస్‌లో రెండు హాఫ్ సెంచరీలు చేసిన వైభవ్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్', 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డులు వచ్చిన సంగతి తెలిసిందే. భారత క్రికెట్ చరిత్రలోనే ఈ ఘనత సాధించిన అత్యంత పిన్న వయస్కుడిగా వైభవ్ చరిత్ర సృష్టించాడు. దీనిపై వైభవ్ స్పందించాడు  నా కల నెరవేరింది. నా అంతర్జాతీయ క్రికెట్ కెరీర్‌లో తొలిసారి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, సిరీస్ అవార్డులు అందుకోవడం చాలా సంతోషంగా ఉంది. నా మీద నేను పెట్టుకున్న నమ్మకం వల్లే ఇలాంటి ఇన్నింగ్స్ ఆడగలిగాను. జట్టుకు మంచి ఆరంభం అందించాలనేదే నా లక్ష్యం. మంచి ప్రారంభం లభిస్తే దానిని పెద్ద ఇన్నింగ్స్‌గా మలచాలని ప్రయత్నిస్తాను. హరారేకు వచ్చిన తర్వాత రెండు, మూడు రోజులు మా సన్నాహాలు చాలా బాగా జరిగాయి. అండర్-19 ప్రపంచ కప్‌లో కూడా ఇక్కడే ఆడాను. కెప్టెన్, కోచ్‌లు, జట్టు సభ్యులంతా నాపై నమ్మకం ఉంచారు. వారి మద్దతు ఎంతో ఆనందం ఇచ్చిందని వైభవ్ పేర్కొన్నాడు.

# 3 గంటల్లో 1000 బంతులు..

**- సూర్యకుమార్ యాదవ్ ముమ్మర సాధన**




జాతీయ జట్టులోకి పునరాగమనం చేయడమే లక్ష్యంగా టీమిండియా టీ20 మాజీ కెప్టెన్, స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ తీవ్రంగా శ్రమిస్తున్నాడు. ఇటీవల ముగిసిన జింబాబ్వే టీ20 సిరీస్‌కు ఎంపిక కాకపోవడంపై ఎలాంటి బహిరంగ అసంతృప్తి వ్యక్తం చేయకుండా, తన ఆటకు మరింత పదును పెట్టడంపైనే సూర్య దృష్టంతా నిలిపాడు. ఈ క్రమంలో ముంబైలోని వాసూ పరాంజపే క్రికెట్ అకాడమీలో కఠినమైన శిక్షణ పొందుతున్న వీడియోలను అతడు సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నాడు. 3 గంటల్లో1000 బంతులు ఎదుర్కొని సాధన చేశాను. చాలా సంతృప్తిగా అనిపించింది.. అంటూ క్యాప్షన్ జోడించి పోస్ట్ చేసిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. సూర్య 3 గంటల్లో 1000 బంతులను ఎదుర్కొన్నాడంటే.. నిమిషానికి కనీసం ఐదు బంతులను ఆడటం గమనార్హం. మొత్తంగా టీమిండియా మేనేజ్‌మెంట్‌కు తాను జట్టులోకి వచ్చేందుకు రెడీ అవుతున్నట్లు తెలియజేసేలా ఈ పోస్ట్ ఉందంటూ క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

2024లో భారత జట్టుకు టీ20 ప్రపంచకప్ ట్రోఫీని అందించిన సూర్యకుమార్, వ్యక్తిగతంగా ఆశించిన స్థాయిలో రాణించలేదు. అలానే ఐపీఎల్‌లో సైతం సూర్య ప్రదర్శన సరిగా లేకపోవడంతో జాతీయ జట్టులో చోటు కోల్పోవాల్సి వచ్చింది. ప్రస్తుత సెలెక్షన్ కమిటీ శ్రేయస్ అయ్యర్ నాయకత్వంలో నూతన జట్టును నిర్మించే దిశగా అడుగులు వేస్తోంది. అయినప్పటికీ భారత్ తరఫున మళ్లీ ప్రాతినిధ్యం వహించే ఆశలను తాను వదులుకోలేదని, జట్టులోకి పునరాగమనం చేస్తానని సూర్య ఈ తీవ్ర శిక్షణ ద్వారా స్పష్టం చేస్తున్నాడు. సూర్య నెట్ ప్రాక్టీస్ వీడియోను మీరు చూసేయండి.

# వింద్యారాణికి కాంస్యం

**- వెయిట్ లిఫ్టింగ్‌లో భారత్‌కు ఆరో పతకం**



కామన్వెల్త్ గేమ్స్ వెయిట్ లిఫ్టింగ్‌లో భారత్ ఆరో పతకం సాధించింది. మహిళల 58 కేజీల విభాగంలో వింద్యారాణి కాంస్య పతకం దక్కించుకుంది. ఆమె మొత్తం 199 కిలోల (స్నాచ్లో 87 కేజీలు, క్లీన్ అండ్ జర్క్ 112 కేజీలు) బరువు ఎత్తి మూడో స్థానంలో నిలిచింది. రఫియాకు ఫోలాషాడే లావల్ (నైజీరియా, 229 కేజీలు) స్వర్ణం, ఆన్ సోఫీ టాషెరో (కెనడా, 215 కేజీలు) రజతం సాధించారు. రఫియాకు స్నాచ్లో 103, క్లీన్ అండ్ జర్లో 126 కిలోల బరువు మోసి అగ్రస్థానంలో నిలవగా.. ఆన్ సోఫీ స్నాచ్లో 94, క్లీన్ అండ్ జర్క్ 121 కేజీలు ఎత్తి రెండో స్థానం దక్కించుకుంది. వింద్యారాణి కాంస్య పతకం సాధించడంతో ఈ కామన్వెల్త్ క్రీడల్లో భారత్ పతకాల సంఖ్య ఆరుకు చేరింది.


చైతన్య రథం
# సినిమా
మంగళవారం 28 జూలై 2026 X

# 'మహేంద్రగిరి వారాహి' ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు పవన్?

సుమంత్ హీరోగా సంతోష్ జాగర్లమూడి ప్రధానపాత్రలో తెరకెక్కుతోన్న చిత్రం 'మహేంద్రగిరి వారాహి'. ఈ సోషియో ఫాంటసీ చిత్రాన్ని సెప్టెంబర్ 11న విడుదల చేయనున్నట్లు టీమ్ వెల్లడించింది. ఈ మేరకు తాజాగా ప్రెస్‌మీట్ ఏర్పాటు చేసింది. ఈ సినిమాలో ఓ స్టార్ హీరో దాదాపు 20 నిమిషాలు కనిపిస్తారని నిర్మాత మధు వెల్లడించారు. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్‌ను అతిగా ఆహ్వానించాలని అనుకుంటున్నాం. ఆయనను సంప్రదించిన తర్వాత అధికారికంగా చెబుతామని దర్శకుడు సంతోష్ చెప్పారు.

సుమంత్ మాట్లాడుతూ ఈ సినిమా కోసం రెండున్నరేళ్ల చర్చలు జరిగినట్లు తెలిపారు. మధ్యలో ఈ సినిమా సందిగ్ధంలో పడిందని గుర్తుచేసుకున్నారు. ఇందులో ట్విస్టులు చాలా ఉన్నాయని తెలిపారు. ఇందులో ఓ కీలకపాత్ర కోసం ఐశ్వర్యా రాజేశ్ సంప్రదించాం. కథ నచ్చడంతో వెంటనే ఓకే చేశారు. వారాహి అమ్మవారిగా నటించారా లేదా.. మరేదైనా పాత్రలో కనిపిస్తారా అనేది స్క్రీన్‌పై చూసి తెలుసుకోవాలన్నారు. దర్శకుడు సంతోష్‌కు ఆధ్యాత్మికత, చరిత్ర గురించి చాలా విషయాలు తెలుసు. మొదట అనుకున్న కథలో కొన్ని మార్పులు చేసి దీన్ని రూపొందించాం. ఇందులో నటించడం చాలా ఆసక్తిగా అనిపిస్తోంది. సినిమా బడ్జెట్ మొదట రూ.10కోట్లు అనుకున్నాం. తర్వాత కొంచెం పెరిగింది. వీఎఫ్ఎక్స్ కు అధిక ప్రాధాన్యం ఇచ్చాం. థియేటర్లో గూస్‌బంప్స్ కచ్చితంగా వస్తాయి.

'లెనిన్'తో అఖిల్ కమ్‌బ్యాక్ ఇవ్వడం మా అందరికీ చాలా ఆనందంగా ఉంది. అఖిల్ చాలా టాలెంటెడ్. ఇప్పుడు సరైన




కథతో హిట్ అందుకున్నాడు. 'లెనిన్' విజయంలో చిన మావయ్య నాగార్జున పాత్ర చాలా ఉంది. ఎంతో కష్టపడ్డారు. చాలా కాలం తర్వాత ఎంతో ఉపశమనం, ఆనందం కలిగిందని వెల్లడించారు. అఖిల్ విజయాన్ని చూసినప్పుడు తనకు తన కెరీర్‌లోని బ్లాక్‌బస్టర్ హిట్ 'సత్యం' చిత్రం నాటి రోజులు గుర్తుకొచ్చాయని సుమంత్ ఈ సందర్భంగా పంచుకున్నారు. అప్పుడు కూడా నా సినిమాలు ఓ మాదిరిగా ఆడాయి, కొన్ని ఫ్లాప్ అయ్యాయి.

నాలుగేళ్ల తర్వాత నాకు 'సత్యం' రూపంలో మొదటి బ్లాక్‌బస్టర్ లభించింది. ఇప్పుడు 'లెనిన్'కి ఎలా అయితే చినమామయ్య చేశారో.. అప్పుడు 'సత్యం' సినిమాకు కూడా అలాగే చేశారు. దగ్గరుండి అన్నీ చూసుకున్నారు. కథకు మార్పులు చేసి, కరెక్ట్‌గా వచ్చే వరకు అన్నీ మామయ్యే చూసుకున్నారు. ఇప్పుడు అఖిల్ కోసం కూడా అంతే కష్టపడ్డారని సుమంత్ చెప్పారు.




# ఊరమాస్ జాతర.. 'అనకాపల్లి'

విక్రమ్ సహిదేవ్, సంధ్యా వశిష్ఠ, తారక్ పొన్నప్ప ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం'అనకాపల్లి'. దర్శకుడు ఖగేష్ తమ్మినేని తెరకెక్కించిన ఈ చిత్రాన్ని భవ్య శ్రీ మూవీ మేకర్స్, నక్కిన నెరేటివ్స్ బ్యానర్లపై కాండ్రేగుల నాయుడు, ప్రముఖ దర్శకుడు త్రినాథ రావు నక్కిన సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు కథ, స్క్రీన్‌ప్లే అందించడమే కాకుండా.. ఓ కీలక పాత్రలో త్రినాథరావు నక్కిన నటించారు.తాజాగా విడుదలైన ఈచిత్ర ట్రైలర్ ప్రేక్షకుల్లో భారీ ఆసక్తిని రేకెత్తిస్తోంది.

ట్రైలర్ ఆరంభం నుంచే దర్శకుడు కథలోని తీవ్రతను, గ్రామీణ నేపథ్యాన్ని చక్కగా పరిచయం చేశాడు. త్రినాథరావుకు ఒక పిట్టకథను తారక్ పొన్నప్ప చెబుతున్నట్లుగా ట్రైలర్‌ని ప్రారంభించారు. కథ చెబుతా, కథ చెబుతా అంటూ ఓ పాట రూపంలో 'అనకాపల్లి' స్టోరీని చెబుతున్న తీరు ఎంతో ఆసక్తికరంగా ఉంది. హీరోగా విక్రమ్ సహిదేవ్ లుక్, బాడీ లాంగ్వేజ్, మేకోవర్ చాలా రగ్గడ్‌గా, పవర్‌ఫుల్‌గా ఉన్నాయి. ప్రేమికుడిగా, ఊరమాస్ అవతార్‌లో శత్రువులపై విరుచుకుపడే యువకుడిగా ఆయన చూపించిన ఎనర్జీ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుందనే విషయం ఈ ట్రైలర్ తెలియజేస్తోంది.

ఒకవైపు చిలిపి ప్రేమకథ, పల్లెటూరి వాతావరణం కనిపిస్తూనే, మరోవైపు కౌరవ నీతి, చీకటి–వెలుగుల పోరాటం అంటూ సాగే వైలెంట్ డ్రామా ట్రైలర్ స్థాయిని అమాంతం పెంచేసింది. దేవ్‌జాండ్ అందించిన నేపథ్య సంగీతం ట్రైలర్‌లోని యాక్షన్ సన్నివేశాలకు, ఎమోషన్స్‌కు ప్రాణం పోసింది. త్రినాథరావు నక్కిన, ఇంద్రజ జంట చాలా సహజంగా కనిపిస్తోంది. ఇక హీరో, హీరోయిన్లు చాలా ఫ్రెష్‌గా కనిపిస్తున్నారు. ఓ మంచి లవ్ స్టోరీతో పాటు.. మాస్, రా అండ్ ఇంటెన్స్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా రూపుదిద్దుకుందనే విషయం ఈ ట్రైలర్ చూస్తుంటే తెలుస్తోంది. ఆగస్ట్ 7న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

# అది నా అదృష్టం..

సినిమా పరిశ్రమలోకి రావడం తన అదృష్టమన్నారు నటుడు సుమన్. ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా అవకాశం కల్పించిన ఏపీ ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవికి నందమూరి బాలకృష్ణ సిఫార్సు చేశారని వెల్లడించారు. కాణిపాకంలోని వరసిద్ధి వినాయక స్వామి ఆలయాన్ని దర్శించుకున్న అనంతరం సుమన్ మీడియాతో మాట్లాడారు. ఏపీఎఫ్‌డీసీ డైరెక్టర్ పదవిని ఓ బాధ్యతలా భావిస్తాను. సినిమా రంగంలో 48 సంవత్సరాలుగా కొనసాగుతున్నాను. 11భాషల్లో 1000 సినిమాల్లో నటించాను. తెలుగులో హీరోగా 100 సినిమాల్లో చేశాను. ఎన్నో చిత్రాల్లో దేవుడి పాత్రలు పోషించా. 'అన్నమయ్య' విడుదలైనప్పుడు



అప్పటి రాష్ట్రపతి శంకర్ దయాళ్ శర్మతో కలిసి ఆ సినిమా చూశాను. ఆయనతో కలిసి భోజనం చేసే భాగ్యం దక్కింది. అదే నాకు భారతరత్నతో సమానం అని తెలిపారు. ఇక అన్నమయ్య సినిమా వచ్చి 29 ఏళ్లు అయిందన్న సుమన్.. ఇప్పటికీ ప్రేక్షకులు తనను వెంకటేశ్వరస్వామిలా గుర్తుపెట్టుకున్నారని అన్నారు.

# పంకజ్ త్రిపాఠికి అరుదైన గౌరవం

బాలీవుడ్ ప్రముఖ నటుడు పంకజ్ త్రిపాఠికి అరుదైన గౌరవం దక్కింది. ఆస్ట్రేలియాలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే 'ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మెల్బోర్న్ 2026'లో ఆయన 'విశిష్ట కళాకారుడి' పురస్కారానికి ఎంపికయ్యారు. పంకజ్ త్రిపాఠి ఈ వేడుకలకు స్వయంగా హాజరై, అవార్డు అందుకోనున్నారు.

తనదైన నటనతో పంకజ్ దేశవ్యాప్తంగా ఎంతోమంది అభిమానులను సొంతం చేసుకున్నారు. 'గ్యాంగ్స్ ఆఫ్ వాస్సేపూర్'లో సుల్తాన్ ఖురేషీగా, 'మీర్జాపూర్ సిరీస్'లో కాలీన్ భయ్యాగా ఆయన అద్భుతంగా నటించారు. 'మిమి' చిత్రానికి ఆయన ప్రతిష్ఠాత్మక జాతీయ అవార్డును కైవసం చేసుకున్నారు. అలాగే 'న్యూటన్', 'స్త్రీ', 'బరేలీ కీ బర్ఫీ', 'ఫుక్రే', 'మసాన్', 'క్రిమినల్ జస్టిస్', 'ఓ మై గాడ్ 2', 'మై అటల్ హూన్' వంటి చిత్రాల్లో ఆయన తనదైన ముద్ర వేశారు.

ఈ పురస్కారం దక్కడం పట్ల పంకజ్ సంతోషం వ్యక్తం చేశారు. కథలకు హద్దులు ఉండవు. భాష ప్రాంతాలతో సంబంధం లేకుండా కథ నచ్చితే ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారు. నా ప్రయాణాన్ని ఓ అంతర్జాతీయ వేదికపై గుర్తించడం ఎంతో ప్రత్యేకంగా ఉంది. బీహార్లోని ఓ చిన్న గ్రామం నుంచి వచ్చిన నేను.. నా చిత్రాలు ఇలా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందుతాయని ఎప్పుడూ ఊహించలేదు. ఈ ప్రయాణంలో తోడుగా నిలిచిన దర్శకులు, రచయితలు, సహ నటులు, సాంకేతిక నిపుణులు, ముఖ్యంగా నన్ను ఆదరిస్తున్న ప్రేక్షకులకు ఈ అవార్డు అంకితం చేస్తా అని పంకజ్ పేర్కొన్నారు. ఈ వేడుకల్లో భాగంగా ఆస్ట్రేలియాలోని ప్రేక్షకులతో ముచ్చటించేందుకు తాను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు చెప్పారు.



పంకజ్ త్రిపాఠి నటన అందరినీ ఆకట్టుకుంటుందని ఐఎఫ్ఎఫ్ఎం (మెల్బోర్న్ ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్) డైరెక్టర్ మితూ భౌమిక్ లాంగే కొనియాడారు. ఇప్పుడు ఉన్న అత్యుత్తమ నటుల్లో పంకజ్ ఒకరు. ప్రతి పాత్రకు ప్రాణం పోస్తూ ఆయన చూపించే సహజత్వం ఎంతో గొప్పది. ఓ సామాన్య స్థితి నుంచి వచ్చి దేశంలోనే గొప్ప నటుడిగా ఎదిగిన ఆయన ప్రయాణం స్ఫూర్తిదాయకం. ఇలాంటి నటుడిని సత్కరించుకోవడం మాకు దక్కిన గౌరవం అని ఆమె పేర్కొన్నారు. కాగా, ఈ ఫిల్మ్ ఫెస్టివల్ ఆగస్టు 13నుంచి 23వరకు మెల్బోర్న్‌లోని పలైస్ థియేటర్లో వైభవంగా జరగనుంది.

# 'ఉక్కిరి బిక్కిరి' అంటూ హుషారుగా...

జయకృష్ణ ఘట్టమనేని కథానాయకుడిగా అజయ్ భూపతి దర్శకత్వంలో వస్తున్న లవ్ యాక్షన్ మూవీ 'శ్రీనివాస మంగాపురం'. రషా థడానీ కథానాయిక. మోహన్‌బాబు కీలక పాత్ర పోషిస్తున్నారు. నిర్మాత పి. కిరణ్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని వైజయంతి మూవీస్ బ్యానర్ పై అశ్వినీదత్ సమర్పిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ జులై 30న ప్రేక్షకుల ముందుకు రానుంది.

ఈ సందర్భంగా 'ఉక్కిరి బిక్కిరి' అంటూ సాగే పాటను చిత్ర బృందం విడుదల చేసింది. జీవీ ప్రకాశ్ కుమార్ స్వరాలు సమకూర్చిన ఈ పాటకు చంద్రబోస్ సాహిత్యం అందించారు. హరి చరణ్ ఆలపించారు. ఈ పాట యువతరాన్ని ఆకట్టుకునేలా సాగింది.

# శ్రీదేవి చివరి చిత్రం 'మామ్' సీక్వెల్లో ఖుషీ కపూర్




ప్రముఖ నటి శ్రీదేవి చివరి చిత్రం 'మామ్' ప్రేక్షకుల మనసులో చెరగని ముద్ర వేసింది. ఇప్పుడు ఆ సినిమా సీక్వెల్‌తో ఆమె చిన్న కుమార్తె ఖుషీ కపూర్ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. 'ది ఆర్చీస్' చిత్రంతో తెరంగేట్రం చేసిన ఖుషీ.. ఆ తర్వాత, 'నాదానియాన్', 'లవ్యాపా'వంటి చిత్రాల్లో నటించారు. కానీ అవి ఆశించిన విజయాలు సాధించలేదు. తాజాగా 'మామ్ 2'తో సరికొత్త అధ్యాయాన్ని ప్రారంభించేందుకు సిద్ధమయ్యారు. గిరీశ్ కోహ్లి దర్శకత్వంలో, బోనీ కపూర్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని నోయిడా, గ్రీస్ ప్రాంతాల్లో అత్యంత భారీ స్థాయిలో చిత్రీకరించారు. ఈ ఏడాది నవంబరులో థియేటర్లలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఈ చిత్రంలో ఖుషీ ప్రధాన పాత్రలో, జిషు సేనుగుప్తా, కరిష్మా తన్నా కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

ఇక, రవి ఉద్యావార్ దర్శకత్వంలో 2017లో వచ్చిన 'మామ్' చిత్రం శ్రీదేవి సుదీర్ఘ సినీ ప్రయాణంలో ఆఖరి చిత్రం. 2018 ఫిబ్రవరిలో ఆమె కన్నుమూసిన అనంతరం, ఈ చిత్రంలో ప్రదర్శించిన నటనకు ఉత్తమ నటి జాతీయ పురస్కారానికి లభించింది.